RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 289, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 23 - జనవరి - 2026 , వెల రూ.5/-










## మూసీ ప్రక్షాళన.. క్రీడా వసతులు..
# తెలంగాణకు టాటా గ్రూప్ అండ

- దావోస్‌లో టాటా గ్రూప్‌తో పలు కీలక ప్రాజెక్టులకు తెలంగాణ ఒప్పందం
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కానున్న టాటా
- హైదరాబాద్ క్రీడా మైదానాల అభివృద్ధికి టాటా చేయూత
- పుణ్యక్షేత్రాల్లో హోటళ్ల నిర్మాణానికి టాటా ఆసక్తి



హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జరిపిన చర్చల ఫలితంగా రాష్ట్రంలో పలు కీలక ప్రాజెక్టులలో భాగస్వామి అయ్యేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లో ముఖ్యమంత్రి, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిపిన భేటీలో ఈ మేరకు కీలక ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు'లో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకున్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టుకు ఉపయోగిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. కేవలం నదిని శుభ్రపరచడమే కాకుండా, మూసీ పరీవాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు హైదరాబాద్‌లోని క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు టాటా గ్రూప్ చేయూత అందించనుంది. 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. అలాగే భద్రాచలం, మేడారం, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, రిసార్టులు నిర్మించేందుకు కూడా టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. ఈ ఒప్పందాలు రాష్ట్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

## పార్టీ నేతలకు కీలక సూచన
# చేసిన పవన్ కల్యాణ్

- ఇతర వ్యక్తుల మధ్య జరిగే వాటిని జనసేనకు ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న పవన్
- వివాహేతర సంబంధాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు ఖండించాలని సూచన



అమరావతి: జనసేన పార్టీపై ఎటువంటి దుష్టశక్తుల ప్రభావం పడకుండా జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు కాపు కాస్తున్నారని... పార్టీ పట్ల వారికున్న నిబద్ధత చాలా గొప్పదని ఏపీ డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి, మిగతా.. 2లో



## పర్యాటకానికి ఏపీ అన్‌లాక్ సీఎం

- పర్యాటక ప్రాజెక్టుల కోసం ఏపీని అన్‌లాక్ చేశామన్న సీఎం చంద్రబాబు
- ఆతిథ్య రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు
- పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు వెల్లడి
- గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం ఏర్పాటుకు తమారా సంస్థ ఆసక్తి

## లోయలో పడిన ఆర్మీ వాహనం..
# 10 మంది సైనికులు మృతి



జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం

200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం

## కర్ణాటక అసెంబ్లీలో రగడ..
# గవర్నర్ పై ప్రభుత్వం ఆగ్రహం



ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం పూర్తిగా చదవకుండానే వెళ్లిపోయిన గవర్నర్

గవర్నర్ ను అడ్డుకుంటూ నిలదీసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



## మదురోను బంధించడానికి రహస్య ఆయుధం వాడామన్న ట్రంప్

- అలాంటి ఆయుధాలు తమ దగ్గర చాలా ఉన్నాయని వెల్లడి
- వెనెజువెలా ఆపరేషన్ లో సూపర్ సోనిక్ మిస్సైల్ వాడినట్లు వివరణ
- మదురో బిల్డింగ్ లో విధులు నిర్వహించిన గార్డ్ మాటలు వైరల్

## సిరిసిల్ల జిల్లాను ఎత్తేసే కుట్రలో
# రేవంత్ రెడ్డి ఉన్నారు: కేటీఆర్

ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న కేటీఆర్



సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగురుతుందన్న కేటీఆర్

అన్ని వార్డులను గెలవడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని శ్రేణులకు పిలుపు

హైదరాబాద్: సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలపై వార్డుల ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. మెజారిటీ కాదు.. అన్ని వార్డులు గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. సిరిసిల్ల ఒకప్పుడు ఎలా ఉందో, బీఆర్ఎస్ పాలనలో ఎలా అభివృద్ధి చెందిందో మిగతా.. 2లో

## దావోస్ వేదికగా ఆసక్తికర భేటీ...
# రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

- పరస్పర సహకారంతో అభివృద్ధిపై ఇరు నేతల చర్చ
- ఏపీ విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతిని వివరించిన నారా లోకేశ్
- తెలంగాణ స్కిల్ క్యాంపస్‌లను చూడాలని లోకేష్‌కు రేవంత్ ఆహ్వానం
- మేడారం జాతరకు రావాలని లోకేష్‌ను ఆహ్వానించిన సీఎం



అమరావతి/హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల మధ్య స్నేహపూర్వక భేటీ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల అభివృద్ధి, మిగతా.. 2లో

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...
# ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి



మావోయిస్టుల ఏరివేత ముమ్మరం

సారండా అడవుల్లో భద్రతా దళాల వేట

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే
# అసెంబ్లీకి వస్తా

ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి హాజరవుతానని స్పష్టం చేసిన జగన్



- భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు
- ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన
- తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక ప్రకటన చేశారు. మిగతా.. 2లో

## విశాఖలో గ్లోబల్ డెలివరీ
# సెంటర్ ఏర్పాటు చేయాలి

### విశాఖపట్నంలో గ్లోబల్ డెలివరీ సెంటర్... యాక్సెంచర్

- సీఎస్ఓను కోరిన మంత్రి నారా లోకేశ్
- దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేష్ కీలక భేటీలు
- ఏపీ విద్యార్థులు ప్రత్యేక కోర్సుల కోసం కేంబ్రిడ్జి వర్సిటీతో చర్చలు
- టెక్నాలజీ, విద్యారంగాల్లో భాగస్వామ్యం కావాలని అంతర్జాతీయ సంస్థలకు విజ్ఞప్తి
- ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం చెబుతామన్న సంస్థల ప్రతినిధులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులు, ప్రతిష్ఠాత్మక సంస్థల భాగస్వామ్యాలు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు ఆయన టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ (ూఎఎవత్బతీవ), ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు, విద్యాభివృద్ధికి మిగతా.. 2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసు... ఈసారి కేటీఆర్ కు సిట్ నోటీసులు

- నేడు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ
- రెండు రోజుల క్రితమే హరీశ్ రావును ప్రశ్నించిన అధికారులు

# మదురోను బంధించడానికి రహస్య ఆయుధం వాడామన్న ట్రంప్

ఢిల్లీ: వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో ను బంధించేందుకు చేపట్టిన 'ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్' లో రహస్య ఆయుధాన్ని వాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. అమెరికా బలగాలు కారకాస్ లోని మదురో నివాసంపై దిగి ఆయనను, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ ను బంధించి అమెరికాకు తరలించారు. ఈ సందర్భంగా మదురో భవనంలో భద్రతా విధులు నిర్వర్తిస్తున్న గార్డులకు భయానక పరిస్థితి ఎదురైందని, అమెరికా సైనికులపై తలపడే శక్తిలేక నిర్వీర్యమయ్యారని అప్పట్లో వార్తలు వెలువడ్డాయి. 'అమెరికా రహస్య ఆయుధం ప్రయోగించడంతో మాలో చాలామంది నిర్వీర్యమయ్యారు. కొంతమందికి ముక్కు నుంచి రక్తం కారింది. మరికొందరు వాంతులు చేసుకుంటూ కుప్పకూలిపోయారు' అంటూ ఓ గార్డు చెప్పిన మాటలు మీడియాలో వైరల్ గా మారాయి. తాజాగా ఈ విషయంపై డొనాల్డ్ ట్రంప్ వాస్తవాలను వెల్లడించారు. వెనెజువెలా అధ్యక్షుడి నివాసంపై జరిపిన దాడిలో రహస్య ఆయుధం వాడిన విషయం నిజమేనని చెప్పారు. అయితే, అదేమిటనే విషయం మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. అదొక్కటే కాదు.. అలాంటి రహస్య ఆయుధాలు తమ వద్ద చాలా ఉన్నాయని, వాటి గురించి ప్రపంచానికి తెలియకపోవడమే మంచిదని ఆయన అన్నారు.

# పర్యాటకానికి ఏపీ అన్‌లాక్ సీఎం

అమరావతి: ఏపీలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం రాష్ట్రాన్ని పూర్తిగా అన్‌లాక్ చేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఆయన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలపై ప్రధానంగా దృష్టి సారించారు. సదస్సులో భాగంగా తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలను ఆమెకు వివరించారు. పర్యాటక ప్రాజెక్టులకు ఇప్పటికే పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడిదారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో, అలాగే కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేయడానికి అపార అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు, గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు, విశాఖ వంటి నగరాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. మరోవైపు కాలిబో ఏఐ అకాడమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటితోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఇప్పటికే అమరావతిలోని ఓ ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో తమ సంస్థ యువతకు ఏఐలో శిక్షణనిస్తోందని కాలిబో ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించాలని చంద్రబాబు సూచించారు. విశాఖపట్నంలోని మధురవాడ ఐటీ సెజ్‌లో ఒక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాలిబో ఏఐ సంస్థను ఆయన ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి టీజీ భరత్ కూడా పాల్గొన్నారు.

## లోయలో పడిన ఆర్మీ వాహనం..
# 10 మంది సైనికులు మృతి

ఢిల్లీ: జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...
# ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

హైదరాబాద్: ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్‌లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు. మృతుల గుర్తింపు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయిస్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసు... ఈసారి కేటీఆర్ కు సిట్ నోటీసులు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. నేడు (జనవరి 23, శుక్రవారం) ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో ఆదేశించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలపై సిట్ అధికారులు 2024 మార్చి నుంచి దర్యాప్తు జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో కొందరిపై ప్రధాన అభియోగపత్రం దాఖలు చేయగా, విచారణను మరింత లోతుగా కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా రెండు రోజుల క్రితం (ఈ నెల 20న) మాజీ మంత్రి హరీశ్ రావును అధికారులు సుమారు 7 గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ.. "ఉద్యమాలు మాకు కొత్త కాదు, మీలాగా పారిపోలేదు. ఇలాంటి అక్రమ కేసులు సమైక్య రాష్ట్రంలో చాలా పెట్టారు" అంటూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. హరీశ్ రావు విచారణ ముగిసిన రెండు రోజులకే కేటీఆర్‌కు నోటీసులు రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## సిరిసిల్ల జిల్లాను ఎత్తేసే కుట్రలో
# రేవంత్ రెడ్డి ఉన్నారు

మొదటి పేజి తరువాయి

ప్రజలకు స్పష్టంగా వివరించాలని కేటీఆర్ సూచించారు. "మన పని మనమే చెప్పుకోవాలి.. వేరే వాళ్లు చెప్పరు" అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇక స్థానిక ఎన్నికలు లేవని, నేరుగా సాధారణ ఎన్నికలే ఉంటాయని గుర్తుచేస్తూ, ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. జిల్లాల పునర్విభజన పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలనే కుట్రలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ అంశం ప్రజల్లో, న్యాయవాదులు, మేధావుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. రేవంత్ పాలనను తుగ్లక్ తరహా పాలనగా అభివర్ణించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ షాక్‌లో ఉందని, అందుకే కార్పొరేషన్ ఎన్నికలకు భయపడుతోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 40 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. సిరిసిల్ల పట్టణం గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌కు దూరంగా ఉందని, బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత మున్సిపాలిటీపై పూర్తి ఆధిపత్యం సాధించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ పెట్టిందో గడపగడపకు తీసుకెళ్లాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుబంధు, బతుకమ్మ చీరలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు, నేతన్నల సమస్యలు అన్నింటినీ ప్రజలకు వివరించాలని సూచించారు. నేతన్నలకు నిజమైన అండగా నిలిచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలను తానే నేరుగా పర్యవేక్షిస్తానని ప్రకటించిన కేటీఆర్... ప్రజలు ఎప్పుడూ గులాబీ జెండా వైపేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త, ప్రతి వార్డు ఇంచార్జి ఇంటింటి ప్రచారం చేసి, అభివృద్ధిని చెప్పి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

## పార్టీ నేతలకు కీలక సూచన
# చేసిన పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. సంస్థాగత అంశాలపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేన పార్టీకి ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేకంగా వివాహేతర సంబంధాలు వంటి వ్యక్తిగత అంశాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాలని సూచించారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత (హూదా) హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. "అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసీపీ మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్‌ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు.

అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నోలో జరిగిన సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే.

భూ సర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ'

భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'భూ రక్ష', 'భూ హక్కు' పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టీడీపీ నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు

కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

# విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలి

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు, విద్యాభివృద్ధికి ఉన్న అవకాశాలను వారికి వివరించి, కీలక ప్రతిపాదనలు ముందుంచారు.

విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి

ముందుగా, యాక్సెంచర్ చీఫ్ స్ట్రాటజీ & సర్వీస్ ఆఫీసర్ (సీఎస్ఓ) మనీష్ శర్మతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో తమ గ్లోబల్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను సద్వినియోగం చేసుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్, డిజిటల్ కార్యకలాపాలకు విశాఖను కేంద్రంగా మార్చుకోవాలని సూచించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధికి తమ 'ఫ్యూచర్ రైట్ స్కిల్స్ నెట్‌వర్క్' ద్వారా సహకారం అందించి, సంస్థకు అవసరమైన వర్క్‌ఫోర్స్‌ను తయారు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి క్వాంటం వ్యాలీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లలో భాగస్వామ్యం కావాలని కూడా ఆహ్వానించారు.

దీనిపై మనీష్ శర్మ స్పందిస్తూ.. ఏఐ టాలెంట్ అభివృద్ధిపై తమ సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 80,000 మంది ఏఐ నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని, ఇందులో ఎక్కువ భాగం భారత్‌పైనే దృష్టి సారించామని వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఏపీ విద్యార్థులకు కేంబ్రిడ్జి కోర్సులు

అనంతరం, కేంబ్రిడ్జి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8-10 తరగతుల విద్యార్థులకు వాతావరణ మార్పులు, సుస్థిరత, భవిష్యత్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో కలిసి జాయింట్ రీసెర్చ్, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల కోసం ఒప్పందం చేసుకోవాలని ప్రతిపాదించారు. ఆంధ్రా యూనివర్సిటీ, ఐఐటీ తిరుపతి వంటి సంస్థలతో కలిసి ఏఐ, డేటా సైన్స్ వంటి అధునాతన రంగాల్లో పరిశోధనలు చేపట్టే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన డెబ్బీ ప్రెంటిస్, భారత్‌లో తాము ఇప్పటికే క్లైమేట్ ఎడ్యుకేషన్, డిజిటల్ స్కిల్స్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, త్వరలోనే తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పారు.

# దావోస్ వేదికగా ఆసక్తికర భేటీ... రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

ప్రగతి ప్రణాళికలపై ఇరువురు నేతలు ఫలవంతమైన చర్చలు జరిపారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి నారా లోకేశ్... సీఎం రేవంత్ రెడ్డిని మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ప్రతిగా సీఎం రేవంత్ రెడ్డి కూడా లోకేశ్ ను సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న విద్యా సంస్కరణలు, ఐటీ రంగంలో సాధిస్తున్న ప్రగతిని లోకేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' కోసం తీసుకుంటున్న చర్యలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాల గురించి చర్చించారు. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి, తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ముఖ్యంగా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణలోని ఐటీఐలను ఆధునిక స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ క్యాంపస్‌లను సందర్శించి, అక్కడ అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించాలని లోకేశ్ ను ఆయన ఆహ్వానించారు. అలాగే, కోట్లాది మంది భక్తులు దర్శించుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానాన్ని వందల కోట్ల రూపాయలతో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, తప్పకుండా వనదేవతలను దర్శించుకోవాలని లోకేశ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడుల సాధనలో తెలుగు రాష్ట్రాలు పరస్పరం పోటీపడుతూనే, అభివృద్ధి విషయంలో సహకరించుకోవాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తితో ముందుకెళితే దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కర్ణాటక అసెంబ్లీలో రగడ.. గవర్నర్ పై ప్రభుత్వం ఆగ్రహం

కర్ణాటక: కర్ణాటక అసెంబ్లీలో వివాదం చెలరేగింది. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తన ప్రసంగాన్ని రెండు మాటలతోనే ముగించి సభలో నుంచి వెళ్లిపోయారు. ఉపాధి హామీ పథకంపై కేంద్రానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని గెహ్లాట్ చదవలేదు. దీంతో గవర్నర్ గెహ్లాట్ తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మండిపడుతుండగా.. బీజేపీ ఎమ్మెల్యేలు గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ సమర్థిస్తున్నారు.

అసలు ఏం జరిగిందంటే..

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ప్రసంగించాల్సి ఉంది. సాధారణంగా ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగం కాపీని గవర్నర్ సభలో చదువుతారు. ఈ సంప్రదాయం మేరకు సిద్ధరామయ్య ప్రభుత్వం గవర్నర్ కు ప్రసంగం కాపీ అందించింది. అయితే, అందులో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేసిన మార్పులను వ్యతిరేకించింది. కేంద్రం తీరుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఈ ప్రసంగం కాపీలో ప్రస్తావించింది. దీనిని చదివేందుకు నిరాకరించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్.. సింపుల్ గా 'రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ ప్రసంగాన్ని ముగించేశారు. ఆపై సభలో నుంచి వెళ్లిపోతుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆయనను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అని సీఎం సిద్ధరామయ్య కూడా గవర్నర్ పై మండిపడ్డారు. అయితే, కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని చదవకూడదని గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అవమానించాలన్న కాంగ్రెస్ కుటిల ప్రయత్నాన్ని సరిగ్గా తిప్పికొట్టారంటూ గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర కొనియాడారు. గవర్నర్ పట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనకు సీఎం సిద్ధరామయ్య క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## కమలహాసన్, విజయ్ పార్టీలకు
# గుర్తులు కేటాయించిన ఎన్నికల సంఘం

తమిళనాడు: తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో, నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే), కమల్ హాసన్ నాయకత్వంలోని 'మక్కల్ నీది మయ్యం' (ఎంఎన్ఎం) పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) గుర్తులను కేటాయించింది. విజయ్ పార్టీకి 'విజిల్' గుర్తు లభించగా, కమల్ పార్టీకి 'బ్యాటరీ టార్చ్' గుర్తును ఖరారు చేశారు. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్న విజయ్ పార్టీ టీవీకేకు ఇది ఒక కీలకమైన ముందడుగు. రాష్ట్రవ్యాప్తంగా తమ అభ్యర్థులందరికీ ఒకే గుర్తు ఉండాలని పార్టీ చేసిన అభ్యర్థనను ఈసీఐ ఆమోదించింది. అవినీతి, అక్రమ పాలనపై గళం విప్పేందుకు, ప్రజలను చైతన్యపరిచేందుకు విజిల్ గుర్తు తమ విధానాలకు ప్రతీకగా నిలుస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ రాజకీయ ప్రవేశంతో ఇప్పటికే యువతలో ఉన్న ఆసక్తిని ఓట్లుగా మలుచుకోవడంలో ఈ గుర్తు కీలకం కానుంది. మరోవైపు, కమల్ హాసన్ పార్టీ ఎంఎన్ఎంకు 'బ్యాటరీ టార్చ్' గుర్తును కొనసాగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. 2021 ఎన్నికల్లో కూడా ఇదే గుర్తుతో పోటీ చేసినందున, ఓటర్లకు సులభంగా గుర్తుండేందుకు, పార్టీ గుర్తింపును కొనసాగించేందుకు తమకు పాత గుర్తునే కేటాయించాలని ఎంఎన్ఎం కోరింది. గత ఎన్నికల్లో ఒక్క సీటు గెలవకపోయినా, టార్చ్ లైట్ గుర్తుతో తమ మద్దతును పటిష్టం చేసుకోవాలని కమల్ పార్టీ భావిస్తోంది. రెండు పార్టీలకు గుర్తులు ఖరారు కావడంతో, ఇక అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, పొత్తుల చర్చలపై దృష్టి సారించనున్నాయి. తమిళ రాజకీయాల్లో తమదైన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్న ఈ నూతన తరం పార్టీలకు, గుర్తుల కేటాయింపు 2026 ఎన్నికల ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

# జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్.. దావోస్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి: క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక ముందడుగు వేయనుందని, 2026 జులై నాటికి దక్షిణాసియాలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఆవిష్కరించనున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆయన పాల్గొన్నారు. "నైపుణ్యాలు, సహకారంతో క్వాంటమ్ ఆవిష్కరణలను వేగవంతం చేయడం" అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో లోకేశ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని తెలిపారు. 2024లో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ మార్కెట్, 2030 నాటికి 41.8 శాతం వార్షిక సగటు వృద్ధి రేటుతో 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అయితే, ఈ రంగానికి అవసరమైన నిపుణుల్లో ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒకవంతు మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఈ నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు.

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ

ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో 133-క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ 2ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఇది భారతదేశంలోనే తొలి డెడికేటెడ్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌కు కేంద్రంగా ఉంటుందని తెలిపారు. 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ఇన్నోవేషన్ జిల్లాలో అంతర్జాతీయ స్థాయి పరిశోధన కేంద్రాలు, ప్రముఖ కంపెనీలతో కలిసి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు, 50 వేల మందికి పైగా శిక్షణ అందించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తామన్నారు. 2026 జనవరి నాటికి 100 క్వాంటమ్ అల్గోరిథంలను, ఆగస్టు 15 నాటికి 100 క్వాంటమ్ వినియోగ కేసులను పరీక్షించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి నుంచి క్వాంటమ్ కంప్యూటర్లను తయారు చేసి, ప్రపంచానికి ఎగుమతి చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.

మూడంచెల నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక

క్వాంటమ్ రంగంలో నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు ఏపీ ప్రభుత్వం మూడంచెల వ్యూహాన్ని అమలు చేయనుందని లోకేశ్ వివరించారు. తొలి దశలో 10 లక్షల మందికి క్వాంటమ్ అక్షరాస్యత కల్పించడం, రెండో దశలో పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేయడం, మూడో దశలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా లక్ష మంది డెవలపర్లను సిద్ధం చేస్తామని తెలిపారు. భారత ప్రభుత్వం కూడా 'నేషనల్ క్వాంటమ్ మిషన్' ద్వారా రూ.6,000 కోట్లతో ఈ రంగాన్ని ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు.

ఏపీలో డబ్ల్యూఈఎఫ్ సెంటర్

దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మరూన్ ఖైరౌజ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏడాదిలోగా ఏపీలో డబ్ల్యూఈఎఫ్-సీ4ఐఆర్ (సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్)ను కార్యాచరణలోకి తీసుకురావడంపై చర్చించారు. ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై ఈ కేంద్రం దృష్టి సారిస్తుంది. గత ఏడాది నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం, డబ్ల్యూఈఎఫ్ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సాధ్యమైనంత త్వరగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఖైరౌజ్ హామీ ఇచ్చారు. ఈ ప్రయత్నాలన్నీ ఫలించి, చర్చలు వాస్తవ పెట్టుబడులుగా మారాలని ఆశిస్తున్నట్లు మంత్రి లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో సీఎం రేవంత్ భేటీ

దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఔజుఖీ ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

ఫ్యూచర్‌సిటీలో యూపీసీ వోల్ట్ సంస్థ రూ.5వేల కోట్ల పెట్టుబడులు

భారత్ ఫ్యూచర్ సిటీలో రూ.5వేల కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు యూపీసీ వోల్ట్ సంస్థ ముందుకొచ్చింది. ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఆ సంస్థ ఎంవోయూ చేసుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్‌తో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బృందం సమావేశమైంది. నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిపి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్‌ను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికిపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయని ప్రభుత్వం వెల్లడించింది.

# తెలుగు రాష్ట్రాల మీదుగా అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

హైదరాబాద్: తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కేటాయిస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా వెళ్లడం ప్రయాణికులకు ఉపయుక్తం కానుంది. చర్లపల్లి జంక్షన్ నుంచి తిరువనంతపురం మధ్య సూపర్ ఫాస్ట్ రైలును కేటాయించింది. శుక్రవారం తిరువనంతపురం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ.. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగనుంది. తిరువనంతపురంలో ఉదయం 10.45 గంటలకు ప్రారంభమై.. చర్లపల్లికి మరుసటి రోజు సాయంత్రం 4.30 గంటలకు చేరుకుంటుంది. తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ కేటాయించడం పట్ల.. ప్రధాని మోదీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

తొలి రైలు ఇలా..

ఇప్పటికే చర్లపల్లి - ముజఫర్‌పూర్ (బిహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసు నడుస్తోంది. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక వసతులున్న అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కేంద్రం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. చర్లపల్లి - ముజఫర్‌పూర్ మధ్య అమృత్ భారత్ రైలు తెలంగాణలోని చర్లపల్లి నుంచి ఉదయం 4.05 గంటలకు ప్రారంభమై.. కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, సిర్పూర్ కాగజ్‌నగర్ మీదుగా మహారాష్ట్రలోకి అడుగుపెడుతుంది. ముజఫర్‌పూర్‌కు మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు చేరుకుంటుంది.

# రేవంత్ రెడ్డికి, సైబర్ నేరగాడికి పెద్ద తేడా లేదు

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ కావడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ప్రవర్తనకు, ఒక సైబర్ నేరగాడి ప్రవర్తనకు పెద్ద తేడా లేదంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజల కోసం ఖజానా నుంచి డబ్బులు ఖర్చు చేశామని, కానీ రేవంత్‌రెడ్డి మాత్రం ప్రజల ఖాతాల నుంచే డబ్బులు తీసుకుంటానంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు మంత్రులను నిలదీస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, దృష్టి మళ్లించేందుకు సిట్ నోటీసులు పంపుతున్నారని విమర్శించారు. తాను, కేటీఆర్... ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ప్రశ్నిస్తున్నందు వల్లే ఈ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడబోమని, హామీల అమలుపై ప్రశ్నించడం ఆపేది లేదని స్పష్టం చేశారు. డైవర్షన్ రాజకీయాలు చేస్తూ నీ బావమరిది కుంభకోణం బయటకు రాకుండా చూడాలనే ప్రయత్నమా? అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ మంత్రులు వాటాల కోసం కొట్టుకుంటున్నారని, ఆ పార్టీ పని అయిపోయిందని హరీశ్ వ్యాఖ్యానించారు. ప్రజల ముందుకు రావడానికి కాంగ్రెస్ నేతలు జంకుతున్నారని చెప్పారు. "ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడబోం. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకూ మీ వెంటపడుతూనే ఉంటాం" అని అన్నారు.

## తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కుటుంబం



తిరుపతి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గురువారం ఉదయం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత హైదరాబాద్ నుంచి నేరుగా తిరుమల తిరుపతి కి చేరుకొని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న కార్పోరేషన్, మునిసిపాలిటీ ఎన్నికలలో బిఆర్ ఎస్ విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంట అయన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి, కుమారుడు పువ్వాడ నయన్ రాజ్ దంపతులు ఉన్నారు.

## వరసాల వీరబ్బాయి మృతికి కంబాల సంతాపం

### కుటుంబ సభ్యులకు 5 వేలు రూపాయలు నగదు, 25 కిలోల బియ్యం పంపిణీ



నేటిశుభోదయ-గోకవరం.: బితూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన వరసాల వీరబ్బాయి గురువారం మృతి చెందారు. వారి మృతి పట్ల విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు గారు సంతాపం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు 5, వేలు రూపాయలు నగదు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. వాటిని బీజేపీ నాయకులు దళిత యువత వరసాల వీరబ్బాయి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, పసల గణేష్, నెల్లి శ్రీను, కందికట్ల మూర్తి, జక్కల వెంకన్న, దండంగి వీరబాబు, పిల్లి శ్రీ హర్ష, కేబుల్ రాజు, కొల్లపు శివ, బరకాటి చిన్న రాజు, నేతల నిఖిల్, మోటపర్తి అభిలాష్, సంజయ్, యూత్ పాల్గొన్నారు.

## దళిత యువకుడి ఇంటి నిర్మాణానికి కంబాల 34 వేలు రూపాయలు ఆర్థిక సహాయం



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం గ్రామానికి చెందిన దండంగి వీరబాబు దళిత యువకుడి ఇల్లు వర్షాలకు కారిపోతు, నిలువ నిడలేకుండా ఉంది. ఇంటి నిర్మాణానికి సహకారం అందించాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారిని కోరగా స్పందించి ఆయన 34 వేలు రూపాయలు వ్యయంతో ఇంటి షెడ్డు నిర్మాణానికి చేపట్టారు. ఈ కార్యక్రమం లో దళిత యువత పాల్గొన్నారు.

## బూరుగుపూడి 'కంటే' వారి కుటుంబానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పరామర్శ..!





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన, సీనియర్ రైతు నాయకులు, పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కీ.శే. కంటే సత్యనారాయణ (చంటియ్య) ఇటీవల స్వర్గస్తులైనారు. తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు కమిటీ నాయకులు కంటే గణపతి రావు తండ్రిగారైన చంటియ్య మృతి విషయం తెలుసుకుని గురువారం వారి కుటుంబసభ్యులను రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పరామర్శించారు. స్వర్గీయ చంటియ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే బలరాం కృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కంటే నాగ కేశవరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, డాక్టర్ అడపా శ్రీనివాస్, స్థానిక పెద్దలు, నాయకులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రబాబు తో రేవంత్ రెడ్డి భేటీ





దావోస్, నేటి శుభోదయ ::: దావోస్ లో రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి శ్రామికులు భేటీ అయైన సంఘటన చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కొద్ది సేపు భేటీ అయైన అనంతరం పలు అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర భవిష్యత్తు భరోసా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కూడా మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.



# ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా ఇసుక సరఫరా

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు
### మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా పూర్తి పారదర్శకంగా ఇసుక పంపిణీ కి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం




కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక పారదర్శకంగా పంపిణీకి ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్



ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అప్లికేషన్ అమలుకు వచ్చిన తర్వాత మాన్యువల్ గా ఇసుక పంపిణీ చేయవద్దని కలెక్టర్ అన్నారు. అప్లికేషన్ లాంచ్ కాగానే జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లు, వాటిలో ఇసుక లభ్యతపై జాయింట్ తనిఖీలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. డాటాలో ఖచ్చితత్వం ఉండాలని, ఏ మండలంలో, ఏ రీచ్ లో ఎంత క్యూబిక్ మీటర్ల మేర ఇసుక లభ్యత ఉందో అప్లికేషను కు మ్యాపింగ్ చేయాలన్నారు. వచ్చే సోమవారం కల్లా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇసుక పంపిణీకి ధర నిర్ణయం చేపట్టాలన్నారు. సరసమైన ధరలో, సమయానికి ఇసుకను అందిస్తే, వినియోగదారుడు ప్రయివేటు కు వెళ్లి, నాసిరకం ఇసుక కొనే అవసరం కలగదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ అవసరాలకు మొదటగా ఇట్టి అప్లికేషన్ ద్వారా ఇసుక పంపిణీ చేపట్టి, ఆ తర్వాత ప్రభుత్వ నిర్మాణాలకు అమలుచేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. మన ఇసుక వాహనం వెబ్, మొబైల్ అప్లికేషన్ పై అధికారులు పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. యాప్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులకు క్షేత్ర తనిఖీ, ఆమోదం తెలపాల్సి ఉన్నందున ఇట్టి దానిపై ఎంపిడివోలు మండల స్థాయిలో వర్క్ షాప్ ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శులకు, ట్రాన్స్పోర్ట్ వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆమోదం పిదప తహసీల్దార్ చే టోకెన్ జారీచేయుట జరుగుతుందని అన్నారు. అధికారులు, ప్రజల్లో ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై పూర్తి అవగాహన కలిగేలా



చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడివోలకు ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై అవగాహన కల్పించారు. అనంతరం తహశీల్దార్లు, ఎంపిడివోలు లేవనెత్తిన సందేహాల నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఏడి మైన్స్ సాయినాధ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం లక్ష్యం 'నంబర్ వన్' సంకల్పం

### కాంగ్రెస్?ను గెలిపించండి ఏదులాపురం ప్రగతికి మంత్రి పొంగులేటి గ్యారెంటీ
### అభివృద్ధిలో 'పాలేరు' రాష్ట్రానికే దిక్సూచి కావాలి
### నారీ శక్తికి నీరాజనం పాలనలోనూ మహిళలకే అగ్రతాంబూలం
### రూ. 62.77 లక్షల సీఎంఆర్?ఎఫ్ చెక్కుల పంపిణీలో తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడుగులు వేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే 'నంబర్ వన్' గా తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్?ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

### 178 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ఖమ్మం రూరల్ మండలంలోని 105 మంది లబ్ధిదారులకు రూ. 32,63,000 విలువైన చెక్కులను, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు రూ. 30,14,000 విలువైన చెక్కులను అందజేశారు.

### అభివృద్ధి బాధ్యత మంత్రి పొంగులేటిది

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే





మున్సిపల్ ఎన్నికల్లో ఏదులాపురంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే, ఆ ప్రాంతాన్ని రాష్ట్రం యావత్తు గర్వించేలా అభివృద్ధి చేసే బాధ్యతను మంత్రి పొంగులేటి స్వయంగా తీసుకుంటారని భరోసా ఇచ్చారు.

### మహిళా సాధికారతకు కాంగ్రెస్ కృషి

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం చెబుతోందని దయాకర్ రెడ్డి కొనియాడారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆగకుండా, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం మహిళలకే అప్పగించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. కేవలం ఓటర్లుగానే కాకుండా, మహిళలను పాలకులుగా చేయాలన్న సంకల్పంతోనే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో చైర్మన్ సీట్లలో మెజారిటీ స్థానాలను వారికే రిజర్వ్ చేసినట్లు గుర్తుచేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవగాహన కలిగి ఉండడమే నిజమైన అప్రమత్తత

### మండల విద్యాశాఖ అధికారి పుల్లారావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: మానవ అక్రమ రవాణా పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండడమే అసలైన అప్రమత్తత అని పిల్లలు మహిళలు ఎవరూ కూడా అక్రమ రవాణా గురి కాకుండా సురక్షితంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లారావు అన్నారు. స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్, పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక ఆళ్ళపాడు ఉన్నత పాఠశాల నందు సురక్షిత గ్రామ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృతమైన నేరం అని అది ఏ రూపంలోనైనా మహిళలను పిల్లలను అక్రమ రవాణాకు గురి చేస్తుందని హెచ్చరించారు. పేదరికం విద్య లేకపోవడం అవగాహన కలిగి ఉండకపోవడం బాల కార్మికత వైకల్యం ఉన్న వ్యక్తులు అసురక్షిత వలసలు లేదా ఆధునిక బానిసత్వం ఈ విధంగా వివిధ రూపాలలో అక్రమ రవాణా దారులు తమ ప్రయోజనాల కోసం






వినియోగించుకుంటారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా బాధితుల్లో మహిళలు మరియు బాలికలు 71 శాతం మంది ఉన్నారని వీరిలో 99 శాతం మంది లైంగిక దోపిడి కోసం అక్రమ రవాణా చేయబడ్డారని విచారం వ్యక్తం చేశారు. మనదేశంలో ఏటా మహిళలు లైంగిక అక్రమ రవాణాకు గురవుతున్నారని వారిలో 40 శాతం మంది యుక్త వయస్కులు మరియు పిల్లలు అని వారిలో కొందరు 9 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు అన్న విషయాన్ని గుర్తు చేశారు. మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీస్ డైల్ 100 లేదా జాతీయ లైంగిక అక్రమ రవాణా 18004198588 అను నెంబర్ కు ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మండలానికి మంచి పేరు తేవాలని సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మరో అతిథి పోలీస్ భరోసా కేంద్రం ఎస్ ఐ షాహినా మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా నిరంతరం బాలికలకు మహిళలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు లైంగిక నేరాల పట్ల బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ మంచి స్పర్శ చెడు స్పర్శ గృహహింస తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పిల్లలు మహిళలు సురక్షితంగా ఉండడానికి అత్యవసర సమయాలలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నంబర్ ల గురించి పని ప్రదేశాలలో పాఠశాలలో ఇతర ప్రదేశాలలో ఎటువంటి వేధింపులకు గురికాకుండా షీ టీం ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని వారి రక్షణ కొరకు డయల్ 100 మరియు 112 నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అలాగే బాల బాలికలు అంతర్జాలంలో లైంగిక వేధింపులకు గురికాకుండా అలాగే ఎటువంటి అపరిచిత వ్యక్తులను ఆన్లైన్లో నమ్మకుండా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్టు లాంటివి ఏమీ ఉండవని ఏదైనా సహాయం అవసరమైతే 1930 కి ఫోన్ చేసి తెలపాలన్నారు. స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలతో సురక్షిత గ్రామ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మూడు బాల్య వివాహాలు జరిగితే అందులో ఒక బాలిక భారతదేశనికి చెందినదిగా ఉన్నారని భారత దేశవ్యాప్తంగా 223 మిలియన్ల బాల్య వధువులు ఉన్నారని వారిలో 102 మిలియన్ల మంది 15 ఏళ్ల నిండకముందే వివాహం చేసుకుంటున్నారని తద్వారా బాలికలు అనేక రకాలైనటువంటి మానసిక శారీరక ఆర్థిక సామాజిక ఒత్తిడిలకు గురవుతున్నారని గృహహింస లైంగిక హింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రవాణా చేసిన వారిలో కేవలం ఒక శాతం మంది మాత్రమే రక్షించబడుతున్నారని 99 శాతం మంది అసలు ఏమైపోతున్నారు తెలియకుండా ఉండే పరిస్థితుల్లో ఉన్నామని అన్నారు. సురక్షిత గ్రామ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి మానవ అక్రమ రవాణా పై అవగాహన కొరకు కామిక్ పుస్తకాలను అందిస్తూ వారి కుటుంబాలలో కూడా ఈ విషయం పట్ల చర్చ జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, భరోసా కేంద్రం ఎస? షాహినా, కోఆర్డినేటర్ రాజకుమారి, టీం సభ్యులు సునీత, షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి , కిరణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, బోనకల్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్ కానిస్టేబుల్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ జాతిపిత”

## గాణాల రామమూర్తి కి ఘన నివాళి



గుడివాడ, జనవరి 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గ ప్రముఖుడు, “విశ్వ బ్రాహ్మణ జాతిపిత “ గా పిలిచే రావ్ సాహెబ్ పండిట్ గాణాల రామమూర్తికి గుడివాడ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘీయులు ఘన నివాళి సమర్పించారు. స్థానిక శ్రీనివాసాసెంటర్ లోని శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామివారి దేవస్థానం లో రామ్మూర్తి 134 వ జయంతి సభ ను నిర్వహించారు..దేవస్థాన కమిటీ, విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, ఉద్యోగ సంఘ ఆధ్వర్యంలో సభను నిర్వహించి, గాణాల రామ మూర్తి విశ్వబ్రాహ్మణ జాతిని వెనుకబడిన వర్గాలలో చేర్పించి, విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ లు కల్పించడం ద్వారా విశ్వ బ్రాహ్మణ జాతికి ఎనలేని మేలు చేసారని కొనియాడారు. ఈ సభలో జిల్లా విశ్వ బ్రాహ్మణ సేవా సంఘ జిల్లా అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ మాట్లాడుతూ గాణాల రామమూర్తి నిలువెత్తు విగ్రహాన్ని త్వరలో జిల్లా కేంద్రం మచిలీపట్నం లో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్ర నాయకులు భవిరి శంకర నాథ్, దేవస్థానం ప్రతినిధులు యలమర్తి కోటేశ్వరరావు, ఆముదాలపల్లి గోవిందాచార్యులు, ఉద్యోగసంఘ నాయకులు వసుధ బసవేశ్వర రావు, సాహితీ స్రవంతి కార్యదర్శిలంక సురేంద్ర, ఆలూరి విజయ కుమార్ గాయకుడు శనగపాటి నాగేశ్వర రావు, పి.సూరిబాబు తదితరులు హాజరయ్యారు. తొలుత రామమూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ‘మా దేవుడు మీరేనయ్య ఇంటింటా మైనంపల్లి’ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ





నేరేడ్ మెట్, జనవరి 22:**(నేటి శుభోదయ):** మైనంపల్లి యువసేన అధ్యక్షులు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన ‘మా దేవుడు మీరేనయ్య -- ఇంటింటా మైనంపల్లి’ 2026 క్యాలెండర్?ను మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు, తెలంగాణ టైగర్?గా పేరొందిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ శాసనసభ్యులు, యువ నాయకుడు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రజలతో నిత్యం మమేకమై సేవ చేస్తున్న మైనంపల్లి కుటుంబం ప్రజల గుండెల్లో నిలిచిందని, అందుకే ‘ఇంటింటా మైనంపల్లి’ అనే నినాదంతో క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకులకు యువత సంపూర్ణ మద్దతు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రయదర్శిని, చంద్రశేఖర్?తో పాటు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, యువసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దివ్యాంగులకు సహాయక పరికరాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

## జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ వేల్పుల విజేత



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు తెలియజేయునదేమనగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను శారీరక వైకల్యం గల వారికి, అంధులకు, మానసిక దివ్యాంగుల సహాయార్థం బ్యాటరి వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరి ట్రై సైకిల్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ ం వీల్ చైర్స్, ల్యాప్ టాప్ ఫర్ డిగ్రీ స్టూడెంట్స్, ల్యాప్ టాప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, టాబ్స్ లను ఉచితముగా పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది అని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి డాక్టర్ విజేత వేల్పుల పేర్కొన్నారు. కావున ఖమ్మం జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని హ్ట్టూం:̄//ంశీఎఎం.ఎన్జ్రస్త్ర.శ్రశీఁ.ఱఅ/ వెబ్ సైటు నందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమధికారిణి వేల్పుల విజేత తెలియచేసారు. దరఖాస్తు చేసుకోనుటకు గడువు తేది 30.01.2026. కావున సంబంధిత అన్ని ధ్రువపత్రములతో దరఖాస్తు చేసుకున్న యెడల అట్టి దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి అర్హత గల దివ్యాంగులను / విద్యార్థులను ఎంపిక చేసి సదరు జాబితాను ఉన్నత కార్యాలయమునకు పంపించిన తరువాత నియమ నిబంధనల ప్రకారం అర్హులైన దివ్యాంగులకు / దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ చేయబడును. ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, ఐడిఓసి లో సంప్రదించగలరనిజిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియజేశారు.

# భావ్‌సర్ విజన్ ఇండియా నూతన పదవీధారుల బాధ్యతల స్వీకారం






మల్కాజిగిరి, జనవరి 22:**(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి ఏరియా--104 పరిధిలోని ఆనంద్ బాగ్ నివాస సంఘంలో, ఏడీఆర్ ఆసుపత్రి సమీపంలో భావ్?సర్ విజన్ ఇండియా సంస్థ నూతన పదవీధారుల బాధ్యతల స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రముఖుల చురుకైన పాల్గొనడంతో వేడుక ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి సరితా దేవత్?రాజ్ అధ్యక్షురాలిగా, శ్రీ నితిన్ మాల్వే కార్యదర్శిగా నియమితులయ్యారు. 2026 సంవత్సరానికి సంబంధించి సంస్థ నూతన కార్యవర్గాన్ని కూడా అధికారికంగా ప్రకటించారు. సభ్యుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించే ఉద్దేశంతో సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకకు భావ్?సర్ విజన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు శ్రీ మనీష్ సూత్రవే, ఏరియా గవర్నర్ శ్రీ బాబు రావు గదలాయ్, కార్యదర్శి గవర్నర్ శ్రీ శ్యామ్ కుమార్ నగ్రే, జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ సురేష్ సూత్రవే, సమాజ్ భూషణ్ శ్రీ కిషన్ రావు గదలాయ్ తదితరులు హాజరై నూతన పదవీధారులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లి పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే సంస్థ చార్టర్ అధ్యక్షుడు శ్రీ శ్యామ్ కుమార్ నగ్రే పుట్టినరోజు వేడుకలు నిర్వహించి సమావేశానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. గత అధ్యక్షురాలు శ్రీమతి శ్వేతా సునాల్కర్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, తన పదవీకాలంలో సహకరించిన సభ్యులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన నాయకత్వ బృందం సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షురాలు శ్రీమతి సరితా దేవత్ రాజ్ మాట్లాడుతూ, సభ్యుల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రాబోయే ఏడాది పాటు నిబద్ధతతో సేవా కార్యక్రమాలు చేపట్టి సంస్థ గౌరవాన్ని మరింత పెంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో, ఉల్లాసంగా ముగిసింది.



# అంగరంగ వైభవంగా ప్రారంభమైన మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు





మోపిదేవి, జనవరి 22 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధ పవన్ కుమార్ శర్మ, బ్రహ్మశ్రీ కొమ్మూరి ఫణికుమార్ శర్మ బ్రహ్మోత్సవంలో, ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అర్చక బుద్ధ సతీష్ శర్మ లతో పాటు అర్చకుల వేదమంత్రాల నడుమ గురువారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, విజయలక్ష్మి దంపతులు అలాగే యువ నాయకులు మండలి వెంకట్రామ్, సాయి సుప్రియ దంపతులు పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ తరపున శ్రీ స్వామి వార్లకు పట్టు వస్త్రాలను బుద్ధప్రసాద్ ఆలయ పండితులకు అందజేశారు. సుబ్రహ్మణ్యేశ్వరునిపై శివమస్తు టీం వారిచే కార్తీక్ బి కొండగట్ల సంగీతంలో ప్రముఖ గాయని రమ్య బెహరా ఆలపించిన స్కంద జోలాలి పవళింపు సేవ పాటను బుద్ధప్రసాద్ ఆవిష్కరించగా, రమ్య బెహరా తన గాత్రంతో భక్తులు పులకించే విధంగా పాడారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం జరుగుతున్న శ్రీ స్వామివారి షష్టి కళ్యాణ మహోత్సవాలు ప్రత్యేకమన్నారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ సినీ నిర్మాత అట్లూరి నారాయణరావు ఈ సంవత్సరం కోటి రూపాయలకు పైగా వెచ్చించి శాశ్వత టేకురథాన్ని ఆలయానికి ఇవ్వడం అలాగే భక్తి పారవశ్యమైన స్కంద జోలాలి పాటను ఆవిష్కరించడం ప్రత్యేకమన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది భక్తులకు సోదరభావంతో సేవలు అందించాలని సూచించారు. దాసరి శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ, ఉత్సవాలు జరిగే రోజులలో ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. 5 రోజుల పాటు ఆలయంలో జరిగే కార్యక్రమాల వివరాలను వివరించారు. కొమ్మూరి ఫణికుమార్ శర్మ మాట్లాడుతూ, వార్షిక బ్రహ్మోత్సవాల ప్రాముఖ్యతను తెలపడంతో పాటు కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పాట గాయని రమ్య బెహరా మాట్లాడుతూ, భక్తి భావంతో తాను ఆలపించిన స్కంద జోలాలి పాట బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించడం తనకు ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అనుగ్రహంతోనే తనకు ఈ అవకాశం వచ్చిందని అన్నారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను తిలకించడానికి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసింది. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం దాసరి శ్రీరామవరప్రసాదరావు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# సీఎం కప్ 2026 క్రీడలు ప్రారంభించిన

## సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్



నేటి, శుభోదయ ::: **(నేటి శుభోదయ):** వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామ సర్పచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు సీఎం కప్ పోటీలను ప్రారంభించి పోటీలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో క్రీడారంగంలో నైపుణ్యం కలిగిన విద్యార్థులను గుర్తించడం జరుగుతుంది.వారి ప్రతిభను గుర్తించిన అనంతరం నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయిలో,రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక చేసి వారిని ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకు వెళ్లడనికి సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు,ఉప సర్పంచ్ పుష్పవతి,మాజీ సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు, కామినేని శ్రీనివాసరావు,దరిపల్లి నారాయణ, నాంచారీ,తిరపతిమ్మ, కాటమ్మ,మున్నా,పంచాయతీ కార్యదర్శి నాగ శేష రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ఇనపనూరి కృష్ణమ్మ, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ?ం సూర్య కుమారీ, పీటీ సభాన,గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యకాస క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ రామారావు



నేటి, శుభోదయ ::: వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్? ఆవిష్కరిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్? ను వైరా ఎస్ఐ పుష్పాల రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస? పుష్పాల రామారావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు, వేతనాలు పెరగాలని, గంతం కంటే మెరుగైన జీవన పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షించారు. ఆకర్షణీయంగా నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రించిన వ్యవసాయ కార్మిక సంఘాన్ని అభినందించారు. వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు,? మండల కార్యదర్శి తూము సుధాకర్, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, వైరా మండల కన్వీనర్ బాజోజు రమణ, ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరావమ్మ, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు కొంగర సుధాకర్, పాసంగులపాటి చలపతిరావు, కౌలు రైతుల సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అనుదీప్ ను కలిసిన సిరిపురం కేజీ గ్రామ ప్రజలు

## రెండు రోజుల్లో కలెక్టర్ అనుదీప్ సమస్యని పరిష్కరిస్తా అని హామీ

## స్థానిక అధికారులకు ఫోన్ ద్వారా సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపి స్థలాన్ని మార్చండి అని ఆదేశాలు



వైరా, నేటి శుభోదయ ::: వైరా కేజీ సిరిపురం గ్రామంలో అనుమతులు లేకుండా సెల్ టవర్ నివాస గృహాల మధ్య నిర్మాణం చేపట్టారు. గ్రామ ప్రజలు సెల్ టవర్ నిర్మాణానికి నిరాకరించి నిర్మాణాన్ని నిలిపివేయాలని పలుమార్లు నిరసన తెలిపారు. ఏమి పట్టినట్టుగా సెల్ టవర్ నిర్మాణం చేపట్టారు.గ్రామస్తులు ఆగ్రహంతో సెల్ టవర్ నిర్మాణం కోసం తీసిన గుంటలో దిగి నిరసన తెలిపారు అనంతరం స్థానిక ఎస్సై పుష్పాల రామారావు వచ్చి స్థానికులకు నచ్చచెప్పి నిర్మాణ పనుల్ని ఆపారు. అనంతరం గ్రామస్తులు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ ని కలిసి వారి గూడుని వెలవొచ్చుకున్నారు. అనంతరం కలెక్టర్ స్థానిక తాసిల్దార్ కి మరియు అధికారులకు ఫోన్లో తక్షణమే సెల్ టవర్ స్థలాన్ని మార్చండి అంటూ ఆదేశాలు ఇచ్చారు. గ్రామస్తులు కలెక్టర్ మాట విన్న వెంటనే చాలా ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో కామినేని శ్రీనివాసరావు, మొరంపూడి మధు, దుప్పటి గోపి, బండ్ల అశోక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సైకిల్ పై స్వారీ చేస్తున్న డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 36వ డివిజన్ లో వివిధ వీధుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ రావు సైకిల్ ఎక్కి ప్రతి వీధి, గల్లీ తిరిగుతూ సమస్యలపై దృష్టి సారించాలి. ఇలా చేయడం ద్వారా అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటానని ధీమా వ్యక్తం చేశారు డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ రావు. కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు సైకిల్ పై తిరుగుతూ పారిశుద్ధ పర్యవేక్షణ చేస్తూ కార్మికులకు పలు సూచనలు చేస్తూ పారిశుద్ధ విధుల పట్ల అశ్రద్ధగా ఉండకూడదు అని సూచిస్తూ డివిజన్ మొత్తం తిరగడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు ఆయన చేస్తున్న కృషి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్గుల్ చిట్టంపల్లి లో చాకలి మల్లేశం జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ 2026




నేటి శుభోదయ వికారాబాద్ 22 జనవరి : చాకలి సురేశ్ ఆధ్వర్యంలో మద్గుల్ చిట్టంపల్లి ఆల్ యూత్ అసోసియేషన్ నిర్వహణలో చాకలి మల్లేశం జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్--2026 ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ 30-01-2026 తేదీన వికారాబాద్ జిల్లా మద్గుల్ చిట్టంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడనుంది. గ్రామ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్?లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులతో పాటు ప్రత్యేక ట్రోఫీలను కూడా అందజేయనున్నారు.

# దాసరి సూర్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన పాటి రాంబాబు



నేటిశుభోదయ-గోకవరం:గోకవరం మండలం తంటి కొండ గ్రామంలో గోకవరం మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు డి.వి.వి సూర్యనారాయణ తమ్ముడు, పెద్దాడ వెంకన్న దొర మావ కీ,,శే దాసరి శివ కేశవరావు సోమవారం మృతి చెందారు.గురువారం గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు వారి అనుచరులు దాసరి శివ కేశవరావు కుమారుడు దాసరి సూర్యనారాయణను వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# గోకవరంలో ధరణి ఆసుపత్రి చే వైద్య శిబిరం ఏర్పాటు




నేటిశుభోదయ-గోకవరం.: ధరణి ఆసుపత్రి వారి సమక్షంలో గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో ఈ నెల 25 న ఆదివారం గుబ్బలమ్మ ఆలయం వద్ద భారీ స్థాయిలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గోకవరం మండలం జగ్గంపేట నియోజకవర్గం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కావున గోకవరం మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో కృషి సఖిలకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం




వైరా, నేటి శుభోదయ ::: జాతీయ సహజ వ్యవసాయ మిషన్ లో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ మరియు వైరా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయంతో సహజ వ్యవసాయంపై కృషి సఖిలకు ఐదు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమం వైరా కృషిజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం నందు జిల్లాలోని వివిధ మండలాల నుండి ఎంపిక చేసిన కృషి సఖిలకు శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు ఖమ్మం వ్యవసాయ సహాయ సంచాలకులు వాసవిరాణి, వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు కరుణశ్రీ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సుచరిత దేవి, శాస్త్రవేత్తలు చైతన్య, ఫణిశ్రీ, పావని, వైరా డివిజన్ ఉద్యాన అధికారి వేణు తదితరులు పాల్గొన్నారు.



# టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే





ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరిగిన పదవ తరగతి సాంఘికశాస్త్ర టాలెంట్ టెస్ట్ లో ఆంగ్ల, తెలుగు మాధ్యమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులను మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు అభినందనలు తెలిపారు. రెండు మాధ్యమాలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొనే అవకాశం లభించింది. ఆంగ్ల మాధ్యమంలో మొదటి, రెండవ స్థానాలలో నిలిచిన రెబ్బవరం హైస్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దొడ్డా వరప్రసాదరావు, భాగ్యలక్ష్మి అభినందనలు తెలిపారు.

సాంఘికశాస్త్ర టాలెంట్ టెస్ట్ ఫలితాలు
వైరా మండలం
వేదిక :ప్రభుత్వ ఉన్నత పాఠశాల వైరా
ఆంగ మాధ్యమం
ప్రథమ ఎస్ భవ్యశ్రీ, రెబ్బవరం.
ద్వితీయ మణి తేజశ్వి, రెబ్బవరం.
తృతీయ బి లోకేశ్వరి
బాలికోన్నత పాఠశాల వైరా.
తెలుగు మీడియం
ప్రథమ బి. భరత్ కుమార్
జిహెచ్ ఎస్ -వైరా.
ద్వితీయ కే కరుణ సాగర్
జిహెచ్ ఎస్
వైరా. తృతీయ ఎస్ కరుణసాగర్
జిహెచ్ ఎస్ వైరా.

# ఉక్కపోత వున్నట్లు 'దావోస్ బాస్' కాలర్ కొంచం వెనక్కు తీశాడు

దావోస్, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఉక్కపోత వున్నట్లు దావోస్ బాస్ కాలర్ కొంచెం వెనక్కి తీశాడు. కొత్త యంగ్ బ్యాచ్ అంతా గొంతు వరకు జిప్ వేసుకున్నారు. ఆ దృశ్యం చూస్తుంటే అనుభవం ముందు వయసు కూడా తలవంచాల్సిందే అనిపిస్తుంది. చుట్టూ ఉన్న యంగ్ బ్యాచ్ అంతా స్విట్జర్లాండ్ గడ్డకట్టే చలికి భయపడి, గొంతు వరకు జిప్పులు వేసుకుని భారీ జాకెట్లలో కనిపిస్తుంటే చంద్రబాబు నాయుడు మాత్రం తన ట్రేడ్ మార్క్ పసుపు చొక్కాతో, ఎలాంటి స్వెటర్లు లేకుండా చాలా క్యాజువల్ గా కనిపిస్తున్నారు. ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది.



### ఆ మంచు కొండల్లో స్వెటర్ లేకుండా ఎలా?

ప్రస్తుతం దావోస్?లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీల్లో ఉన్నాయి. బయట అడుగుపెడితే ఎముకలు కొరికే చలి. కానీ, చంద్రబాబు మాత్రం దశాబ్దాలుగా పాటిస్తున్న తన 'డైట్ అండ్ డిసిప్లిన్' వల్లే ఆ వాతావరణాన్ని తట్టుకోగలుగుతున్నారని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

### ఆయన ఫిట్?నెస్ రహస్యం ఏమిటి?

75 ఏళ్ల వయసులో కూడా కుర్రాళ్లకు పోటీగా గంటల తరబడి సెషన్లలో పాల్గొనడం, గ్లోబల్ లీడర్లతో బ్యాక్-టు-బ్యాక్ మీటింగ్?లు నిర్వహించడం సామాన్యులకు సాధ్యం కాని పని. ఆయన ఫిట్?నెస్ వెనుక కొన్ని కీలక సూత్రాలు ఉన్నాయి. "నేను బతకడానికి తింటాను, తినడం కోసం బతకను" అని ఆయన తరచూ చెబుతుంటారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో ఎన్ని క్యాలరీలు ఉన్నాయి, వ్యాయామంతో ఎన్ని కరుగుతున్నాయి అనేది ఆయన కచ్చితంగా లెక్కిస్తారు. ఉదయాన్నే జొన్న ఇడ్లీ లేదా ఓట్స్, మధ్యాహ్నం రాగి లేదా సజ్జ రొట్టెలు ఇలా పూర్తిగా పోషకాహారానికే ప్రాధాన్యత ఇస్తారు. చలి ఉన్నా, వాన ఉన్నా క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, ప్రాణాయామం ఆయన్ని మానసికంగా, శారీరకంగా అంత ధృడంగా ఉంచుతున్నాయి. వయసు కేవలం ఒక అంకె మాత్రమే అని నిరూపిస్తూ, అమరావతి బ్రాండ్?ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే కసి ఆయనలో కనిపిస్తోంది. యంగ్ లీడర్స్ అంతా చలికి వణుకుతుంటే, ఆయన మాత్రం తన విజన్?తో వేడి పుట్టిస్తున్నారు.

# కొత్తపల్లి ఆదర్శ లో పిల్ ప్రోగ్రాం





నేటిశుభోదయ-గోకవరం.: మండలం లోని కొత్తపల్లి గ్రామంలో ఆదర్శ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో పిల్ ఫార్మసీ ఇన్వెటర్స్ లెగసీ లెర్నింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం, కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, విశాఖపట్నం ప్రొఫెసర్?గా సేవలందిస్తున్న ప్రొఫెసర్ జ్యాంతి విజయరత్న హాజరై, పిల్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి కనకరాజు , ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. త్రినాధరావు , వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్. సుజని , కార్యక్రమ సమన్వయకర్త పి. శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులను సంప్రదాయ తరగతి బోధనకే పరిమితం కాకుండా పరిశోధన, ఆవిష్కరణ, ప్రాయోగిక నైపుణ్యాలు, ఎంట్రప్రెన్యూర్?షిప్ దిశగా ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఫార్మసీ రంగంలో మారుతున్న పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు అకాడమియా,ఇండస్ట్రీ మధ్య గ్యాప్?ను తగ్గించే దిశగా ఈ పిల్ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.



# మెంటం శకుంతల కి నివాళులు అర్పించిన
## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథపాలెం మండలం చింతగుర్తి మాజీ సర్పంచ్ మెంటం రామారావు మాతృమూర్తి మెంటం శకుంతల ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. గురువారం చింతగుర్తి నందు వారి దశదిన ఖర్మ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై శకుంతల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకుతన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. శకుంతల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజ్మీరా వీరునాయక్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, సర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, దేవభక్తిని కిషోర్,మాజీ సర్పంచ్ హరిప్రసాద్,చెరుకూరి ప్రదీప్,పిన్ని కోటేశ్వరరావు,యాస రామారావు,తాత వెంకటేశ్వర్లు, దొంతు సత్యనారాయణ, నున్నా శ్రీను,సంగయ్య, వెంకటేశ్వర్లు,సూర్య,వైస్ సర్పంచ్ రవి, కుతుంబాక నరేష్, దానయ్య,కొండయ్య,బుచ్చయ్య,మోరంపూడి సాయి, రమేష్,ప్రసాద్, నరేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకు నేను సైతం
## రాజకీయంగా సేవ చేసేందుకు మూడో వార్డులో కౌన్సిలర్ బరిలో
## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు -తోటకూర గోపి



నేటి, శుభోదయ ::: వైరా నియోజకవర్గ మరియు ముఖ్యంగా వైరా పుర ప్రజల ఎంతో సుపరిచితుడు శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వీరాభిమాని వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపివైరా పురపాలక ఎన్నికల్లో మూడో వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్నాడు ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ అందరి ప్రజలతో మమేకమై స్వభావం ఉండటంవల్ల వార్డు నుంచి మంచి ఆదరణ లభిస్తుందని ప్రచారం సాగుతోంది ఇప్పుడు రాజకీయంగా సేవ చేసి అవకాశం వస్తే వార్డ్ అభివృద్ధికి నిబద్ధత పని చేస్తానని సేవే లక్ష్యంగా పనిచేస్తానని గోపి తెలిపాడు వైరా నియోజకవర్గయువజనకాంగ్రెస్ పాధ్యక్షులుతోటకూర గోపి గత పది ఏళ్లలో కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అభిమానిగా, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ,మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎన్నో ఉద్యమాలు రాస్తారోకోలు నిర్వహించి పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతుగా కృషి చేశాడు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఆనాటి ప్రభుత్వంపై పోరాటం చేసిన నాయకత్వం పటిమ గల వ్యక్తి వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి మూడో వార్డు ప్రజలు గోపి అన్న నువ్వుంటే మాకు ఎంతో అండగా ఉంటుందని చిన్న వయసులోనే ప్రజలు మనల్ని పొంది ప్రజా ఆదరణ పొంది ప్రజలు మా వార్డులో పోటీ చేయాలి గోపిని ఒత్తిడి చేస్తున్నారు. పెద్దల ఆశీస్సులతో అవకాశం ఇస్తేమూడవ వార్డు నుంచి పోటీ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని గోపి తెలిపాడు మూడో వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తే రాజకీయంగా కొత్త మలుపు తిరుగుతుందని తన సన్నిహితులు చర్చించుకుంటున్నారు.



# మల్కాజ్‌గిరి అభివృద్ధికి మైలురాయి ఆర్‌యూబీలు

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఫలితం

నేరేడ్ మెట్, జనవరి 22:(**నేటి శుభోదయ**): మల్కాజ్?గిరి పార్లమెంట్ పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ, రైల్వే రోడ్ అండర్ బ్రిడ్జిలు (ఆర్?యూబీలు) మాత్రం మల్కాజ్?గిరి



శాసనసభ నియోజకవర్గంలోనే శాంక్షన్ కావడం యాదృచ్ఛికం కాదని, ఇది ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరంతర కృషికి నిదర్శనమని మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ అన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజలను వేధిస్తున్న రైల్వే గేట్ల ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇది కీలక ముందడుగని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని జీహెచ్?ఎంసీ, రెవెన్యూ, ఆర్?అండ్?బీ, విద్యుత్, వాటర్ వర్క్స్ వంటి అనేక శాఖల నుంచి అనుమతులు పొందడం, శాఖల మధ్య సమన్వయం సాధించడం, ఫైళ్లను వేగంగా ముందుకు కదిలించడం వంటి క్లిష్ట ప్రక్రియలను ఎమ్మెల్యే స్వయంగా పర్యవేక్షించి పూర్తి చేశారని తెలిపారు. డిజైన్?లు, అంచనాలు, సాంకేతిక మార్పులు చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా భూమి, ఇళ్ల నష్టం



తగ్గేలా ప్రణాళికలు సవరించారని చెప్పారు.

### రైల్వే నిబంధనలకు అనుగుణంగా ప్రతిపాదనలు

రైల్వే బోర్డు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి వంద శాతం రైల్వే నిధులతో పనులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని జగదీశ్ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర శాఖల మధ్య సమన్వయం సాధించి ప్రాజెక్టులను ముందుకు నడిపించడమే ఈ విజయానికి మూలమని అన్నారు.

### ఎక్కడ అవకాశం దొరికినా ప్రజల గొంతు

శాసనసభలో, జీహెచ్?ఎంసీ మండలిలో, కలెక్టర్ కార్యాలయంలో ఎక్కడ అవకాశం దొరికినా మల్కాజ్?గిరి ప్రజల సమస్యలను గట్టిగా ప్రస్తావిస్తూ పరిష్కార దిశగా నడిపించిన నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డేనని కొనియాడారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఫైల్ నుంచి ఫీల్డ్ వరకూ పనులు జరిగేలా నిత్యం పర్యవేక్షణ జరిపారని వివరించారు.

### రైల్వే చక్రబంధం నుంచి విముక్తి దిశగా అడుగు....

రైల్వే చక్రబంధంలో ఇరుక్కుపోయిన మల్కాజ్?గిరి సర్కిల్?కు విముక్తి కల్పించే దిశగా చేపట్టిన ఈ ఆర్?యూబీ పనులు పూర్తైతే ప్రాంతానికి మహర్దశ పట్టనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రోజూ ట్రాఫిక్?లో చిక్కుకుని అవస్థలు పడుతున్న ప్రజలకు ఇది నిజమైన ఊరటనిచ్చే అభివృద్ధి చర్యగా నిలుస్తుందని అన్నారు.

### పార్టీలకు అతీతంగా ప్రజల మద్దతు



ఎంతో మంది ప్రజాప్రతినిధులు మారినా, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే శ్రమజీవిగా మర్రి రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను పార్టీలకు అతీతంగా ప్రజలు, నాయకులు మరువలేరని జగదీశ్ గౌడ్ పేర్కొన్నారు. ఏండ్ల నిరీక్షణకు యువ కెరటంగా ముందుకు వచ్చి స్థానిక ఎమ్మెల్యే చేసిన కృషి అన్నిర్వచనీయమని, మల్కాజ్?గిరి ప్రజలు ఆయనను గుండెల్లో నిలుపుకునేలా చేసిన పనులివేనని స్థానికులు అభినందిస్తున్నారని తెలిపారు.

# గ్లోబల్ ఫైనాన్స్ అవకాశాల దిశగా విద్యార్థినులు

## ప్రియదర్శినిలో ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్ సెమినార్

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఖమ్మం రూరల్ మండలంలో గల ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో టైమ్స్?ప్రో సంస్థ సహకారంతో ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ అంశంపై ఒకరోజు అవగాహన సెమినార్?ను గురువారం విజయవంతంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థినులు కేవలం డిగ్రీలకే పరిమితం






కాకుండా పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను కూడా అలవరచుకోవాలని, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ వంటి అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాల్లో మహిళలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని. టైమ్స్?ప్రో వంటి ప్రతిష్టాత్మక సంస్థల సహకారంతో నిర్వహించే ఈ తరహా సెమినార్లు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాదిని వేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా టైమ్స్ ప్రో సంస్థ తో అనుబంధ ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు అకడమిక్ విద్యతో పాటు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ వంటి ఆధునిక వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అవగాహన కల్పించే ఈ తరహా సెమినార్లు విద్యార్థినుల కెరీర్ నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని, టైమ్స్?ప్రో నిపుణులు ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను, అవసరమైన స్కిల్స్, గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో మహిళలకు ఉన్న అవకాశాలపై విస్తృతంగా వివరించారని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థినులు తమను తాము సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టైమ్స్?ప్రో సంస్థ జనరల్ మేనేజర్ గౌరవ్ బద్వార్ మాట్లాడుతూ ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ అనేది వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఫైనాన్షియల్ రంగమని తెలిపారు, కార్పొరేట్ సంస్థలు, మల్టీనేషనల్ కంపెనీలు, స్టార్టప్?లు తమ వ్యాపార విస్తరణ కోసం ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ సేవలను




విస్తృతంగా వినియోగిస్తున్నాయని వివరించారు. ఈ రంగంలో ఫైనాన్షియల్ అనలిస్ట్, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకర్, రిస్క్ మేనేజర్, పోర్ట్?ఫోలియో మేనేజర్ వంటి విస్తృత కెరీర్ అవకాశాలు ఉన్నాయని ముఖ్యంగా మహిళలకు ఫైనాన్స్ మరియు బ్యాంకింగ్ రంగాల్లో మంచి భవిష్యత్తు ఉందని, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్?లో కెరీర్ నిర్మించుకోవాలనుకునే విద్యార్థినులు ఫైనాన్షియల్ నాలెడ్జ్, డేటా అనాలిసిస్, కమ్యూనికేషన్ స్కిల్స్తో పాటు పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ ట్రైనింగ్ పొందాలని సూచించారు, టైమ్స్?ప్రో ద్వారా అందిస్తున్న పరిశ్రమ ఆధారిత శిక్షణ కార్యక్రమాలు విద్యార్థినులను మార్కెట్ రెడీ ప్రొఫెషనల్స్?గా తీర్చిదిద్దుతాయని వారు తెలిపారు. ఈ సెమినార్ ద్వారా విద్యార్థినులకు గ్లోబల్ స్థాయిలో ఉన్న అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో అకడమిక్ నాలెడ్జ్?తో పాటు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు అలవర్చుకోవడం అత్యంత అవసరమని, ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ వంటి సమకాలీన రంగాలపై అవగాహన కల్పించే ఈ తరహా సెమినార్లు విద్యార్థినులలో వృత్తి పరమైన దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పోతుల విజయ లక్ష్మి మాట్లాడుతూ ఇన్వెస్ట్?మెంట్ బ్యాంకింగ్ వంటి ప్రస్తుత అవసరాలకు అనుగుణమైన రంగాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని, అకడమిక్ సిలబస్?తో పాటు పరిశ్రమలో ఉపయోగపడే ప్రాక్టికల్ నాలెడ్జ్, అనలిటికల్ స్కిల్స్?ను పెంపొందించే ఈ తరహా సెమినార్లు విద్యార్థినుల కెరీర్?కు దిశానిర్దేశం చేస్తాయని, ఫైనాన్స్ మరియు బ్యాంకింగ్ రంగాల్లో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, విద్యార్థినులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకొని నిరంతరంగా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సెమినార్?లో కళాశాలకు చెందిన ఎంబీఏ అధ్యాపకులు, డిగ్రీ కళాశాలకు చెందిన అకాడమిక్ ఇంచార్జి శివ, డిగ్రీ మరియు ఎంబీఏ విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యకాస క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ రామారావు



వైరా, నేటి శుభోదయ ::: వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్? ఆవిష్కరిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్? ను వైరా ఎస్ఐ పుష్పాల రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పుష్పాల రామారావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు, వేతనాలు పెరగాలని, గంతం కంటే మెరుగైన జీవన పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షించారు. ఆకర్షణీయంగా నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రించిన వ్యవసాయ కార్మిక సంఘాన్ని అభినందించారు. వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు,? మండల కార్యదర్శి తూము సుధాకర్, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, వైరా మండల కన్వీనర్ బాజోజు రమణ, ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరావమ్మ, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు కొంగర సుధాకర్, పాసంగులపాటి చలపతిరావు, కౌలు రైతుల సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు ఎదురుదెబ్బ

## మాడబోయిన వెంకటేష్ ముదిరాజ్ కాంగ్రెస్ లో చేరిక



శామీర్ పేట, జనవరి 22: నేటి శుభోదయ : ఎంసీ పల్లి పొన్నాల మున్సిపాలిటీ పరిధిలోని 11, 12 వార్డులకు చెందిన బీఆర్ఎస్ ఉద్యమకారుడు మాడబోయిన వెంకటేష్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సమక్షంలో సుమారు 30 మంది కార్యకర్తలు పార్టీ తీర్థం పుచ్చుకోగా, మేయర్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం నాటి నుంచి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను బీఆర్ఎస్ లో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది నేతలు గుంపులుగా ఏర్పడి స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని, దీంతో పార్టీ దారి తప్పుతోందని విమర్శించారు. కష్టపడే కార్యకర్తలకు గౌరవం లేకపోవడంతోనే పార్టీని వీడాల్సి వచ్చిందని తెలిపారు. త్వరలో తమతో పాటు మరో 50 మంది కార్యకర్తలు కూడా కాంగ్రెస్?లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ జెండా నీడలో సేవ చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ కిరణ్, మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్?తో పాటు అమర్ సింగ్ మేయర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాకునూర్ గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశం

## గ్రామ సమస్యలపై విస్తృత చర్చ



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశం గురువారం గ్రామ సర్పంచ్ బుడ్డ రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, గ్రామ వీధుల అభివృద్ధి, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, అంగన్వాడి కేంద్రాల పనితీరు వంటి అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు.గ్రామ పంచాయతీకి సంబంధించిన అధికారులు సమావేశంలో పాల్గొని ఆయా శాఖల పనులపై వివరాలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ బుడ్డ రాజు సూచించారు.గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు పంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సర్పంచ్ జయమ్మ, వార్డ్ సభ్యులు సీమల శ్రీనివాస్, అరె రాఘవేందర్, వలికె శ్రీను, దన్నె రామకృష్ణ, నరసింహ, బాలమని, జంగయ్య, అరుణమ్మ, యాదమ్మ ,ఎఎన?ం వాణి సిస్టర్, అంగన్వాడి టీచర్లు మాధవి, మంజుల, వెలుగు సంఘం ప్రతినిధి, పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి వారి 'తిరుప్పావడ సేవ' దర్శనం దొరకడం నా పూర్వజన్మ సుకృతం..'

## జనసేన పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్ అడపా శ్రీనివాస్







కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తిరుమల- తిరుపతి.. స్వామి వారి సన్నిధి లో సంక్రాంతి అనంతరం.. శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుప్పావడ సేవ దర్శనం దొరకడం తన పూర్వజన్మ సుకృతం అని, ఎంతో అదృష్టం చేసుకుంటేనే గాని అలాంటి అవకాశం దొరకదని కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్ అడపా శ్రీనివాస్ పేర్కొన్నారు. తెల్లవారు జామున 3:15 స్వామి వారి సుప్రభాతం సేవలో పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే దేవస్థాన ఘనాపాటి బాలాజీ గారితో ఆశీర్వచనం చేయించు కోవడం జరిగిందని తెలియజేసారు. శ్రీ కలియుగ ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి.. తిరుప్పావడ సేవ (అన్నకోటోత్సవం) దర్శనంలో పాల్గొని, నియోజకవర్గం లో అందరూ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆరోగ్యరీత్యా అందరూ బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని సీనియర్ నాయకులు డా. అడపా శ్రీనివాస్ పేర్కొన్నారు.

# కాకునూర్ లో పరిశుద్ధ కార్మికులకు నెల జీతం చెక్కుల పంపిణీ



కేశంపేట , నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో పరిశుద్ధ కార్మికులకు ఒక నెల జీతానికి సంబంధించిన చెక్కులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడ్డ రాజు, డిప్యూటీ సర్పంచ్ జయమ్మ పాల్గొని కార్మికులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతలో పరిశుద్ధ కార్మికుల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సీమల శ్రీనివాసులు, అరె రాఘవేందర్, వలికె శ్రీనివాస్, దన్నె రామకృష్ణ, బాలమణి అరుణమ్మ, యాదమ్మ, నర్సింలు, జంగయ్య పాల్గొని కార్మికులను అభినందించారు.

# గజ్వేల్ లో ఎగిరేది గులాబీ జెండాయే

## బిఆర్ఎస్ నాయకులు బొగ్గుల సురేష్



గజ్వేల్ జనవరి 22 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 6వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ జెండాను సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా కెసిఆర్ నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఊహించని రీతిలో అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని కొనియాడారు. గత పదేళ్లుగా మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగురుతోందని, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే పార్టీకి శ్రీరామరక్ష అని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితమైందని, ప్రజలకు ఎలాంటి వాస్తవ ప్రయోజనం చేకూరడం లేదన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర?స్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని, మరోసారి గజ్వేల్ గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు జయరాములు, రవీందర్ రెడ్డి, వెంకటేశం, వార్డు అధ్యక్షులు సంజయ్ కుమార్, రియాజ్, సాజిద్, దుంబాల కిషన్ రెడ్డి, గూడెం కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమీదింటకుర్రు గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

## కామినేని హాస్పటల్స్ చైర్మన్ కామినేని సూర్యనారాయణ





పెదపారుపూడి జనవరి 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): తాను పుట్టిపెరిగిన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు సహకారం అందిస్తానని కామినేని హాస్పటల్స్, ఓ. సి. టి. ఎల్. చైర్మన్ కామినేని సూర్యనారాయణ అన్నారు. గురువారం తన స్వగ్రామమైన పెదపారుపూడి మండలం జమీదింటకుర్రు గ్రామానికి వచ్చిన సందర్భంగా మాట్లాడారు. గతంలో గ్రామానికి కావాల్సిన భవనాలను, వంతెనలను పూర్ణప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగిందన్నారు. తాను ఈనాడు రామోజీ ఫిల్మ్ సిటీ, గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజిరావు వానపాముల హైస్కూల్ లో చదువుకున్నామని, అనంతరం గుడివాడ లోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో విద్యను అభ్యశించామని ఆ సందర్బంగా పేర్కొన్నారు. తాను విజయవాడ లో కామినేని హాస్పటల్ స్థాపించానని దాని ద్వారా అనేక మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించానని అన్నారు.జన్మభూమి స్ఫూర్తితో గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చానని, ప్రస్తుతం అభివృద్ధికి కావాల్సిన పనులు ఉంటే తన కుమారుడు కామినేని హాస్పిటల్స్ ఎం. డి. కామినేని శశిధర్ కు తెలియచేయాలని గ్రామ సర్పంచ్ పునుకొల్లు శివరామప్రసాద్ కు తెలిపారు. పూర్ణప్రసాద్, శివరాంప్రసాద్ లు మాట్లాడుతూ కామినేని సూర్యనారాయణ 90 ఏళ్ల వయసులో కూడా తాను జన్మించిన గ్రామం జమిదింటకుర్రును మరువలేక చూసి తరించేందుకురావడం గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆ వయసులో కూడా గ్రామంలోని రామాలయం, పాఠశాల భవనాలను, కామ్యూనిటి భవనాలను పరిశీలించి గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారన్నారు.పంచాయతీ కార్యాలయంలో కూర్చొని గత స్మృతులను తలచుకుని ఎంతో సంతోష పడ్డారని అన్నారు. తొలుత పూర్ణప్రసాద్, సర్పంచ్ శివరామప్రసాద్ లు గ్రామస్థులతో కలిసి సూర్యనారాయణ, శశిధర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది : మాజీ ఎంపీ నామ

## వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నాడు వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించిన ఆయన పలు కుటుంబాలను పరామర్శించారు. అందులో భాగంగా ముందుగా కారేపల్లి మండల వాస్తవ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జడల వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే,



ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి సతీమణి మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు, అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు మన మధ్య లేకపోవటం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. అనంతరం కారేపల్లి మండలం గాదపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచెపల్లి కృష్ణారెడ్డి బుధవారం నాడు మరణించిన విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అలానే రఘునాథపాలెం మండలం, చింతగుర్తి



గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, దిశా కమిటి మాజీ సభ్యులు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతుల దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అక్కడ నుండి ఖమ్మం చేరుకొని వీడియోస్ కాలనీ నందు ఇటీవల మరణించిన మోతుకూరి పుల్లయ్య నివాసానికి వెళ్లి వారి కుమారుడు గోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ వెంట రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, ముత్యాల సత్యనారాయణ, వున్నం వీరేందర్, రమేష్, రావూరి శ్రీను, బత్తుల శ్రీను, డి రవీందర్, మోతుకూరి పాపారావు, సిరిపురపు సంపత్, కనకమేడల గోపాల కృష్ణమూర్తి, వెంగళం శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, అన్వేష్, కనగళ్ళ శ్రీకాంత్, రామకృష్ణ, నునావత్ రవి, లక్ పతి, రేగళ్ల కృష్ణప్రసాద్ లతో పాటు స్థానిక బీఆర?స్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# మోడీ బిజెపి పాలనలో దేశంలో పెరిగిన నిరుద్యోగ తీవ్రత యువత పోరాటాలకు సిద్ధం కావాలి

## ఏ.ఐ.వై.ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి క్యాలెండర్ ముద్రించడం అభినందనీయం

## ఏ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్ సిన్హా పిలుపు

## స్వాతంత్ర్య సమరయోధుల,మహనీయుల ఫోటోలతో నిరుద్యోగుల డిమాండ్స్ తో ఏ.ఐ.వై.ఎఫ్ క్యాలెండర్ ముద్రణ

## ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ వెల్లడి

## ఏ.ఐ.వై.ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశంలో మోడీ, బిజెపి పాలనలో నిరుద్యోగ తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని, ఆల్ ఇండియా



యూత్ ఫెడరేషన్ (ఏ.ఐ.వై.ఎఫ్) స్వాతంత్ర్య సమరయోధుల, మహనీయుల ఫోటోలతో, నిరుద్యోగుల డిమాండ్స్ తో ఖమ్మం జిల్లా సమితి ఏఐవైఎఫ్ క్యాలెండర్ 2026 ముద్రించడం అభినందనీయం అన్ని యువత పోరాటాలకు సిద్ధం కావాలని ఏ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల.రామకృష్ణ పిలుపు నిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య(ఏ.ఐ.వై.ఎఫ్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల.రామకృష్ణ జిల్లా నాయకత్వం సంయుక్తంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకులు ఆఫీస్ బేరర్ చింతల.రమేష్ అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఏ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని,దేశంలో ఒకవైపు నిరుద్యోగ తీవ్రత రోజురోజుకు పెరుగుతుంటె మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పూర్తిగా ఆ పథకాన్ని నిరుగార్చి తీసివేసే కుట్రలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో మోడీ, బిజెపి పాలనలో నిరుద్యోగ తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని,ఆల్ ఇండియాయూత్ ఫెడరేషన్ (ఏ.ఐ.వై.ఎఫ్)స్వాతంత్ర్య సమరయోధుల, మహనీయుల ఫోటోలతో,నిరుద్యోగుల డిమాండ్స్ తో ఖమ్మం జిల్లా క్యాలెండర్ 2026 ముద్రించడం అభినందనీయం అన్ని యువత పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతుందని,నిరుద్యోగ భృతి ఉద్యోగ క్యాలెండర్ లను అమలు చేసి నోటిఫికేషన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల,మహనీయుల ఫోటోలతో,నిరుద్యోగుల డిమాండ్స్ తో ఖమ్మం జిల్లా క్యాలెండర్ 2026 ముద్రించడం జరిగిందని, క్యాలెండర్ ముద్రణకు అడ్వటైస్మెంట్స్ ఇచ్చి ప్రోత్సహించిన వారందరికీ ఏ.ఐ.వై.ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి తరుపున ధన్యవాదాలు, అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ శ్రీమాన్, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన.ఉపేందర్,నాయకులు చిరా. ఉపేందర్,దాసరి. బన్ను,వెంకటేష్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 16వ వార్డులో ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ

గజ్వేల్ నియోజకవర్గం 22 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. వార్డు అధ్యక్షులు కుమ్మరి పోశయ్య మరియు మహంకాళి నరేష్ ఆధ్వర్యంలో పాత కూరగాయల మార్కెట్ మరియు అంగడిపేట హనుమాన్ దేవాలయం సమీపంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీయోద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపాలిటీతో పాటు తెలంగాణ రాష్ట్రం మొత్తం కేసీఆర్ హయాంలోనే కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పక్కనపెట్టి ప్రజలను మభ్యపెడుతుందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ బీఆర?స్ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే



ఏకైక పార్టీ బీఆర?స్ అని, కార్యకర్తలు ఐకమత్యంతో రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, గడియారం స్వామి, చారి, కొట్టాల శ్రీనివాస్, సాయి, లతీఫ్ ఖాన్, కృష్ణ, గడియారం కృష్ణ, ముస్తఫా, మంగలి సాయి, మంగలి భాను, కాజా పాషా, మోసిన్, కృష్ణ, దాసు, నరేష్, నాగేష్, బ్రహ్మచారి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో 'సర్వజ్ఞ' విద్యార్థిని ప్రతిభ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని ఆర్షియా ఖాన్ హైదరాబాద్?లోని 'ప్రజ్ఞా వికాస్' వారి ఆధ్వర్యంలో జనవరి 21న ముచ్చింతల్ లోని చిన్నజీయర్ స్వామి ఆశ్రమంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో ఆర్షియా ఖాన్ తన రచనలతో ప్రతిభ కనబరచింది. ఈ సందర్భంగా, పాఠశాల ఆవరణలో పాఠశాల డైరెక్టర్ శ్రీ ఆర్.వి. నాగేంద్ర కుమార్ చేతుల మీదుగా ప్రజ్ఞా వికాస్ ట్రస్ట్ వారు అందించిన ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమలోని అంతర్లీన ప్రతిభను, నైపుణ్యాలను వెలికితీసి ఈ పోటీ ప్రపంచంలో ముందుండటం అభినందనీయం. పాఠశాలకు ఎంతో గర్వకారణం అని కొనియాడారు. పాఠశాల ఛైర్మన్ నీలిమ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన కృషి ఉంటే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని, ఆర్షియాకు ఉజ్వలమైన కెరీర్ ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని ఆర్షియా ఖాన్?కు అభినందనలు తెలియజేశారు.

## వర్షాకాలానికి ముందే నాలా పనులు పూర్తి చేయాలి

### కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



నేరేడ్ మెట్, జనవరి 22: **(నేటి శుభోదయ):** మల్కాజ్?గిరి పరిధిలోని 137వ డివిజన్ వినాయక్?నగర్?లో స్లోప్ వాల్ బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని కార్పొరేటర్ జ్ఞానం రాజ్యలక్ష్మి సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆమోదంతో రూ. 1.32 కోట్ల బడ్జెట్ మంజూరైన నాలా పనులను వెంటనే ప్రారంభించాలని ఆమె చీఫ్ ఇంజినీర్?కు వినతిపత్రం అందజేశారు. ఆర్?కే నగర్, ఐకే కాలనీ పరిధిలో వర్షాల సమయంలో తరచూ నీటి నిల్వ సమస్య తలెత్తుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా స్లోప్ వాల్ బాక్స్ డ్రెయిన్ నిర్మాణం అత్యవసరమని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. పనుల్లో జాప్యం జరిగితే కాలనీ వాసులు మళ్లీ వరద నీటితో ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత శాఖల సమన్వయంతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. వినాయక్?నగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు.

## జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ త్రివేణి స్కూల్?లో ప్రమాద నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, బస్టాండ్ మేనేజర్ రఘుబాబు, త్రివేణి స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో విద్యార్థులకు వివరించారు. వ్యాసరచన పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, చిన్నారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేసిన త్రివేణి విద్యా సంస్థ యాజమాన్యానికి టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ధర్మ రక్షణ సభ విజయవంతం చేయాలి

### జాగో భాగ్యనగర్! - ఛలో బాలాపూర్!

### బిజెపి నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్






నేటిశుభోదయ: తలకొండపల్లి: జాగో భాగ్యనగర్,ఛలో బాలాపూర్, చలో బాలాపూర్ బంగ్లాదేశ్ మరియు రోహింగ ముస్లింలను అరెస్టు చేసి తిప్పి పంపించాలి. ధర్మ రక్షణ సభ విజయవంతం చేయాలని తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ బిజెపి నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అక్రమ చొరబాట్లతో మన దేశభద్రతను,మన ధర్మాన్ని,మన పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే శక్తులపై గళమెత్తాల్సిన సమయం వచ్చింది.రాష్ట్ర ప్రభుత్వాన్ని మేల్కొలిపేందుకు దేశభద్రత కోసం, ధర్మ పరిరక్షణ కోసం, మన పిల్లల సురక్షిత భవిష్యత్తు కోసం మన గొంతు ఒక్కటే గర్జించాలి.బాలాపూర్ --గణేష్ చౌక్ వద్ద మధ్యాహ్నం 2 గంటలకు ధర్మ జాగరణ సభ సభలో కలుద్దాం.దేశం కోసం నిలబడుదాం.ధర్మం కోసం ఏకమవుదాం అని హిందువులకు పిలుపునిచ్చారు.

## మెతుకు ఆనంద్ తో సమావేశం అయిన గడ్డమీద గంగారం ప్రజా ప్రతినిధులు



నేటి శుభోదయ వికారాబాద్ 22 జనవరి : వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారిని వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో దారూర్ మండలం గడ్డ మీద గంగారం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మి అంజయ్య, ఉప సర్పంచ్ గొల్ల మల్లేశం, మాజీ సర్పంచులు అమర్నాథ్, చంద్రప్పలతో పాటు వార్డు సభ్యులు, గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి అంశాలు, స్థానిక సమస్యలు, రాబోయే రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. గ్రామ ప్రజల ఆకాంక్షలు, సమస్యలను డాక్టర్ మెతుకు ఆనంద్ గారి దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దారూర్ మండలానికి చెందిన బీఆర?స్ పార్టీ నాయకులు కూడా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

### రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్లు, ఎంపిడివోలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తహశీల్దార్లు, ఎంపిడివోలతో రెవెన్యూ సమస్యలు,



గ్రామాల పారిశుద్ధ్యంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అధికారులు ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఉదయాన్నే అధికారులు క్షేత్ర సందర్శనలు చేయాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులు 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగునీటి సరఫరాకు కేటాయించాలన్నారు. అన్ని గ్రామాల్లోని ట్రాక్టర్ లు పనిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్లను ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు. స్లాట్ల పెండింగ్ ఉండరాదని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పిదప 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని యెడల, అట్టి వాటిని రద్దు చేసి, ఎమ్మెల్యే ల దగ్గర తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఇట్టి రద్దు విషయంలో మరీ నిరుపేదలు ఉండి, ఆర్థికంగా కట్టుకోలేని వారున్నచో స్వయం సహాయక సంఘాల నుండి రుణం ఇప్పించే విధంగా సహకరించి, వారికి తోడ్పాటు అందించాలన్నారు. భూభారతి పోర్టల్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ అవ్వాలని, లాగిన్ కాకుండా స్లాట్ లను క్యాన్సిల్ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. బుక్ అయిన స్లాట్లన్నీ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. భూ భారతి లో 60 రోజులకు పైబడి దరఖాస్తులు పెండింగులో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులు ఆన్లైన్లో అప్ డెట్ వెంట వెంటనే చేయాలన్నారు. తహశీల్దార్లు వారి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర ఆవశ్యకత లపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సమస్యలుంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. 22ఏ భూముల విషయంలో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జిల్లాలో 300 మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో 5 పెద్ద సర్వే నెంబర్లను తీసుకొని సర్వే ప్రక్రియ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పిఓటి, అసైన్డ్, సీలింగ్, పోరంబోకు తదితర ఎంత విస్తీర్ణంలో ఉన్నది లెక్క తేల్చాలన్నారు. జిల్లాలో ప్రతి మండలం నుండి 3 గ్రామాల చొప్పున 70 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ త్వరితగతిన చేయాలన్నారు. చింతకాని లో నర్సింగ్ కళాశాల, మధిర లో ఐటి హబ్ కు స్థల కేటాయింపు వెంటనే చేయాలన్నారు. ల్యాండ్ పార్సిల్ లను గుర్తించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం, నిర్లిప్తత ను సహించేది లేదని, ప్రాధాన్యత అంశాలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, అంశాల పరిష్కారం పై అధికారుల పనితీరును అంచనా వేయనున్నట్లు, పనితీరులో వెనుకబడ్డ వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి (జనవరి 23) ఖమ్మంలో పి డి యస్ యూ రాష్ట్ర 23వ మహాసభలు ప్రారంభం

### కాంపాటి పృథ్వీ పి డి యస్ యు రాష్ట్ర అధ్యక్షులు

### ఎస్ అనిల్ పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




ఖమ్మం, నేటి శుభోదయ ::: పి డి యస్ యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఖమ్మం పట్టణంలో జనవరి 23, 24,25 తేదీలలో జరగబోతున్నాయని సభల విజయవంతం కై విద్యార్థులు తరలిరావాలని పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి యస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి డి యస్ యు ఐదు దశాబ్దాలుగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఎందరికో విప్లవ చైతన్యాన్ని అందించిందని, హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీ సమస్యల దాకా హై స్కూల్ నుంచి వృత్తి విద్యా కళాశాలల దాకా ఎన్నో పోరాటాలు చేసి విద్యార్థులకు బాసటగా నిలిచిందని అన్నారు. అవినీతి అక్రమాలను నిలదీసి ప్రభుత్వాలను నిగ్గదీసిందని అన్నారు. విద్యారంగానికి శాస్త్రీయ విజ్ఞాన,వెలుగులు అందించాలని విద్యార్థులు సమాజంతో అనుసంధానంగా జీవించాలనే లక్ష్యంతో పి డి యస్ యూ పని చేసిందని అన్నారు. ఎన్నో త్యాగాలకు చిరునామాగా నిలిచిన పి డి యస్ యూ సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో 2026 జనవరి 23 24,25తేదీలలో జరుపుకోబోతుందని ఈ సభలు ఒక చారిత్రక నేపథ్యంతో జరుగుతున్నాయని విద్యార్థులు,ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఈ సభలను విజయవంతం చేయాలని వారు కోరారు. మూడు రోజులపాటు జరిగే ఈ సభలు మొదటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ నుండి మయూరి సెంటర్ వరకు విద్యార్థి ప్రదర్శన అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రం (జార్జిరెడ్డి నగర్) లో బహిరంగ సభ ఉంటుందని ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రజా కవి జయరాజు పాల్గొని ప్రసంగిస్తారని,రెండవ రోజు ప్రారంభమయ్యే ప్రతినిధుల సభలో ప్రారంభ ఉపన్యాసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ తొలి పలుకులు ప్రముఖ విద్యావేత్త ఐ వి రమణ రావు, వక్తలు టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘం అధ్యక్షులు వి.మనోహర్ రాజు ప్రసంగిస్తారని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఫాసిజం-ప్రతిఘటన- విద్యార్థుల కర్తవ్యాం అనే అంశంపై రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ప్రసంగిస్తారని, కల్చరల్ ప్రోగ్రాం ప్రారంభికులు గుమ్మడి నరసయ్య సినీ దర్శకులు పరమేష్, స్వచ్ఛమైన పల్లె ప్రేమ కథ చిత్రం రాజు వెడ్స్ రాంబాయి సినిమా దర్శకులు కాంపాటి సాయిలు పాల్గొంటారని తెలిపారు. మూడవరోజు విద్యారంగం సంక్షోభం అనే అంశంపై వైస్ ప్రిన్సిపాల్ ఆర్ట్స్ కళాశాల ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల కర్తవ్యం పి డి యస్ యూ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ పాల్గొని బోధిస్తారని తెలిపారు. పత్రికా విలేకరుల సమావేశంలో పి డి యస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి. లక్ష్మణ్, వి వెంకటేష్, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, డి శ్రీమంత్, సాదిక్,హరీష్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు,అగరవర్ణాల చేతిలో నలిగిపోతున్న మైనార్టీలు : మొహమ్మద్ సలాం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రస్తుతం దేశ రాష్ట్ర రాజకీయ పరిస్థితిలో ముస్లిం మైనార్టీలను ఒక పథకం ప్రకారంగా అణిచి వేస్తున్నరని సిపిఐ జిల్లా నాయకులు, ఇన్సాఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. గురువారం ముఖ్యుల సమావేశంలో సలాం మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల ప్రయోగాలతో మైనార్టీలను వేధిస్తూ భయభ్రంతులు చేస్తూ ఇష్టం వచ్చిన చట్టాలు తీసుకోస్తు మైనార్టీల పై రుద్దుతూ చివరికి దాడులుతో చంపుతున్నారని మస్జీద్ లను ఒక పథకం ప్రకారంగా కూల్చివేస్తున్నారని తెలిపారు. అనేక రాష్ట్రాలలో తప్పుడు కేసులతో జైలు లో పెడుతున్నారని సలాం తీవ్రంగా విమర్శించారు. మన రాష్ట్రం లో ఏ ప్రభుత్వం వచ్చిన ఏ పథకం కూడా మైనారిటీలకు అంద లేదని, రిజర్వేషన్ అమలు కాలేదని ఉపాధి అవకాశాలు లెవ్వని కేవలం మాటల గార్వీడితో పక్కదోవ పట్టిస్తున్నారని కేవలం పార్టీ జెండాలను అడ్డం పెట్టుకొని జనం లెక్క చెయ్యకపోయిన మేమే నాయకులం అంటూ మైనార్టీలను అడ్డం పెట్టుకొని పెత్తనాలు సాగిస్తున్నారని తెలిపారు. ఇప్పుడుకైనా మైనార్టీలు, ఎస్ టి, ఎస్ సి, బిసి లు కళ్ళు తెరవాల్సిన అవసరం ఉందని జెండాలను అడ్డం పెట్టుకొని వాళ్ళ ఏ జెండా ను అమలు చేస్తూ మనకు గోతులలో పడేస్తున్నారని దీనికి అందరు గమనించి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్ కే సైదా, నాయకులు ఎండీ రెహమాన్, జలా నర్సింహారావు, నిజాంపేట్ యాఖుబ్, ఎస్ కే చానా, ఎన్ విజయ్ కుమార్, డాక్టర్ ఖాసీం పాషా, ఎండీ మజీద్, ఎస్ కే కరీం తదితరులు పాల్గున్నారు.

## హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయకు మధురపూడి విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయకు మధురపూడి విమానాశ్రయంలో గురువారం రాత్రి జిల్లాకు చెందిన అధికారులు, బిజెపి సీనియర్ నేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. గవర్నర్ దత్తాత్రేయ అనపర్తి నియోజకవర్గం లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం ప్రత్యేకంగా విచ్చేశారు. కాగా తన కార్యక్రమాన్ని ముగించుకొని గురువారం సాయంత్రం మధురపూడి విమానాశ్రయానికి ప్రత్యేక కాన్వయలో విచ్చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, బిజెపి కోరుకొండ మండల అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్, ఓ బి సీ విభాగం జిల్లా కార్యదర్శి తగరంపూడి గణపతి, మండల నాయకులు ఇల్లపు శివప్రసాద్, తదితరు లు గవర్నర్ దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొద్దిసేపు విఐపి లాంజ్ లో కొన్ని విషయాలు చర్చించారు. అనంతరం ఇండిగో విమానంలో ఆయన బయలుదేరి వెళ్లారు.



## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### పెట్రోల్ పంప్ ఓనర్లు, డీలర్లు, సేల్స్ అధికారులు, పంప్ ఆపరేటర్లకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఓనర్లు, డీలర్లు, సేల్స్ అధికారులు, పంప్ ఆపరేటర్లకు గురువారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఇటీవల కాలంలో హర్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హర్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు. మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎం. అండ్ హెచ? డాక్టర్ వేణు మాధవ్, వైద్యాధికారులు డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ చందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను వేగంగా పూర్తి చేస్తున్న

### సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 23,24,25, తేదీలలో జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా 25వ తేదీన తేరు (రథం) లాగే కార్యక్రమం ఉంటుంది. రథం లాగే సమయంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న కరెంటు స్తంభం తొలగించి మరో చోట కొత్త స్తంభం వేయించిన గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు గ్రామ సర్పంచ్ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి స్తంభం తొలగించి పనులు ప్రారంభించినందుకు గాను గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల కష్టాలను తీర్చడానికి చురుకుగా పనిచేసే మీ ప్రజల మనిషి గా , గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, విద్య, రోడ్లు, ఆరోగ్య సదుపాయాలు, వ్యవసాయం, సామాజిక సమస్యలు వంటి వాటిపై దృష్టి పెట్టి, గ్రామసభలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలను అమలు చేసి, స్థానిక సమస్యలకు పరిష్కారాలు కనుగొని గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# చిగుళ్ల పల్లి గ్రౌండ్ లోఅతిరుద్ర మహా యజ్ఞం

నేటి శుభోదయ వికారాబాద్ 22 జనవరి : వికారాబాద్ పట్టణ ఆధ్యాత్మిక చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఆధ్యాత్మిక సేవా మండలి గంగవరం ఆధ్వర్యంలో, శ్రీ బాల మార్తాండ మహారాజ్ గారి దివ్య పర్యవేక్షణలో "అతిరుద్ర మహా యజ్ఞ సప్తాహ మహోత్సవం శత చండి రాజశ్యామల యాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

### ఏడు రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుకలు

జనవరి 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు స్థానిక చిగుళ్లపల్లి గ్రౌండ్?లో ఈ మహా యజ్ఞాలు జరగనున్నాయి. లోక కళ్యాణం, సమాజ శాంతి దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పిస్తూ ఈ క్రతువును నిర్వహిస్తున్నారు. పరమశివుని అనుగ్రహం కోసం అత్యంత శక్తివంతమైన రుద్ర పారాయణలు, హోమాలు నిర్వహించబడతాయి. అమ్మవారి ఆశీస్సుల కోసం వందలాది మంది రుత్విక్కులచే చండీ సప్తశతి పారాయణలు జరుగుతాయి.ఈ మహా యజ్ఞం యొక్క ప్రత్యేకత ఏమిటంటే, దీనిని ఎటువంటి రాజకీయ పార్టీల రంగు లేకుండా, కులమతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో నిర్వహిస్తున్నారు. భక్తి భావం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు.ఏడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక సప్తాహంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆ దైవ ఆశీస్సులు పొందాలని ఆధ్యాత్మిక సేవా మండలి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# జాతీయ రహదారుల నిర్మాణం విస్తరణ పనులకు వేగవంతంగా భూసేకరణ

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 22 నేటి శుభోదయ: జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.గురువారం తన ఛాంబర్ లో భూసేకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు.జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను చర్చించారు.భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం,ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు,మార్కెట్ రేటు,భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.



జాతీయ రహదారుల నిర్మాణాలు,విస్తరణ పనుల భూసేకరణ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి,జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు.ఆర్మూర్ - మంచిర్యాల,మద్నూర్ - రుద్రూర్ - బోధన్ మార్గాల పనుల ప్రగతిని సమీక్షించారు.ఈ సమావేశంలో బోధన్,ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్,జాతీయ రహదారుల సంస్థ అధికారులు,ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 22 నేటి శుభోదయ: జిల్లా కేంద్రంలోని గంగాస్థాన్ లో కొనసాగుతున్న నిజామాబాద్ నార్త్ మండల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు.డార్మెటరీ,స్టోర్ రూమ్,కిచెన్,తరగతి గదులను పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులను సందర్శించి ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి,విద్యార్థినుల సామర్థ్యాన్ని అంచనా వేశారు.కలెక్టర్ తానే స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారి,తెలుగు, ఆంగ్లం,హిందీ సబ్జెక్టులలో పలు అంశాలను బోర్డుపై రాసి బాలికలకు బోధించారు.తన వెంట తెచ్చిన చాక్లెట్లు,బిస్కట్లను విద్యార్థినులకు అందించారు.భోజన విరామ సమయంలో పలువురు బాలికలు చెస్ ఆడుతుండడాన్ని



గమనించిన కలెక్టర్,తాను కూడా వారితో కలిసి నేలపై కూర్చుండి ఎంతో ఆసక్తితో చదరంగం ఆడారు. బాలికలను ఆప్యాయంగా పలకరిస్తూ,ఇష్టపడి చదువుకోవాలని వారిలో స్ఫూర్తిని పెంపొందింపజేశారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ తదితరులు ఉన్నారు.

# పులిచెర్ల జడ్పీహైస్కూల్ ను తనిఖీ చేసిన ఎంఈఓ పోకల తాతయ్య





చిత్తూరు, జనవరి 22,(నేటి శుభోదయ) :పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఎంఈఓ పోకల తాతయ్య తనిఖీ చేశారు పాఠశాలలో. పాఠశాల ప్రాంగణం, విద్యార్థుల మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం తయారీ, నిర్వహణ, పదవ తరగతి విద్యార్థుల పరీక్షల ప్రణాళిక పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పాఠశాల నిర్వహణపై ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓ వెంట హెచ్?ం లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# గ్రామీణ ప్రయాణికుల కోసం మెరుగైన రవాణా

## బస్సు సర్వీస్ ప్రారంభం




కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామం నుండి హైదరాబాద్ నగరంలో కోటి ఉమెన్స్ కాలేజ్ వరకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్, ఫలక్ నమా డిపో మేనేజర్ రమేష్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పట్లూరి మహేశ్వర్ కలిసి ప్రారంభించారు.సర్పంచ్ హైమావతి జగదీశ్వర్ మాట్లాడుతూ, బస్సు రావిచెడ్, కడ్తాల్, కందుకూర్ మార్గాల ద్వారా నడుస్తుందని, గ్రామవాసులు, రైతులు, విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.నూతన బస్సు సౌకర్యాన్ని అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు డిపో అధికారులకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రావిచేడ్ సర్పంచ్ గోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, యువకులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

## ఫిబ్రవరి చివరి నాటికి ఫ్యాక్స్ ద్వారా విద్యుత్ ప్రారంభించాలి

## మార్చి వరకు పిహెచ్సి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

## జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష

మంథని, జనవరి - 22, నేటిశుభోదయ: పెద్దపల్లి జిల్లాలో సహకార సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని, ఫిబ్రవరి నెలాఖరు లోగా గ్రిడ్ కు అనుసంధానం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గురువారం మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం కన్నాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగారం గ్రామంలో ఎంపిపిఎస్, పీ.హెచ్.సి



సబ్ సెంటర్ , గుంజపడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీ.హెచ్.సి భవనం, జడ్పీహెచ?స్, 1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ నిర్మాణం, మంథని లోని ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ పనులు, జడ్పీహెచ?స్ బాలికలు, బుట్టుపల్లి లోని ఆర్ అండ్ ఆర్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ, గేట్ ఏర్పాటు, మైనర్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నాగారం గ్రామం లోని పాఠశాలలో మంజూరు చేసిన పనులు, సబ్ సెంటర్ నిర్మాణ పనులు నెల రోజుల్లో లోగా పూర్తి చేయాలని అన్నారు. గుంజపడుగు జడ్పీహెచ?స్ లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అవసరమైన పరికరాల బిగింపు పూర్తి చేసి మార్చి నాటికీ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు. గుంజపడుగు లో ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసే సోలార్



ప్లాంట్ పనులు పూర్తి చేసి ఫిబ్రవరి చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు, సమాంతరంగా విద్యుత్ రవాణా కోసం ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణ పనులు కూడా రెండు రోజుల్లో మొదలు పెట్టాలని, దీనికి డిస్కం అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. రెడ్కో, విద్యుత్ శాఖలను మంచి సమన్వయం చేస్తున్నారని డీసీఓ ను అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సహకార రంగంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టులు పెద్దపల్లి జిల్లాలో చేపట్టడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని, అందుకు సంబంధిత అధికారులు సంకల్ప సిద్ధితో కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా గోదాముల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. బిట్టు పల్లి ఆర్డఆర్ కాలనీ లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని అన్నారు. ఆర్ డఆర్ కాలనీ లో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీఓ శ్రీమాల, రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్, కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, ఎంపిడిఓ శ్రీజ, తహశీల్దార్ అరీఫోద్దిన్, ఏడీఈ వెంకటనారాయణ, రెడ్కో డిఓ మునీందర్, ఏడీఓ లక్ష్మీకాంత్, గ్రీన్ సెక్యూర్ రమాకాంత్ , ఏఈ పి.ఆర్. అనుదీప్, విక్రమ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

## కేజీబీవీ,మోడల్ స్కూల్స్ నిర్వాహకులకు కలెక్టర్ హితవు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 22 నేటి శుభోదయ: కస్తూర్బా గాంధీ విద్యాలయాలు,మోడల్ స్కూల్స్ లో చదువుకుంటున్న ప్రతి బాలికను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతూ, వారి బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేయాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి నిర్వాహకులకు హితవు పలికారు. విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం,క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్ళను సాధికారతతో దీటుగా ఎదుర్కోవడం,బాలికల్లో మానసిక స్థైర్యం పెంపొందించడం,నాయకత్వ లక్షణాలను కలిగి ఉండడం తదితర అంశాలపై కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు,మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు,వార్డెన్లకు విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కపిల హోటల్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఇలా




త్రిపాఠి గురువారం సందర్శించారు.ఈ నెల 19 నుండి 23 వరకు ఐదు రోజుల పాటు ఆయా అంశాలలో అందిస్తున్న శిక్షణ గురించి విద్యా శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు.క్షేత్రస్థాయిలో కేజీబీవీ బాలికలకు ఎదురైన పలు సున్నితమైన సమస్యలను పరిష్కరిస్తూ,వారిని మానసికంగా కుంగుబాటుకు గురి కాకుండా తీసుకున్న చర్యల గురించి ఈ సందర్భంగా పలువురు స్పెషల్ ఆఫీసర్లుఆయా ఉదంతాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేజీబీవీలు,మోడల్ స్కూళ్ళు బాలికల సామాజిక, మానసిక వృద్ధికి వికాస కేంద్రాలుగా దోహదపడాలని, కేవలం చదువులోనే కాకుండా అన్ని అంశాలలో విద్యార్థినులను ప్రతి భావంతులుగా తయారు చేయాలని నిర్వాహకులకు ఉద్బోధించారు. బాలికలు అనేక సమస్యలతో సతమతం అవుతారని,వారి పట్ల ఆప్యాయతను చూపితే తమ ఇబ్బందులను నిర్భయంగా చెప్పుకుంటారని,తద్వారావాటిని పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. విద్యార్థినుల మానసిక స్థితి,ప్రవర్తనను గమనిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. బాలికలపై లైంగికపరమైన దాడులకు సంబంధించిన కేసులలో ఎక్కువగా దగ్గరి సంబంధీకులే అఘాయిత్యాలకు ఒడిగడుతున్నందున, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి ప్రతి బాలికకు పరిపూర్ణమైన అవగాహన కల్పించాలన్నారు.సానుకూల దృక్పథంతో వారు ముందుకు సాగేలా విద్యార్థి దశ నుండి వారి ఆలోచనలను తీర్చిదిద్దుకునేలా కృషి చేయాలన్నారు.నేటి సమాజంలో బాలురు, బాలికలు అనే అంతరం చూపకుండా నైతికత,సత్ప్రవర్తన విషయంలో అమ్మాయిల తరహాలోనే అబ్బాయిలకు కూడా తల్లిదండ్రులు సమాన స్థాయిలో ఆంక్షలు అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.కేజీబీవీలు,మోడల్ స్కూళ్ళలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ చూపుతానని, ఎలాంటి వసతులు కావాల్సి ఉన్నా తన దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు.శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలు కేజీబీవీ,మోడల్ స్కూళ్ళ నిర్వహణను మెరుగుపరుస్తూ,బాలికల అభ్యున్నతికి దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్,నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జీసీడీఓలు భాగ్యలక్ష్మి,సుకన్య, విజయలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు,మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు,వార్డెన్లు పాల్గొన్నారు.

# నిర్దవెల్లిలో సీఎం కప్ సందడి - యువతలో క్రీడాస్ఫూర్తి వెల్లువ

## యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకే సీఎం కప్ నిర్వహణ

## సర్పంచ్ భాస్కర్ గౌడ్



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి, యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ తెలిపారు. కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో క్రీడలపై అవగాహన పెరిగితే యువత శారీరకంగా, మానసికంగా బలపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, రాష్ట్ర మరియు జాతీయ



స్థాయిలో రాణించే క్రీడాకారులను తయారు చేయడమే సీఎం కప్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కర్ణాకర్ గౌడ్, శారీరక శిక్షణ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, రవికుమార్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు సిలువేరు చంద్రయ్య, రమేష్, చందు, మంజుల జగదీష్, దిద్దెల జంగయ్య, మూవీస్ ఖాన్, ముత్యాలు, శివకుమార్ తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

# భూమయ్య పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్



మంథని / రామగిరి, జనవరి-22 నేటి శుభోదయ: మంథని డివిజన్ రామగిరి మండలం లోని రత్నాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగూరీ రమేష్ తండ్రి అంగూరీ భూమయ్య మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మల వెంకటేష్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోశం , మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండు అంజన్న , మండల యువజన కాంగ్రెస్ నాయకులు బోగే ప్రకాశ్ , తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ బీజేపీ ఎన్నికల ఇంచార్జిగా అందే శ్రీరాములు యాదవ్

## జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి




నేటిశుభోదయ: తలకొండపల్లి: రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కల్వకుర్తి మున్సిపాలిటీ బిజెపి ఎన్నికల ప్రభాదిరిగా(ఇంచార్జిగా) మహేశ్వరం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నియామకం చేసింది.ఎన్నికల ఇంచార్జిగా నియమింపబడిన తర్వాత మొదటిసారి కల్వకుర్తికీ విచ్చేసిన సందర్భంగా నాయకులు కార్యకర్తలతో బీజేపీ కార్యాలయంలో జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిగుళ్లపల్లి గ్రౌండ్ లోఅతిరుద్ర మహా యజ్ఞం



నేటి శుభోదయ వికారాబాద్ 22 జనవరి : వికారాబాద్ పట్టణ ఆధ్యాత్మిక చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఆధ్యాత్మిక సేవా మండలి గంగవరం ఆధ్వర్యంలో, శ్రీ బాల మార్తాండ మహారాజ్ గారి దివ్య పర్యవేక్షణలో "అతిరుద్ర మహా యజ్ఞ సప్తాహ మహోత్సవం శత చండి రాజశ్యామల యాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఏడు రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుకలు జనవరి 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు స్థానిక చిగుళ్లపల్లి గ్రౌండ్?లో ఈ మహా యజ్ఞాలు జరగనున్నాయి. లోక కళ్యాణం, సమాజ శాంతి దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పిస్తూ ఈ క్రతువును నిర్వహిస్తున్నారు. పరమశివుని అనుగ్రహం కోసం అత్యంత శక్తివంతమైన రుద్ర పారాయణలు, హోమాలు నిర్వహించబడతాయి. అమ్మవారి ఆశీస్సుల కోసం వందలాది మంది రుత్విక్కులచే చండీ సప్తశతి పారాయణలు జరుగుతాయి.ఈ మహా యజ్ఞం యొక్క ప్రత్యేకత ఏమిటంటే, దీనిని ఎటువంటి రాజకీయ పార్టీల రంగు లేకుండా, కులమతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో నిర్వహిస్తున్నారు. భక్తి భావం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు.ఏడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక సప్తాహంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆ దైవ ఆశీస్సులు పొందాలని ఆధ్యాత్మిక సేవా మండలి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ప్రభుత్వ ఆసుపత్రి లో 108 అంబులెన్స్ సేవలపై అధికారుల తనిఖీ



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 108 అంబులెన్స్ సేవల పనితీరును మెరుగుపరచే ఉద్దేశంతో ఈఎంఈ జిల్లా మేనేజర్? రాజబాబు తక్షణ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్?లలో ఉన్న వైద్య పరికరాలు, అత్యవసర మందులు, నిర్వహణ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందేలా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎలాంటి ఎమర్జెన్సీ పరిస్థితుల్లోనైనా ప్రజలు ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రాణరక్షణే లక్ష్యంగా సేవలు అందించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఎంటి బి సురేష్,పిలోట్ రామకృష్ణ పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో చదివితే విజయ తీరాలకు చేరుకోవచ్చు

### - మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమారి.



బాపట్ల నేటి శుభోదయ జనవరి 22 : నేటి తరం విద్యార్థులు చక్కటి క్రమశిక్షణ కలిగి చిత్తశుద్ధితో చదివితే విజయ తీరాలకు చేరుకోవడం సుసాధ్యం అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి అన్నారు. కర్లపాలెం మండలం యాజలి జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటుచేసిన "ఈ తరంలో మేము ప్రత్యేకం" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ చే రూపొందించబడి, భారత ప్రభుత్వ కాపీరైట్స్ డిపార్ట్మెంట్ నుండి ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పేటెంట్ ను పొందిన ప్రతిజ్ఞ ప్రతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రుల సహకారాన్ని శ్రమను గుర్తించి, గురువుల పట్ల భక్తి భావనతో సూచనలను సలహాలను స్వీకరించి ఒక ప్రణాళికాబద్ధం గా చదివితే స్ఫూర్తిదాయకమైన పౌరులుగా ఎదుగుతారని విద్యార్థులకు సూచించారు. పూర్వ విద్యార్థి సంఘం ద్వారా విద్యార్థులకు కావలసిన సౌకర్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న విధానాన్ని అభినందించారు. పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు పేరాల రమేష్ మాట్లాడుతూ యాజలి ప్రాంతా విద్యార్థుల అభ్యున్నతికి ఎలాంటి సహకారమైన అందించడానికి పూరి విద్యార్థి సంఘం ముందుంటుందని ఈ సౌకర్యాల్ని ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతంగా స్థిరపడాలని , ప్రధానోపాధ్యాయురాలి సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి.సుగుణమణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాపట్లలో రోడ్డు భద్రతపై అవగాహన వాహనదారులు నిబంధనలు పాటించాలి

### జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామయ్య రెడ్డి మరియు బ్రేక్ ఇన్స్పెక్టర్ రంగారావు




బాపట్ల నేటి శుభోదయ జనవరి 22: బాపట్ల రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు మరింత అవగాహన పెంచుకోవాలని బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామయ్య రెడ్డి సూచించారు. రహదారి భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయం సమీపంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, కార్లు నడిపే వారు సీట్?బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతుందని, అలాగే అధిక వేగంతో ప్రయాణించడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ స్వయంగా జాగ్రత్తలు తీసుకుంటేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల పరిశీలకుడు ఎంవీఐ రంగారావు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల మండలం లోని ఎనిమిది స్వర్ణ గ్రామ కార్యాలయములకు నూతన ప్రింటర్లు ను గురువారం యంపిడివో బి.బాబురావు పంపిణీ చేశారు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 22 : గతంలో ఇచ్చిన ప్రింటర్లు పాడై పని చేయకపోవడం తో వాటి స్థానంలో రాష్ట్ర స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు శాఖ ప్రింటర్లను సరఫరా చేయగా వాటిని అప్పికట్ల,అడవి-1, గుడిపూడి, ఈతేరు, బేతపూడి, వెదుళ్ళపల్లి, మూలపాలెం,నరసాయపాలెం స్వర్ణ గ్రామ కార్యాలయాలకు పంపిణీ చేశారు. త్వరలో మరికొన్ని స్వర్ణ గ్రామ కార్యాలయాలకు నూతన కంప్యూటర్లు కూడా వస్తాయని సాంకేతిక పరిజ్ఞానం తో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బంది కి యంపిడివో సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు,డిప్యూటీ ఎంపిడివో జి.రామకృష్ణ, పరిపాలన అధికారి చక్రధరరావు పాల్గొన్నారు.

## చికిత్స కోసం 2 లక్షల 60 వేల ఎల్ఓసీ అందజేత



### 2లక్షల 60 వేల ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని / రామగిరి, జనవరి-22, నేటిశుభోదయ: మంథని నియోజకవర్గం రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన రొడ్డ శంకర్ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి 2,60,000 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఎల్ ఓ సి అందచేయడం జరిగింది. చికిత్స కోసం రెండు లక్షల 60 వేల ఎల్ ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## స్వయం ఉపాధితోనే యువత భవిష్యత్

### - సర్పంచ్ ఎదిరె నాగేశ్వర్

### గ్రామీణ యువత వ్యాపార దిశగా అడుగులు



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా రాణించాలని బోదునంపల్లి గ్రామ సర్పంచ్ ఎదిరె నాగేశ్వర్ సూచించారు. కేశంపేట మండల కేంద్రంలో బోదునంపల్లి గ్రామానికి చెందిన యువకుడు మహేష్ స్థాపించిన శ్రీ శివ సాయి కార్ ఎలక్ట్రికల్ వర్క్ షాప్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్పంచ్ నాగేశ్వర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత తమలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వ్యాపార రంగంలో అడుగుపెడితే స్వయం ఉపాధితో పాటు ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించగలరని అన్నారు. ఇలాంటి ప్రయత్నాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీస కరుణాకర్ రెడ్డి, వై. గిరి యాదవ్, వై. శ్రీనివాస్ యాదవ్, విజయా రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, నరసింహ, శ్రీను, ఐలయ్య, మహేష్, మల్లేష్, యాదయ్య, శివకుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 'స్త్రీ మూర్తికి పాదాభివందనం' కార్యక్రమం లో- ఎమ్మెల్యే చిర్రి

### మహిళల సమస్యలు నేరుగా వినడానికే ఈ కార్యక్రమం - ఎమ్మెల్యే.

### మహిళలకు ఏ సమస్య వచ్చిన 'ఒక అన్నగా' ఒక తమ్ముడు గా' నేను ఉంటా - ఎమ్మెల్యే.

జీలుగుమిల్లి: (నేటి శుభోదయ): పోలవరం నియోజకవర్గం లోని మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, కుటుంబ సంబంధిత



సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటికి సమగ్ర పరిష్కారాలు అందించాలనే సంకల్పంతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం బర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'స్త్రీ మూర్తికి పాదాభివందనం' అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన మహిళలు తమ సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే కు తెలియజేశారు. కార్యక్రమం ప్రారంభంలో



మహిళల పట్ల గౌరవ సూచకంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్త్రీ మూర్తికి పాదాభివందనం చేసి, మహిళల సేవకు తన కట్టుబాటును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మహిళలతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి, గ్రామ స్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఉపాధి అవకాశాలు, పిల్లల విద్య, ఆరోగ్య సేవలు, కుటుంబ సమస్యలు, భద్రత వంటి అంశాలపై మహిళలు తమ ఆవేదనను ఎమ్మెల్యేకు వివరించారు. మహిళలు తెలియజేసిన ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



కొన్ని సమస్యలపై వెంటనే పరిష్కార మార్గాలు సూచించగా, మరికొన్ని సమస్యలకు నిర్దిష్ట గడువులో పరిష్కారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఉపాధి పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. మహిళల అభివృద్ధికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉంచుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రత్యేకంగా గ్రామస్థాయిలో మహిళలను తీవ్ర ఇబ్బంది పెడుతున్న గుడుంబా అమ్మకాలు, అసాంఘిక కార్యకలాపాలు, కుటుంబ హింస వంటి సమస్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "మహిళలు సమాజానికి పునాది అని, మహిళల అభివృద్ధి లేకుండా గ్రామాల అభివృద్ధి సాధ్యం కాదని, అన్నగా, తమ్ముడిగా, కొడుకుగా మహిళల సమస్యలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి ప్రతి సమస్యకు న్యాయమైన పరిష్కారం అందించడమే నా లక్ష్యం" అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. 'స్త్రీ మూర్తికి పాదాభివందనం' కార్యక్రమం మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ప్రజా ప్రతినిధి నేరుగా సమస్యలు విని స్పందించే వేదికగా నిలిచి, విజయవంతంగా ముగిసింది.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకు పోతున్నాం

### మహిళ సంఘాలకు 30 కోట్ల రూపాయలు ఆదాయం

### 560 మంది మహిళలకు మేడారంలో దుకాణాలు ఏర్పాటు

### ఆర్టీసీకి నెలకు 400 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నాం

### రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



మంథని / భూపాలపల్లి, జనవరి-22, నేటిశుభోదయ: మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని కాంక్షించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ముందుకు పోతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ



ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉండాలంటే స్వతహాగా ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టగానే మహిళలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మండల సమాక్యలకు బస్సులు ఇస్తున్నామని అట్టి బస్సులు ఆర్టీసీ ద్వారా నెలకు ఒక బస్ కు 70 వేల రూపాయల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఐకెపి మహిళలకు ఇచ్చామని తెలిపారు. గత సంవత్సరం పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు. 560 మంది మహిళలకు మేడారంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై కట్టుకోలేని పేదలకు లక్ష రూపాయలు రుణం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ అవుట్లెట్లు మంజూరు చేసామన్నారు. మహిళలు ఉన్న స్థాయికి ఎదగాలని మహిళా సంఘాలు బాధ్యత తనకు అప్పగించారని తెలిపారు. పేదరికం తగ్గాలని ప్రభుత్వ పథకాలు వల్ల ప్రయోజనం చేకూరాలని ఆమె తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఏదైనా ప్రమాదం వల్ల మరణిస్తే 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 410 మందికి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది మహిళలు మహిళ సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. రుణం తీసుకున్న సభ్యులు మరణిస్తే 2 లక్షలు రుణ బీమా ద్వారా మాఫీ చేస్తున్నామన్నారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని తెలిపిన మంత్రి మార్చి నెలాఖరు వరకు ప్రతి ఒక్క మహిళలకు చీర అందిస్తామన్నారు. 3500 కోట్లు గత ప్రభుత్వం పావల వడ్డీ ఎగ్గొట్టిందని కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మహిళల పేరుతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. సంఘాలను ఇబ్బంది పెట్టకుండా రుణాలు ఇప్పించాలని సోలార్ పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు వంటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 63 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రధాన లక్ష్యంతో మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్తు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మన నియోజకవర్గంలో విఓ సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విఓ సంఘాలకు 10 ఎకరాలు భూమిక ఇస్తే అందులో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్టీసీకి నెలకి 400 కోట్ల రూపాయలు చెల్లిస్తూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నూతన రేషన్ కార్డులు మంజూరుతో పాటు పాత కార్డులో మార్పులు చేర్పులు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కేజీల బియ్యం ఇస్తున్నామన్నారు భూపాలపల్లి. మున్సిపాలిటీలో నూతన రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా 14 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికి పేదలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నమన్నారు. 200 లోపు ఉచిత విద్యుత్ తీస్తున్నామన్నారు. 21,000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి డివిజన్ కి 20 చొప్పున 600 ఇండ్లు మంజూరు చేసామన్నారు. నియోజకవర్గంలో 3500 మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 12 కోట్లతో ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేశామన్నారు. 203 వైద్య, ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేశామన్నారు. 14 కోట్లతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. 165 రకాల వైద్య పరీక్షలు





చేస్తున్నట్లు తెలిపారు. ఏటీసీ, నర్సింగ్ కళాశాలను నిర్మించినట్లు తెలిపారు. 5.50 కోట్లతో మహిళా సంఘ భవనం, 5.50 కోట్లతో వృత్తి శిక్షణ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. 200 కోట్ల రూపాయలు రహదారుల అభివృద్ధికి సీతక్క మంజూరు చేశారని ఈ సందర్భంగా అభినందించారు. కోటంచ అభివృద్ధికి 12 కోట్లు కేటాయించి యాదగిరిగుట్ట మాదిరిగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.... భూపాలపల్లి మున్సిపాలిటీలో 21326 మందికి ఇందిరమ్మ చీరలు పంపణి చేస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయ సంఘాల సభ్యులతో పాటు 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేసస్తున్నామన్నారు. వార్డులు వారిగా షెడ్యూల్ తయారుచేసి ప్రత్యేక అధికారులను నియమించి చీరల పంపిణీ చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమాలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. మహిళల అభివృద్ధికి కలెక్టరేట్ తో పాటు మండల కార్యాలయాలలో మహిళ క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఫిష్ మొబైల్ అవుట్లెట్స్ మంజూరు చేసినట్లు తెలిపారు. రెండు మెగా వాట్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్ లు మంజూరు చేసామన్నారు. 10 మండలాల్లో మహిళలకు ఆర్టీసీ బస్సులు మంజూరు చేసామని అన్నారు. కుట్టు మిషన్లు, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలలో అభివృద్ధితో పాటు విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహిళలకు 38 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. అంతకు ముందు మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో రామాలయం నుండి 5 ఇంక్లైన్ జంక్షన్ వరకు 2కోట్లతో నిర్మించనున్న సి.సి. రోడ్డు మరియు సైడు కాలువ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోన, మెప్మా పిడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు గడ్డపై కమల వికాసం తథ్యం

### కేంద్ర పథకాలతో సోకులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 22 నేటి శుభోదయ: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్లో కమలం వికసిస్తుందని ఇందూరు గడ్డపై కాషాయ జెండా రెపరెపలాడుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.గురువారం కార్పొరేషన్ పరిధిలోని 43,52,28,51, 14,15వ డివిజన్ లలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు.ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత భారతదేశం తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ప్రపంచం లోని అనేక దేశాల్లో యుద్ధ వాతావరణం నెలకొని ఆర్థికంగా



చతికిలబడిపోయాయని,ఆ దేశాల్లో జీవిస్తున్న ప్రజల ప్రాణాలకు రక్షణ కూడా లేకుండా పోయిందని అన్నారు.కానీ మోడీ నాయకత్వంలో ఉన్న భారతదేశం తిరుగులేని శక్తిగా విశ్వగురువుగ ఎదుగుతుందన్నారు.ప్రధాని మోదీ పాలనలో దేశభక్తి ఆధ్యాత్మిక చింతన సనాతన ధర్మం రోజురోజుకు పెరుగుతున్నాయని భారతీయులంతా బిజెపి వైపు ముగ్గు చూపుతున్నారని తెలిపారు.ఇటీవల జరిగిన మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సాధించిన తిరుగులేని విజయమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం,ఇంటింటికి మంచినీరు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,రేషన్ కార్డులు ఇలా ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని,కానీ అంతా తామే చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం వింతగా ఉందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్,టిఆర?స్ రెండూ కూడా కుటుంబ పార్టీలేనని,నిజమైన ప్రజాస్వామ్యంతో నడిచే బిజెపి పార్టీ మాత్రమే సబ్ కా సాత్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ అనే నినాదాలతో పనిచేస్తుందని అన్నారు.గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించినప్పటికీ కేవలం రెండు,మూడు సీట్ల తేడాతో కార్పొరేషన్ సీటు కోల్పోయామని,అనైతిక హక్కులతో మేయర్ పీఠం దక్కించుకున్న ఎంఐఎం,టిఆర?స్ నగరానికి చేసిందేమీ లేదని గుర్తు చేశారు.ఈ ఎన్నికల్లో బిజెపి తిరుగులేని విజయం సాధించి మేయర్ పీఠం కైవసం చేసుకుంటుందని,నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ధన్పాల్ దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.

## ఏజన్సీ గిరిజనుల 'అభివృద్ధే కోసమే' నిరంతరం నా కృషి



జీలుగుమిల్లి : (నేటి శుభోదయ): ఏజన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, తాను ఎల్లప్పుడూ గిరిజనులకు అండగా ఉంటానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. గురువారం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని ఆయన క్యాంపు కార్యాలయంలో గిరిజన నాయకులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని, గిరిజనులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.



ఈ సమావేశం సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న అనేక సమస్యలను గిరిజన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో త్రాగునీటి కొరత, సరైన రహదారి సౌకర్యాలు, విద్యా సంస్థల కొరత, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం, ఉపాధి అవకాశాల లోపం, అటవీ హక్కులు, భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణ పథకాలు వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిచి, గిరిజనుల అభివృద్ధికి సంబంధించిన ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజనులు ధైర్యంగా తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ ముఖాముఖి సమావేశంలో గిరిజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు.

## అనారోగ్యంతో మూడు రోజుల కింద మృతి చెందిన వ్యక్తి

### అంత్యక్రియలు పూర్తిచేసిన యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి జనవరి 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని నారాయణస్వామి కాలనీలో మూడు రోజుల కిందట చనిపోయిన వ్యక్తికి అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది అని యాడికి



మే ఐ హెల్ప్ ఫౌండేషన్ బండారు బాలకృష్ణ తెలియజేశారు. వివరాల మేరకు యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో నివసిస్తున్న పల్లా నరసింహ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అతను సోమవారం సాయంత్రం చనిపోయిన అంత్యక్రియలు చేయడానికి ఆయిన వాళ్ళు ఎవరూ లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఎవరిని సంప్రదించాలో తెలియక సతమతమవుతుంటే యాడికి మే హెల్ప్



యు ఫౌండేషన్ సభ్యులు మృతుడి ఇంటి వద్దకు స్వచ్ఛందంగా వెళ్లి అంత్యక్రియలు మొత్తం తమ భుజస్కందాలపై వేసుకొని పూర్తి చేయడం జరిగింది. మృతుడు చనిపోయి రెండు రోజులు అవుతున్న అంత్యక్రియలు చేయడానికి అమౌంట్ లేక ఎవరిని అడగాలో తెలియక సోమవారం సాయంత్రం నుంచి మృతదేహాన్ని ఇంటిలోనే ఉంచుకొని ఇబ్బంది పడుతూ ఉంటే ఆపద్బాంధవుల వలే వచ్చి సహాయం చేసినందుకు యాడికి ఫౌండేషన్ సభ్యులకు నరసింహ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అంతిమ మా కార్యక్రమంలో నేను వచ్చి చేరుతానని చట్టా కుమార్ అనే వ్యక్తి ఈరోజే ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలలో భాగం కావడం జరిగిందని బండారు బాలకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, చందగాని ధ్రువ నారాయణ, చింతా నరసింహ,సాయివరపు నాగరాజు,బోయ అశోక్, టీ.లక్ష్మీ కాంతమ్మ,కుమార్ పాల్గొనడం జరిగింది..

## కన్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# స్టడీ మెటీరియల్ అందజేత

### సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్



మంథని రూరల్, జనవరి-22, నేటిశుభోదయ: మంథని మండలం కన్నాల ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేసిన గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ?ం హరిప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంతో తీర్చుకోని రాయలచెరువు రైల్వే గేటు

### తీవ్ర ఇబ్బందులు పడిన వాహనదారులు, ప్రయాణికులు



యాడికి జనవరి 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని రాయల చెరువు వద్ద ఉన్న రైల్వే గేటు గురువారం ప్రయాణికుల సహనానికి పెద్ద పరీక్షే పెట్టింది. సాంకేతిక లోపంతో రైల్వే గేటు ఓపెన్ కాకపోవడంతో సాయంత్రం ఐదు గంటల



సమయంలో దాదాపు గంటసేపు వాహనాలు నిలిచిపోవడం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు గమ్యానికి చేరుకోలేక తీవ్ర అవస్థలు పడ్డారు. ఇక్కడ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఎన్నో ఏళ్లుగా ప్రతిపాదనలు చేస్తున్న పేపర్ల వరకే పరిమితం అవుతుందని వాహనదారులు, ప్రయాణికులు తెలియజేశారు. మామూలుగానే రైలు గేటు వేసినప్పుడు దాదాపు ఒక్కొక్కసారి అరగంట సేపు కూడా పడుతోందని ఇలా సాంకేతిక లోపంతో గంటసేపు గేటు తెరుచుకోకపోవడంతో ప్రయాణికులు ఎటు వెళ్లలేక ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికైనా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించి ప్రయాణికుల కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలకు హాజరుకండి

### తెలుగుదేశం మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ



యాడికి జనవరి 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని , ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని తెలుగుదేశం మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఒక ప్రకటన తెలియజేశారు. ఉదయం 8.30 గంటలకు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకుని, అనంతరం తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి కూడా అందరూ హాజరుకావాలని దడియాల ఆదినారాయణ తెలియజేశారు.

## భక్తిశ్రద్ధల నడుమ ఆలయ బాధ్యతలు

## ఘనంగా ప్రమాణ స్వీకరించిన కుమ్మరి సత్యనారాయణ

### గ్రామ ఐక్యతకు ప్రతీకగా వెంకటేశ్వర స్వామి ఆలయం



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని పోమాల్?పల్లి--కొండారెడ్డిపల్లి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతనంగా నియమితులైన ఆలయ ఛైర్మెన్ కుమ్మరి సత్యనారాయణతో పాటు ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం నూతన ఛైర్మెన్?తో పాటు కమిటీ సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి భావంతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద్, ఉపసర్పంచ్ కర్నెకోట నరేష్, మాజీ సర్పంచ్ స్వాతి బాలేశ్వర్, యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ తదితరులు నూతన ఛైర్మెన్?ను శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.వక్తలు మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధి గ్రామ అభివృద్ధితో సమానమని పేర్కొంటూ, పారదర్శకతతో ఆలయ నిర్వహణ చేపట్టాలని సూచించారు.నూతన ఛైర్మెన్ కుమ్మరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, పండుగల నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ బద్ధంగా గోమాతకు అంత్యక్రియలు



టేక్మాల్ జనవరి 22 నేటి శు భోదయం: టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామంలో గురువారం గోమాతకు అంతక్రియాలు నిర్వహించారు. బొడ్మట్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రాస్వామి ఆలయం ఉంది భక్తుల కోరికలు నేరవేరితే కొడేలను ఆవులను వీరభద్రుని పేరిట ఆలయానికి విడిచిపెట్టి మొక్కులు చెల్లించుకోవటం ఇక్కడి వారి అనవాయితి ఆలయానికి విడిచిన ఆవుల్లో ఒకటి లేగా దూడకు జన్మనిచ్చింది. కాగా ఆ లేగ దూడ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆలయ కమిట ఛైర్మెన్ బస్వరాజు ఆధ్వర్యంలో భజన గీతాలు ఆలపించుకుంటు గ్రామంలోని వీధులగుండా వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు హిందూ సంప్రదాయంలో అంత్యక్రియలకు ఎంతో పవిత్రత ఉంది అనారోగ్యం, ఇతర కారణాల వల్ల ఎవరైనా మరణిస్తే వారిని సంప్రదాయ బద్దంగా అంత్యక్రియలు చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అంత్యక్రియలు నిర్వహిస్తారు. మనం గోమాతగా పూజించే లేగా దూడను కూడా సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలకు సాగనంపారు ఈ అంత్యక్రియల్లో భాగంగా వీరశైవలింగాయత్ సంఘం అధ్యక్షులు వినోద్ పాటిల్, గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గోపాల్, ఉప సర్పంచ్ మధవి నాగభూషణం. వార్డు మెంబర్లు శ్రీశైలం, లక్ష్మీ, రవిశంకర్. లింగ యూత్ సంఘం సభ్యులు ఈశ్వరప్ప, శ్రీశైలం, శివమాల దీక్ష వరులు రాజు, గణేష్, గ్రామస్తులు రాములు, సంగయ్యలతో పాటు తదితరులున్నారు.

## పంచాయతీలో సమస్యలు పరిష్కరించండి

### తెలుగుదేశం మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ



యాడికి జనవరి 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలో గురువారం పంచాయతీ అధికారి డిపిఓ నాగరాజు నాయుడు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల కన్వీనర్ డిపిఓ నాగరాజు నాయుడు ని కలిసి పంచాయతీని వేధిస్తున్న సమస్యలపై ఆయనకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో మేజర్ పంచాయతీ అయినా యాడికి పంచాయతీ ఆఫీసులో స్టాఫ్ మరియు పారిశుద్ధ కార్మికుల కొరత, మేస్త్రీ లేకపోవడం, జూనియర్ అసిస్టెంట్ లేకపోవడం వలన పంచాయతీలో ఏ పని జరగాలన్న ఇబ్బందిగా ఉందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ నాగరాజు నాయుడు మాట్లాడుతూ సమస్యలను పరిశీలించి తొందరగా పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వైరా బిసి బాలురు వసతి గృహాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ఉన్న బీసీ బాలురు వసతి గృహాన్ని వైరా తాహసిల్దార్ సురేష్ బాబు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వండే వంటకాలను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా వంటకు సంబంధించిన వస్తువులను ఆయన పరిశీలించి విద్యార్థులను వంట ఏ విధంగా ఉంటుంది అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి తాహసిల్దారు సురేష్ బాబు భోజనం చేశారు .ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాన్ని తనిఖీ చేయడం జరిగిందని విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా భోజనం మంచిగుందా లేదని తెలుసుకోవడం చేస్తున్నట్లు జరిగిందని ఈ నివేదికను జిల్లా కలెక్టర్ పంపుతమని తెలిపారు.

## నేడు హజ్రత్ షాహీదల్లా 198 ఉర్సు ఉత్సవాలు





టేక్మాల్ జనవరి 22 నేటి శుభోదయం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం లో జనవరి 23,శుక్రవారం నాడు సాయంత్రం హజ్రత్ షాహెదల్లా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు దర్గా పీఠాధిపతి "ఆల్ ఇండియా జమ్యతుల్ మశాయాఖ్ అధ్యక్షులు సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హస్నీ హుసేనీ ఖాద్రి గారు తెల్పారు. 3 దినాలు కొనసాగనున్న ఈ ఉర్సు ఉత్సవాలు 23 శుక్రవారం నాడు ప్రతి సంవత్సరం ఆనవాయతీగా క్రింది వాడకట్టు నుండి గంధం,సందల్, చాదర్ భక్తులు , ప్రార్థనలు చేస్తు ఊరేగింపు గా దర్గా కు వచ్చి సమర్పిస్తారు, రాత్రి సోఫీ సిద్ధాంతాల గురించి వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న వక్తలు వారి సందేశాలు ఇస్తారు రాత్రి ఖవ్వాలి కారిక్రము ఉంటుంది 24 జనవరి నాడు ఉదయం సామూహిక భోజనాలు (ఆమ్ దావత్ ) ఉంటుంది, రాత్రి శిజ్రేఖాని కారిక్రము తర్వాత ఖవ్వాలి కారిక్రము జరుగును 25వ నాడు మెహ్ఫిలే ఖుల్ తో ఉర్సు ఉత్సవాలు ముగియనున్నాయి ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యం ఏ సలీమ్ కోరారు

## నేడు టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### హాజరుకానున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని నేడు టిఆర్ఎస్ వైరా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో నిర్వహించినట్లు వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి విలేకరుల సమావేశంలో గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ వైరా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో ఉన్న టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని పార్టీ దిశా నిర్దేశాన్ని పువ్వాడ అజయ్ నిర్ణయిస్తారని తెలిపారు. ఉదయం 10:00 సమయానికి ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కేశంపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీసీపీ సిరీషా



**(నేటి శుభోదయ):** షాద్? నగర్ జోన్ డీసీపీ సిరీషా కేశంపేట పోలీస్ స్టేషన్?ను గురువారం సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో షాద్? నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్?లోని పలు విభాగాలను పరిశీలించి, రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసుల ప్రగతి, ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార విధానాలపై సమీక్ష నిర్వహించారు.డీసీపీ పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును గౌరవంగా స్వీకరించాలని, ప్రతి పిటిషన్?ను జాగ్రత్తగా పరిశీలించి చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసు డైరీలు, ఇతర రికార్డులు సక్రమంగా నిర్వహిస్తూ పారదర్శకత పాటించాలని, ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూ పోలీస్ శాఖపై విశ్వాసాన్ని పెంపొందించాలని హితవు పలికారు. స్టేషన్ పనితీరును మరింత మెరుగుపర్చేందుకు అవసరమైన పలు సూచనలు, మార్గదర్శకాలను డీసీపీ అందజేశారు.

## దర్యాప్తులో ప్రతిభ చూపిన పోలీసులకు క్యాష్ రివార్డులు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఇంటి దొంగతనం కేసు (జతీ.చీశీ.09/2026)ను గురువారం పోలీసులు అత్యంత సమర్థవంతంగా ఛేదించారు. ఈ కేసులో రూ.1,00,000 నగదు దొంగతనం జరిగినట్టు సమాచారం అందగానే కేశంపేట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి పూర్తి నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన కేశంపేట ఇన్?స్పెక్టర్ బి. నరహరి ని షాద్ నగర్ జోన్ డీసీపీ షిరిషా అభినందించారు. దర్యాప్తులో విశేష సేవలందించిన పీసీ కిరణ్ కుమార్, ఎస్?పీఓ మల్లేష్ లకు క్యాష్ రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ పాల్గొని పోలీస్ సిబ్బందిని ప్రశంసించారు. ప్రజల భద్రతకు కేశంపేట పోలీసుల పనితీరు భరోసా కల్పిస్తుందని డీసీపీ పేర్కొన్నారు.

## 24న జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్




హైదరాబాద్, జనవరి 22 :**(నేటి శుభోదయ):** బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను అరెస్ట్ చేసి తిప్పి పంపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్న ధర్మ రక్షణ సభ 'జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, భాగ్యనగర్




గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధి గోపిశెట్టి ప్రమోద్ పిలుపునిచ్చారు. గురువారం ఉత్సవ సమితి ప్రతినిధులు కె. నర్సింగ్ గౌడ్, వి.సత్యనారాయణ, మల్లికార్జున్, గణేష్లలతో కలిసి ఆయన మాట్లాడుతూ మన మౌనమే శత్రువుకు బలమని, కులాల పేరుతో విడిపోకుండా 'హిందువు'గా ఒక్కటై ఐక్యతను చాటాలని అన్నారు. అక్రమ చొరబాటుదారులకు సహకరిస్తున్న మతోన్మాద శక్తులను గుర్తించి సామాజికంగా బహిష్కరించాలని అన్నారు. 1980 నాటి సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ స్ఫూర్తిని మళ్ళీ రగిలించి మన పోరాటాన్ని చాటాల్సిన సమయం వచ్చిందని అన్నారు. 24వ తేదీన నారాయణగూడ నుంచి బాలాపూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నారాయణగూడ పోలీస్ స్టేషన్లో, హిమాయత్నగర్ తహసీల్దార్కు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

# ర్యాంగ్ వస్త్ర షాప్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆహ్వానం..



రాజేంద్ర నగర్,జనవరి22(నేటి శుభోదయ):ఈ నెల 24వ తేదీన మణికొండ అలకాపూర్ లో ర్యాంగ్ వస్త్ర షాప్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని రాజేంద్రనగర్ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్,మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి,నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బుధోలు శ్రీరాములు,నాయకులు బషీరుద్దీన్, సీతారాం దాస్,నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ నేటి శుభోదయ: నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య?ను అందించి స?మాజ అభివృద్ధికి దోహదపడాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్ర?కాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాజేంద్రనగర్ మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్, రంగారెడ్డి జిల్లా క్యాలెండర్లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గురువారం ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తపస్ బాధ్యులు ఉన్న ప్రతి పాఠశాలతో పాటు, అన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల?ని కోరారు. తపస్ రాష్ట్ర సంఘటన మంత్రి (ఆర్గనైజింగ్ సెక్రటరీ) హ?నుమంతరావు మాట్లాడుతూ.. తపస్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంత రావు, మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నూరి మహేశ్, సి.శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎ.వినోద్ కుమార్, మండల ఉపాధ్యక్షురాలు బి.నాగరాణి, కాంప్లెక్స్ కన్వీనర్లు ఎంపీ.రాజు, విజయ్ కుమార్, సభ్యులు మధుకర్, అరుణ, క్షమామణి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల అభ్యున్నతికి కృషి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నియోజక వర్గానికి 59 భవనాలు మంజూరు

రూ. 5.90 కోట్లతో ఏప్రిల్ వరకు భవనాలు పూర్తి చేయాలి

చౌదరిగుడా, ఫరూక్ నగర్, కేశంపేట, కొందుర్గు మండలాల్లో త్వరలోనే పనులు

పార్టీలకు అతీతంగా గ్రామాల్లో పనులు వెంటనే ప్రారంభించండి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 22 : షాద్ నగర్ నియోజకవర్గంలో డ్వాక్రా మహిళల అభ్యున్నతికి బాధ్యతగా కృషి చేయడమే ధ్యేయమని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం డ్వాక్రా మహిళ సహకార సంఘం నూతన భవనాలకు సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ప్రకటించారు. సమావేశంలో ఆయన పేర్కొంటూ.. షాద్ నగర్ నియోజకవర్గంలో చౌదరిగుడా, ఫరూక్ నగర్, కేశంపేట, కొందుర్గు మండలాల్లో త్వరలోనే భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని రాజకీయాలకు కచ్చితంగా గ్రామాల్లో అభివృద్ధి కొనసాగాలని ఆయన కోరారు. చౌదరిగుడా 22 భవనాలు, ఫరూక్ నగర్ 17 భవనాలు, కేశంపేట11 భవనాలు, కొందుర్గు 9 భవనాలు ఆయా మండలాల్లో ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. సంబంధిత శాఖ మంత్రి సీతక్క చొరవతో భవనాలను నియోజకవర్గానికి పెద్ద ఎత్తున మంజూరు చేయడం పట్ల ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మరో 2 కోట్ల రూపాయల విలువైన భవనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఏప్రిల్ నాటికి త్వరలోనే పనులు పూర్తిచేయాలని కోరారు. దాదాపు తాను వచ్చాక 70 డ్వాక్రా మహిళా సంఘం భవనాలను మంజూరు చేయడం జరిగిందని రూపాయలు 8 కోట్లతో ఈ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర సీఎం రేవంత్?రెడ్డి నాయకత్వంలో డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించేలా అనేక పథకాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలను పొంది స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పి అంచలంచెలుగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేన్నయ్య, అగ్గనూరు బస్వం, సర్వర్ పాషా, పురుషోత్తం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు..

## హెచ్ఎండీఏ 10 లక్షల నిధులతో డ్వాక్రా భవనానికి

భూమిపూజ చేసిన గ్రామ సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 22: షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండల తాల్లగూడ గ్రామంలో హెచ్ఎండీఏ నిధుల నుండి మంజూరైన 10 లక్షల రూపాయలతో డ్వాక్రా (మహిళా సంఘం) భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘాలకు శాశ్వత వేదిక కల్పించాలనే లక్ష్యంతో ఈ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిర్ర లక్ష్మయ్య వార్డు సభ్యులు కుడుము యాదయ్య, లావణ్య, కుడుముల ప్రవీణ్, వడ్ల హరి, కందాడ శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ చిర్రా జంగయ్య, పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు సట్లపల్లి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోకుల సత్తయ్య, లింగయ్య, యాదయ్య గౌడ్, రాఘవేందర్, సత్తయ్య, పాపయ్య, కుమార్, నరసింహ, వెంకటేష్, తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డ్వాక్రా మహిళలకు ఈ భవనం ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## లైన్ మ్యాన్ మాకొద్దు మైతాబ్ ఖాన్ గూడ గ్రామస్తుల నిరసన



నేటి శుభోదయ వికారాబాద్ 22 జనవరి : వికారాబాద్ జిల్లా నవాబ్?పేట్ మండలం మైతాబ్ ఖాన్ గూడ గ్రామంలో విద్యుత్ సమస్యలపై గ్రామస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న విద్యుత్ లైన్?మ్యాన్ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అవసరమైన సమయంలో గ్రామానికి రాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు స్వయంగా రాకుండా, తన తరపున ఇతర వ్యక్తులను పంపి అక్రమంగా నగదు వసూళ్లు చేయించేవాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా వ్యవహారం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో లైన్?మ్యాన్ మా గ్రామానికి వద్దంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రస్తుత లైన్?మ్యాన్?ను తొలగించి అతని స్థానంలో నూతన లైన్?మ్యాన్?ను నియమించాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అభివృద్ధి జోరు.. కాంగ్రెస్ హోరు

రూ. 3 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 22 : షాద్ నగర్ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలో టియుఎఫ?డిసి మరియు మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా దాదాపు మూడు కోట్ల రూపాయల పనులకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపనలు చేశారు. 1. భగీరథ కాలనీ లో సీసీ రోడ్డు 2. మల్లికార్జున కాలనీ నుండి హాజిపల్లి రోడ్డు వరకు సీసీ రోడ్డు - 300 మీటర్లు 3. జిహెచ్ఆర్ కాలనీలో ఒక సీసీ రోడ్డు 4. తిరుమల కాలనీ లో 2 సీసీ రోడ్డులు 5. వెంకటేశ్వర కాలనీ లో పార్క్ అభివృద్ధి కోసం ఒక బోర్ డ్రిల్లింగ్ చెయ్యడం కోసం శంకుస్థాపన చేశారు. 6. 27వ వార్డులో ఉర్దూ మీడియం స్కూల్ ఎదురుగా ఒక సీసీ రోడ్డు 7. 22 వ వార్డులో బాలరాజు గౌడ్ ఇంటి పక్కన ఒక డ్రైనేజ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. టియుఎఫ?డిసి మరియు మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి దాదాపు 3 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలోనే షాద్ నగర్ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తన శాశ్వతులకు కృషి చేస్తారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

## డొంకేశ్వర్,నందిపేట్ మండలాలలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 22 నేటి శుభోదయ:: గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నందిపేట్,డొంకేశ్వర్ మండలాలలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని రాకేశ్ రెడ్డి అన్నారు.డొంకేశ్వర్ మండలంలో 34 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.నందిపేట్ మండలంలో 29మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎవ్వరికీ డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని,ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడానికే ఉంది అని,ఆర్మూర్ నియోజకవర్గంలో అవినీతికి చోటు లేదు అని,ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ లు నిజమైన లబ్ధిదారులకు అందేలా చూస్తాం అన్నారు.అలాగే జి జి నడుకుడ గ్రామంలో జరుగుతున్న మల్లన్న జాతర కార్యక్రమంలో పాల్గొని దర్శనం చేసుకున్నారు.ఆలయ పునర్ నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా నిధులు ఇప్పిస్తాను అని హామీ ఇచ్చారు.గత రెండు సంవత్సరాలుగా సర్పంచులు లేక గ్రామాలు అభివృద్ధి చెందలేవు అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామాల అభివృద్ధి కోసం దాదాపు మూడుకోట్ల పైన నిధులు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ బిజెపి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి,నందిపేట్ మండల బీజేపీ అధ్యక్షుడు,నందిపేట సర్పంచ్ సిలిండర్ లింగం,డొంకేశ్వర్ ఉప సర్పంచ్ దడిగే సాయన్న,మారంపల్లి సర్పంచ్ గంగాధర్,అన్నారం సర్పంచ్ సంజీవ్,సిద్దాపూర్ సర్పంచ్ మహేశ్,ఉపసర్పంచ్ శివ,సాయి,కళ్యాద రాజశేఖర్, నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అవినీతి,అక్రమాలను ప్రశ్నించినందుకు కేటీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం సిగ్గు చేటు

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి ఉమ్మడి నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 22: కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అవినీతి,అక్రమాలను ప్రశ్నించినందుకే మొన్న హరీష్ రావు గారికి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి నోటీసులు ఇచ్చారని, పరిపాలనను గాలికి వదిలి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి కేటీఆర్ గారికి,హరీష్ రావు గారికి నోటీసులు ఇస్తూ కక్ష సాధింపు రాజకీయాలు చేస్తూన్నారని, ప్రజా వ్యతిరేకతను దృష్టి మరల్చేందుకే ఈ నోటీసుల డ్రామాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజ మెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చట్టం పట్ల,న్యాయ స్థానాల పట్ల గౌరవం ఉందని.ఎన్ని నోటీసులు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యల పట్ల పోరాటం ఆపదని నవీన్ రెడ్డి అన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కార దిశగా జ్ఞాన తెలంగాణ దిన పత్రిక:షాద్ నగర్ ఆర్డీవో సరిత

జ్ఞాన తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

షాద్ నగర్, నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 22: తెలంగాణ రాష్ట్ర చరిత్ర, సంస్కృతి ,విజ్ఞాన పరంపరను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో రూపొందించిన జ్ఞాన తెలంగాణ క్యాలెండర్?ను షాద్నగర్ ఆర్డిఓ సరిత సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష స్పందన పొందింది. ఈ సందర్భంగా ఆర్డిఓ సరిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం వెనుక ఉన్న త్యాగాలు రాష్ట్ర ఆవిర్భావ ఘట్టాలు మహనీయుల సేవలు నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అలాంటి విలువైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో జ్ఞాన తెలంగాణ క్యాలెండర్ కీలక పాత్ర పోషిస్తుందని ఆమె ప్రశంసించారు. తెలంగాణ చరిత్రను సులభంగా అవగాహన చేసుకునేలా విజ్ఞానంతో కూడిన అంశాలను సమగ్రంగా పొందుపరచడం ఈ క్యాలెండర్ ప్రత్యేకతగా నిర్వాహకులు వివరించారు. విద్యార్థులు యువత సాధారణ ప్రజలు రాష్ట్ర చరిత్రను తెలుసుకోవడానికి ఇది ఒక మార్గదర్శిగా నిలుస్తుందని ఆర్డిఓ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు విద్యావేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు జ్ఞాన తెలంగాణ పత్రిక జర్నలిస్టు సుబ్రహ్మణ్యం.సూపర్డెంట్ విజయలక్ష్మి,చరణ్,మహేష్,జగన్,హరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన పి డి ఎస్ యు నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 22 నేటి శుభోదయ: శుక్రవారం ఖమ్మంలో జరిగే పి డి ఎస్ యు రాష్ట్ర 23వ మహాసభలకు నిజామాబాద్ జిల్లా కార్యవర్గం,పి డి ఎస్ యు అర్బన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కర్క గణేష్,ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు అషూర్,వైష్ణవి,నసీర్,సహాయ కార్యదర్శులు గణేష్,వినోద్,సృజన్,జిల్లా నాయకులు రేహాన్,శ్రావణి,దీపిక, అక్షయ,హేమాంజలి,అరవింద్ లతోపాటు మొత్తం 40 మంది కార్యకర్తలు ఉన్నారు.

## సుల్తాన్ పల్లి గ్రామ స్మశాన వాటిక దారి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ దండు ఇస్తారి



రాజేంద్ర నగర్,జనవరి22(నేటి శుభోదయ):గ్రామ అభివృద్ధిలో భాగంగా సుల్తాన్ పల్లి కాచారం రోడ్డు పనులు మొదలు పెట్టాలని,మల్కారం కేబీ దొడ్డి గ్రామ వద్ద ఉన్న రోడ్ సమస్యను,గ్రామ శ్మశానవాటిక సమీపంలో రైతుల వెళ్ళే దారిలో ఉన్న డ్రైనేజ్ సమస్య గురుంచి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వివరించి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందని సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ దండు ఇస్తారి తెలిపారు.అందుకు సానుకూలంగా స్పందించి అతి త్వరలో పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.ఈసందర్భంగా ఉప సర్పంచ్ దండు శివ కుమార్,వార్డు సభ్యులు నర్సింగ్ ముదిరాజ్,నాయకులు సిద్ధయ్య,మల్లికార్జున్, జనార్దన్, తదిరులు పాల్గొన్నారు

## గంప శ్రీనివాస్ దంపతులకు ఘన సన్మానం

ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేసిన వంగపల్లి అంజయ్య స్వామి



గజ్వేల్ నియోజకవర్గం 22 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ దంపతులకు అందజేసి వారిని ఘనంగా సన్మానించిన ఆధ్యాత్మిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు

## నిజామాబాదులో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో,ఆర్టీసీ,లారీ,అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 22 నేటి శుభోదయ: గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ నేతృత్వంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్లో "రహదారి రక్షకుడు" అనే శిక్షణ కార్యక్రమం "సేవ్ లైఫ్ ఫౌండేషన్"ఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు రక్షణ గురించి ప్రతి ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని అలా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని తెలియజేసారు.ప్రతి చిన్న ప్రమాదము ఒక అనుభవము కావాలని,ఏ ప్రమాదము జరిగినా దానినీ తక్కువ అంచనా వేయవద్దని సూచించారు.ప్రమాద సంఘటన జరిగిన అనంతరము బాధితులను అంబులెన్సులో తరలించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిబంధనలు తెలిపారు.సుప్రీం కోర్టు గైడ్లైన్స్ ప్రకారము 2016 చట్టం ప్రకారము రహదారి భద్రత నిబంధనలు తూ.చా తప్పకుండా పాటించాలని, ప్రభుత్వం నుంచి అందించే ప్రోత్సాహకాలు, పారితోషకం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, దీనితోపాటు ప్రమాద బాధితులను ప్రభుత్వం వైద్యం కోసము తరలించాలని తెలియజేశారు.సిపిఆర్ ను ఏవిధంగా అమలు చేయాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి జే.ఉమామహేశ్వరరావు,ట్రాఫిక్ సిఐ పి.ప్రసాద్,ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్.వినోద్,ఎస్సై పి.సంజీవరావు,సేవ్ లైఫ్ ఫౌండేషన్ అధికారులు ఏంజెల్ భాటియా,శివమ్ సింగ్,వర్మా(ఈ డార్)ఆటో డ్రైవర్లు,ఆర్టీసీ డ్రైవర్లు,లారీ డ్రైవర్లు,అంబులెన్స్ డ్రైవర్లు,ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారూ.



# ఇది రాజకీయ కక్షసాధింపు చర్యే : ఎస్. వెంకటేష్

కేటీఆర్?పై సిట్? దర్యాప్తును ఖండించిన బీఆర్ఎస్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్



రాజేంద్రనగర్ నేటి శుభోదయ : మొన్న హరీష్ రావుకు, నేడు కేటీఆర్?కు నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్?ఎస్? వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీ రామారావు,హరీష్ రావు,ల పై సిట్? దర్యాప్తుకు పిలవడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లోని బీఆర్?ఎస్? పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను వదిలేసి,ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.?కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షకు పాల్పడుతుందని విమర్శించారు.విపక్ష నాయకులను వేధించడానికి చేస్తున్న దుర్మార్గమైన చర్య అని అన్నారు.సమయాన్ని వృథా చేయడంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకత నుంచి దృష్టిని మరల్చడానికి నాయకులపై కేసులు వేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే ఈ కేసులో ఎలాంటి సారాంశం లేదని సుప్రీం కోర్టు స్పష్టంగా తెలిపిందని పేర్కొన్నారు.అధికార పార్టీ నిరాశ , భయంలో కొట్టుమిట్టాడుతుందని అన్నారు.కేవలం రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి,బీఆర?స్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి చేస్తున్న కుట్ర అని ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో యూరియా దొరకక రైతులు అల్లాడుతున్నా, రైతు భరోసా ఊసే లేదని ధ్వజమెత్తారు.ఫోన్ ట్యాపింగ్,ఫార్ములా ఈ-రేస్ వంటి కేసుల్లో ఎలాంటి ఆధారాలు లేవని, రెండేళ్లుగా దర్యాప్తు చేసినా ఏమీ తేల్చలేకపోయారని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి సర్కారు ఆడించినట్లు పోలీస్ యంత్రాంగం ఆడటం విచారకరమని అన్నారు.ముఖ్యమంత్రి దావోస్?లో విహరిస్తుంటే, ఇక్కడ అక్రమ అరెస్టులు,విచారణలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు.?ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా వాటన్నింటినీ న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# పర్మిషన్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

సిరికొండ తహసిల్దార్ రవీందర్రావు.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ సిరికొండ జనవరి 22 నేటి శుభోదయ: సిరికొండ మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణన్ని అడ్డుపెట్టుకుని పర్మిషన్ లేకుండ ఇసుక పాయింట్లకు ట్రాక్టర్ యజమానులు వెళ్లిన,అక్రమ ఇసుక రవాణ చేసిన కఠిన చర్యలు తప్పవని సిరికొండ మండల తహాసిల్దర్ హెచ్చరించరు.మండల పరిధిలో కొంత మంది అక్రమ దళరులు పేద లబ్ధిదరుల పేర్లను దుర్వినియోగం చేస్తు,అవసరమైన ప్రభుత్వ అనుమతులు లేకుండనే ఇసుక పాయింట్ల వద్దకు వెళ్లి భారీ ఎత్తున ఇసుకను తరలిస్తున్నరని స్థానికులు ఆరోపిస్తున్నరని తహాసిల్దర్ అన్నారు.ఈ అక్రమ రవాణ వల్ల ప్రభుత్వ ఖజనకు భారీగ ఆదాయ నష్టం వాటిల్లడమే కాకుండ సహజ వనరులపై తీవ్ర ప్రభావం పడుతోందని,ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రతి లబ్ధిదారుడు ముందుగ గ్రామ కార్యదర్శికి ఇంటి నిర్మాణ అనుమతికి సంబంధించిన పత్రలను సమర్పించాలి అని అన్నారు.అనంతరం తహాసిల్దార్ కార్యాలయం నుంచి అధికారికంగ ఇసుక పర్మిషన్ పొందిన తరువాత మాత్రమే నిర్ణీత పరిమణంలో ఇసుక రవాణ చేయాల్సి ఉంటుందన్నరు.అయితే ఈ నిబంధనలన్నింటిని పూర్తిగ పక్కన పెట్టి,కొందరు అక్రమ రవాణదారులు లబ్ధిదారులకు తెలియకుండనే,వారి పేర్లను ఉపయోగించి అక్రమంగ ఇసుక తరలిస్తున్నరని సమాచారం వచ్చిందని,ఎవరైన పర్మిషన్ లేకుండ ఇసుక పాయింట్లు వద్దకు వెళ్లిన,ఇసుక తరలించిన ట్రాక్టర్లను సీజ్ చేసి,టాక్టర్ డ్రైవర్,యజమనులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తాహాసిల్దార్ రవీందర్రావు తెలిపారు.

## పార్టీలకతీతంగ కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ సిరికొండ జనవరి 22 నేటి శుభోదయ: సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామానికి చెందిన లబ్ధిదారునికి కల్యాణ లక్ష్మి చెక్కును గ్రామ సర్పంచ్ దడవె గణేష్ గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగ సర్పంచ్ మాట్లాడుతూ..గత ప్రభుత్వల్లో పార్టీ వారికి మాత్రమే ముఖ్యమంత్రి సహాయనిధి,కల్యాణ లక్ష్మి చెక్కులు త్వరగ అందించేవారని,ఇతర పార్టీలకు చెందిన వారిని నెలల తరబడి తిప్పిన సందర్భాలు ఉన్నాయని విమర్శించారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని,మన ఎమ్మెల్యే ప్రజ నాయకుడిగ పార్టీలకతీతంగ ఎవరికైన అర్హత ఉంటే వెంటనే చెక్కులు పంపిణీ చేయలని సూచించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్యాట్ల లింబద్రి,బాబు ప్రసాద్,తెలుగు దాస్,తక్కయ్యోళ్ల గంగారెడ్డి,కాంగ్రెస్ యూత్ నాయకుడు సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై అవగాహన కల్పించిన ఎస్ఐ రమేష్



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు మండలం లోని నరసింహాపురం గిరిజన ఆశ్రమ హైస్కూల్లో గురువారం ఎస్సై రమేష్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతేగాక విద్యార్థులతో మాట్లాడుతూ రోడ్డు భద్రత ఉత్సవాలు సందర్భంగా భద్రతా నియమాల గురించి వివరించారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాలు గురించి సోదాహరణంగా వివరించారు. బాల్యం నుండే విద్యార్థులు ముఖ్యంగా మత్తు పదార్థాలు జోలికి వెళ్ళవద్దని, మద్యం, పొగ తాగటం, గంజాయి సేవించడం, అమ్మడం, అమ్మేవారికి సహకరించడం లాంటి పనులకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఉద్బోధ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహాపురం గిరిజన ఆశ్రమ హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖదీర్ ను అరెస్ట్ చేసిన ఏసిబి అధికారులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాచలం సబ్ రిజిస్టర్ షేక్ ఖదీర్?ను ఏసీబీ అధికారులు గురువారం అరెస్టు చేశారు. గతంలో బూర్గంపాడు సబ్ రిజిస్టర్?గా పనిచేసిన సమయంలో ఆయనపై పలు ఆరోపణలు రావడంతో అప్పట్లో ఏసీబీ దాడులు నిర్వహించారు. అనంతరం సేకరించిన ఆధారాలతో లోతైన విచారణ చేపట్టిన అధికారులు తాజాగా ఆయనను అరెస్టు చేశారు. ఈ ఘటనతో రిజిస్ట్రేషన్ శాఖలో కలకలం రేగింది. ఖదీర్ పై అనేక రకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రధానంగా డబ్బుల విషయంలో అనేక లావాదేవీల పేరుతో పలు ఆధారాలు లభించడంతో ఏసిబి అధికారులు అరెస్ట్ చేశారు.

## ఫిబ్రవరి 15లోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయండి

**అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఉపాధి హామీ పై రివ్యూ**

**మస్టర్ ఆన్ లైన్ సమస్యను త్వరగా పరిష్కరించాలన్న ఎమ్మెల్యే**



రామగిరి, శ్రీ సత్యసాయి జిల్లా, జనవరి 22: ఫిబ్రవరి 15వ తేదిలోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తాజాగా మంజూరైన ఉపాధి హామీ పనులకు సంబంధించి ఆమె సమీక్ష నిర్వహించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, ఎంపీడీఓలు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మంజూరైన సి.సి రోడ్లు, బి.టి రోడ్ల పనులు ఎంత వరకు వచ్చాయన్నది ఆరా తీశారు. మస్టర్స్ ఆన్ లైన్ సమస్య ఉందని.. దాని వలన కొంత జాప్యం జరుగుతోందని చెప్పగా.. వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కూలీలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఫిబ్రవరి 15నాటికి కేటాయించిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. రికార్డుల్లో ఎక్కడా తప్పిదాలకు అవకాశం ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఉపాధిహామీ పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయన్నారు. ఓ వైపు కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ఇంకో వైపు అభివృద్ధి కార్యక్రమాలు కూడా ముందుకు సాగుతున్నాయన్నారు.

# నేడు వసంత పంచమి



మంథని, జనవరి-22 నేటి శుభోదయ: వసంత పంచమి హిందూ మతంలోని ప్రధాన పండగలలో ఒకటి. దీనిని మాఘ మాసంలోని ఐదవ రోజున జరుపుకుంటారు. జ్ఞాన దేవత సరస్వతి దేవి ఈ రోజున ఉద్భవించింది. ఈ శుభ సందర్భంగా సరస్వతి దేవిని ఇళ్ళు, దేవాలయాలు, అన్ని విద్యా సంస్థలలో గొప్పగా పూజిస్తారు. ఈ పండగ విద్యార్థులకు చాలా ముఖ్యమైనది. అయితే 2026లో వసంత పంచమి తేదీ గురించి గందరగోళం ఉంది. కాబట్టి దాని తేదీ, పూజా విధానం గురించి వివరంగా తెలుసుకుందాం.

### వసంత పంచమి విశిష్టత :

పంచాంగం ప్రకారం మాఘ మాసంలోని శుక్ల పక్ష పంచమి తిథి జనవరి 23న మధ్యాహ్నం 02:28 గంటలకు ప్రారంభమవుతుంది. జనవరి 24న మధ్యాహ్నం 01:46 గంటలకు ముగుస్తుంది. ఉదయ తిథి ప్రకారం ఈ సంవత్సరం వసంత పంచమి పండగ 2026 జనవరి 23న జరుపుకుంటారు.

### సరస్వతి పూజ సమయం :

సరస్వతి పూజ సమయం, శుభ యోగం పంచాంగం ప్రకారం సరస్వతి పూజకు ఉత్తమ సమయం ఉదయం 7:13 నుంచి మధ్యాహ్నం 12:33 వరకు ఉంటుంది. ఈ రోజున పూర్వ భాద్రపద నక్షత్రం కూడా ఉంటుంది. ఇది మధ్యాహ్నం 2:32 వరకు ఉంటుంది. దీని తరువాత ఉత్తర భాద్రపద నక్షత్ర యోగం ఏర్పడుతుంది. వసంత పంచమి నాడు, పరిఘ్, శివయోగ ప్రభావం అలాగే ఉంటుంది.

### వసంత పంచమి పూజా ఆచారాలు:

వసంత పంచమి నాడు శుభ్రమైన వేదికపై కొత్త శుభ్రమైన పసుపు వస్త్రాన్ని పరచండి. వేదికపై సరస్వతి దేవి ఫొటో లేదా విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి. సరస్వతీ దేవికి పసుపు రంగు వస్త్రాలను సమర్పించండి. దేవతకు పసుపు పువ్వులు, మామిడి పూత వాటితో తయారు చేసిన దండలతో అలంకరించండి. పసుపుతో పాటు గంధాన్ని సమర్పించండి. దేవత ముందు స్వచ్ఛమైన దేశీ నెయ్యితో దీపం వెలిగించి ధూపం కర్రలను కూడా వెలిగించండి. పూజలో పసుపు రంగు స్వీట్లు సమర్పించండి. అంతే కాకుండా కొన్ని పసుపు పండ్లను కూడా నైవేద్యంగా సమర్పించాలి. వసంత పంచమి కథను పఠించండి. సరస్వతీ దేవికి హారతి ఇవ్వాలి.ఆనందం, శ్రేయస్సును కోరుకుంటూ దేవత మంత్రాలను జపించాలి.

# జార్ఖండ్ లో భారీ ఎన్కౌంటర్

**16 మంది మావోయిస్టుల మృతి**

**14 మంది మృత దేహాలు, ఆయుధాలు స్వాధీనం**

**మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యులు పతి రామ్ మాంజా**

**పథకం ప్రకారమే ఎదురు కాల్పులు**

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: జార్ఖండ్ రాష్ట్రంలోని చోటా నాగపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంభాదిహ్ సమీపం లోని సారండా అడవుల్లో గురువారం భద్రతా దళాలకు, మావోయిస్టులకు ఎదురుకార్పులు జరిగాయి. ఎదురుకాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ కేంద్ర కమిటీ సభ్యులు, పతిరామ్ మాంజి అలియాస్ అనల్ దాదా తో పాటు 16 మంది మృతి చెందారు. వివరాల్లోకి వెళితే సిఆర్పిఎఫ్ డిఐజి అనురంజన్ కిస్పోట్టా, ఐ జి









సాకేత్ సింహ్ కథనం ప్రకారం జార్ఖండ్ రాష్ట్రంలోని చోటా నాగపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంబా దిహ్ సమీపంలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో, కోబ్రా 203,205,209 దళాలతో పాటు సిఆర్పిఎఫ్, జార్ఖండ్, జాగ్వాల్, జిల్లా పోలీసుల సంయుక్త బృందం సారండా అడవుల్లో బుధవారం నుండి గాలింపు చర్యలు చేపడుతూ ఉందని, గురువారం ఉదయం నుండి మావోయిస్టులు వున్న ప్రదేశానికి చేరుకోగానే పరస్పరం కాల్పులు జరిగాయని తెలిపారు. ఈ కాల్పుల్లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారని అందులో కోటి రూపాయల రివార్డు కలిగిన మోస్ట్ వాంటెడ్ కేంద్ర కమిటీ సభ్యుడు పతి రామాంజి అలియాస్ అనల్ దాదా ఉన్నట్లు తెలిపారు. మృతుల వద్ద ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 14 మావోయిస్టు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటన అనంతరం మావోయిస్టులు తప్పించుకునే అన్ని మార్గాలను నిరోధించడానికి అదనపు భద్రతా దళాలు, బ్యాకప్ బృందాలను సంఘటన స్థలానికి పంపుతున్నట్లు తెలిపారు.





### పథకం ప్రకారమే గాలింపు చర్యలు

సారండా ఆదవి మావోయిస్టులకు పట్టుగల ప్రాంతం అవడంతో రెండు నెలల క్రితమే సిఆర్పిఎఫ్, డి ఐ జి అనురంజన్ కిస్పట్ట అధ్యక్షతన మావోయిస్టుల ఏరివేతకు ఒక ప్రత్యేక సమావేశం చైలాస లో నిర్వహించిన అనంతరం జార్ఖండ్, ఒరిస్సా నుండి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను రప్పించారు.

# రైతులకు లాభాలు తెచ్చిన కూటమి ప్రభుత్వం



అమరావతి, జనవరి 22 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి మరియు పామాయిల్ పంటల ధరలు ఆశాజనకంగా, రైతులకు లాభదాయకంగా కొనసాగుతున్నాయని గౌరవ వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత సంవత్సరం మిర్చి ధరలు తీవ్రంగా పడిపోవడంతో ప్రభుత్వం వెంటనే అప్రమత్తమై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి మార్కెట్ జోక్య ధరను ప్రకటించి ధరను స్థిరీకరించిందని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా మారిపోయిందని మంత్రి స్పష్టం చేశారు. గత ఏడాది ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులు పంటల వైవిధ్యీకరణ చేపట్టడం, అలాగే కూటమి ప్రభుత్వం తీసుకున్న సమయోచిత విధాన నిర్ణయాల ఫలితంగా ఈ ఏడాది మిర్చి ధరలు నిలకడగా పెరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో ధరలు బాగుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ప్రభుత్వం మార్కెట్?లో జోక్యం చేసుకుంటుందని, అనవసరంగా మార్కెట్?ను గందరగోళానికి గురిచేసే విధానాలు కూటమి ప్రభుత్వానికి లేవని మంత్రి స్పష్టం చేశారు.

### మిర్చి సాగుపై సమగ్ర దృష్టి...నాణ్యతే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్?లో మిర్చి సాగు ముఖ్యంగా పల్నాడు, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, ఎన్టీఆర్, నంద్యాల, గుంటూరు, బాపట్ల జిల్లాలలో విస్తృతంగా సాగుతోందని మంత్రి తెలిపారు. 2024--25లో సుమారు 1.96 లక్షల హెక్టార్లలో సాగు జరగగా, 2025--26 ఖరీఫ్?లో 2.67 లక్షల ఎకరాల్లో మిర్చి నాట్లు సాగుతున్నాయని చెప్పారు. ఈ సీజన్?లో సుమారు 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధ్యమవుతుందని అంచనా వేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, నారుమడి పెంపకం, సమగ్ర సస్యరక్షణపై గ్రామస్థాయిలో నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పురుగుమందుల అవశేషాలు లేకుండా నాణ్యమైన మిర్చి ఉత్పత్తి లక్ష్యంగా ఐపీఎం, ఇఎన?మ్ విధానాలపై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. డిజిటల్ గ్రీన్, ఐటిసి సంస్థల సహకారంతో మిర్చి నాణ్యత ప్రమాణాలు పెంచుతున్నామని తెలిపారు. గత సీజన్?లో కామన్ రకాలకు క్వింటాలుకు రూ.12,500, స్పెషల్ రకాలకు రూ.13,500 ధర లభించగా, ఈ ఏడాది ప్రస్తుతం రూ.15,000 నుంచి రూ.19,500 వరకు ధరలు నమోదవుతున్నాయని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాల వల్ల కేవలం మిర్చి మాత్రమే కాకుండా అన్ని పంటలకు కూడా మెరుగైన ధరలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.

### ఆయిల్ పామ్ రాష్ట్రానికి బలమైన ఆదాయ ఆధారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండగా, హెక్టారుకు సగటున 19.81 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత సాధిస్తున్నారని చెప్పారు. రైతుల ఆదాయం పెంపుదల లక్ష్యంగా ఆయిల్ ఎక్స్?ట్రాక్షన్ రేషియో (ఓఈఆర్ )ను అనుసరించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, మెట్రిక్ టన్నుకు సగటున రూ.19,579 ధర లభించిందని, ఇది గత 10 సంవత్సరాల్లో అత్యధిక సగటు ధరగా నమోదు అయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.18,128.48 లక్షల నిధులు విడుదల చేయగా, అందులో రూ.13,425.02 లక్షలు నేరుగా రైతులకు విడుదల చేయబడినవి. ఇప్పటివరకు 24,130 హెక్టార్లలో కొత్త ఆయిల్ పామ్ విస్తరణ సాధించామని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర రైతులకు గరిష్ట లాభాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### జగన్ నెగిటివ్ స్టేట్‌మెంట్స్ తో మార్కెట్‌ను కుదిపేశాడు

ధరలు పడిపోతున్న సమయంలో రైతులకు భరోసా ఇవ్వకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరింత నెగిటివ్ స్టేట్?మెంట్స్ ఇస్తూ రైతుల జీవితాలతో ఆడుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదని తెలిసి కూడా, ధరలు పడిన ప్రతిసారి మరింత భయం కలిగించే వ్యాఖ్యలు చేస్తూ మార్కెట్?ను ఇంకా పతనమయ్యేలా చేశారని ఆరోపించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ధరలు పడుతున్న సమయంలో ఏ రాజ?కీయ నేత అయిన రైతుల వెన్నంటి ఉండాల్సి ఉండగా, జగన్మోహన్ రెడ్డి మాత్రం రాజకీయ లాభం కోసం రైతుల భవిష్యత్తుతో చెలగాటం ఆడారని మండిపడ్డారు.

### భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం ... ఫలితాలు కనిపిస్తున్నాయి

రైతులకు భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోవడం వలననే నేడు మిర్చి, పామాయిల్ ధరలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయని మంత్రి చెప్పారు. రైతులు సంతోషంగా ఉన్నారని, ఇదే కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. పామాయిల్ పంటలను మరింత ప్రోత్సహించేందుకు డ్రిప్ ఇరిగేషన్?లో పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి డ్రిప్ ఇరిగేషన్ రాయితీలను ఎగ్గొట్టి రైతులను నిరాశపరిచారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఏడాది లక్ష హెక్టార్లకు పైగా డ్రిప్ ఇరిగేషన్?ను అమలు చేస్తూ రైతులను ప్రోత్సహిస్తోందని, ఇది వ్యవసాయ రంగంలో దీర్ఘకాలిక మార్పులకు దారితీస్తుందని స్పష్టం చేశారు. రైతుల ఆదాయం పెరగడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ధరల స్థిరత్వం, సాగు ఖర్చుల తగ్గింపు, ఆధునిక పద్ధతుల అమలే తమ విధానమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు మాటలతో కాదు, చర్యలతో మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఆయన తేల్చిచెప్పారు. పూర్వోదయ పథకం ద్వారా రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్?ను ప్రోత్సహించేలా యాక్షన్? ప్లాన్? తయారు చేసినట్లు తెలిపారు. ఆయా రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. రాయలసీమను ఇప్పటికే హార్టికల్చర్ హబ్ గా ఉంది. ఇక్కడి రైతులు 65 రకాల పండ్లు, కూరగాయలు, పూల సాగు చేపడుతున్నారు. పూర్వోదయ పథకం కింద భారీగా సబ్సిడీలు, రాయితీలు పొందవచ్చు. తద్వారా రైతులకు చాలా ఖర్చులు తగ్గనున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## నేడు ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ పర్యటన

**శ్రీకాకుళం, జనవరి 22: ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ (పియూసీ) జనవరి 23వ తేదీన జిల్లాలో పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, శ్రీకాకుళం, జవహర్? లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, గురజాడ, విజయనగరం, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, శ్రీకాకుళంకు సంబంధించి జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు శ్రీకాకుళం అర్బన్ డెవలప్?మెంట్ అథారిటీ, శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్, బొబ్బిలి అర్బన్ డెవలప్?మెంట్ అథారిటీ లకు సంబంధించి రెండు సమావేశాలు శ్రీకాకుళం కలెక్టరేట్? కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.**

## కానాల చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, జనవరి 22 :- నంద్యాల మండలంలోని కానాల చెరువును జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుకు సంబంధించి ఉన్న నాలుగవ స్లూయిస్ ప్రాంతాన్ని సందర్శించి, కేసి కెనాల్ కార్యనిర్వాహక ఇంజనీర్ నుండి సంబంధిత సాంకేతిక, పరిపాలనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కానాల చెరువు కింద మొత్తం మూడు స్లూయిసులు ఉండగా, ఈ చెరువు ద్వారా సుమారు 800 ఎకరాల ఆయకట్టు సాగునీటి లబ్ధి పొందుతోందని ఈఈ ప్రతాప్ కలెక్టర్ కు వివరించారు. గతంలో అనధికారికంగా నిర్మించబడిన నాలుగవ స్లూయిస్?ను 2019 సంవత్సరంలో గౌరవ న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మూసివేయడం జరిగిందని తెలిపారు. మూసివేసిన నాలుగవ స్లూయిస్ పునరుద్ధరణకు సంబంధించి రైతుల నుండి వినతులు అందిన నేపథ్యంలో, ఈ అంశం పూర్తిగా న్యాయస్థాన పరిధిలో ఉన్నదని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ పరిశీలన నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులు, సాధ్యాసాధ్యాలపై సంబంధిత శాఖాధికారుల నుండి నివేదికలు కోరారు. న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి, చట్టపరమైన నిబంధనలను అనుసరించి తదుపరి చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# గ్రీన్ ల్యాండ్ మద్దతుకు.. యూరోపియన్ యూనియన్ దేశాలపై పన్నుల్ని ఉపసంహరించుకున్న ట్రంప్




వాషింగ్టన్? : డెన్మార్క్? ఆధీనంలోని గ్రీన్ ల్యాండ్ ని అమెరికా స్వాధీనం చేసుకోవడానికి యూరోపియన్? యూనియన్? దేశాలు వ్యతిరేకించాయి. దీంతో జనవరి 17న గ్రీన్ ల్యాండ్ స్వాధీనానికి మద్దతు ఇవ్వని ఎనిమిది దేశాలు డెన్మార్క్, నార్వే, స్వీడన్?, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్?, ఫిన్లాండ్?, బ్రిటన్?ల దిగుమతులపై 10 శాతం సుంకాల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్? ప్రకటించారు. ఈ సుంకాలు ఫిబ్రవరి ఒకటి నుంచి అమల్లోకి రానున్నాయని, బహుశా జూన్? 1 నాటికి ఈ సుంకాలు 25 శాతం మేర పెరుగుతాయని కూడా ఆయన బెదిరించారు. తాజాగా గురువారం గ్రీన్ ల్యాండ్ స్వాధీనానికి మద్దతివ్వడం వల్ల ఈ దేశాలపై ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్న పన్నుల్ని విధించడాన్ని ట్రంప్ ఉపసంహరించుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్రూత్ పోస్ట్ లో ట్రంప్? పేర్కొన్నారు. కాగా, తాజాగా నాటో సెక్రటరీ జనరల్? మార్క్? రుట్టేతో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం ట్రంప్ యూరోపియన్? యూనియన్? దేశాలపై పన్నులు వేయడాన్ని ఉపసంహరించుకున్నారు. 'ఈ చర్య అమెరికాకు, నాటో మిత్ర దేశాలు రెంటికీ ప్రయోజనకరంగా ఉంది' అని ట్రంప్? ట్రూత్ సోషల్ పోస్ట్?లో అభివర్ణించారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో నేను జరిపిన చాలా ఉత్పాదక సమావేశం ఆధారంగా.. గ్రీన్ ల్యాండ్ , ఆర్కిటిక్ ప్రాంతానికి సంబంధించి భవిష్యత్? ఒప్పందం యొక్క ఫ్రేమ్? వర్క్?ని మేము రూపొందించాము. దీనివల్ల అమెరికాకు, నాటో మిత్ర దేశాలకు గొప్ప పరిష్కారం లభించింది. ఈ అవగాహన ద్వారా యూరోపియన్? యూనియన్ దేశాలపై ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రావాల్సిన సుంకాను నేను విధించను' అని ట్రంప్? పోస్టులో పేర్కొన్నారు. అలాగే గ్రీన్ ల్యాండ్ (బంగారు గోపురం) కు సంబంధించిన విషయంపై చర్చలు జరుగుతున్నాయి. చర్చలు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని వివరాలు అందుబాటులోకి వస్తాయి. అవసరమైతే ఉపాధ్యక్షుడు జెడి వాన్స్?, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్? విట్కాఫ్?లు చర్చలకు బాధ్యత వహిస్తారు. వీటికి సంబంధించిన నివేదికల్ని వారు నాకు అందిస్తారు అని ట్రంప్? ట్రూత్? సోషల్? పోస్టులో ప్రస్తావించారు.ం

## రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసిన భారత్?



వాషింగ్టన్ : రష్యా నుండి చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్? 25శాతం టారిఫ్ లు విధించడంతో ..భారత్? రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసిందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్? బెసెంట్? పేర్కొన్నారు. బుధవారం బెసెంట్? మీడియాతో మాట్లాడారు. "ఉక్రెయిన్?తో వివాదం ప్రారంభమైన తర్వాత భారత్? రష్యా నుండి చమురును కొనుగోలు చేయడం ప్రారంభించింది. కానీ ట్రంప్? వారిపై 25శాతం సుంకం విధించారు.భారత్? రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసింది" అని పేర్కొన్నారు. సెనెటర్? లిండ్సే గ్రాహం ప్రవేశపెట్టిన బిల్లుపై మాట్లాడుతూ.. ఈ బిల్లును సెనెటర్? గ్రాహం సెనెట్? ముందు ఉంచిన ప్రతిపాదన అని, అది ఆమోదం పొందుతుందా లేదా అనేది చూడాల్సి వుందని అన్నారు. అయినప్పటికీ అధ్యక్షుడు ట్రంప్?కు ఆ అధికారం అవసరం లేదని, ఆయన ఐఇఇపిఎ కింద చేయగలరని తాము విశ్వసిస్తున్నామని అన్నారు. కానీ సెనెట్? ఆయనకు ఆ అధికారాన్ని ఇవ్వవచ్చని అన్నారు. రష్యా చమురును కొనుగోలు చేయడం ద్వారా యూరప్? దేశాలు ఉక్రెయిన్?పై యుద్ధానికి నిధులు సమకూర్చాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ యూరప్? రష్యన్? చమురును కొనుగోలు చేస్తోందని, ఇప్పుడు లేదా నాలుగేళ్ల తర్వాతైనా.. వారిపై వారు యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్నారని బెసెంట్? పేర్కొన్నారు.

## వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మాది



**హైదరాబాద్, :** కొమురం భీం జిల్లా జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ధి దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## గ్రూప్ -1 నియామకాలపై తీర్పు వాయిదా



హైదరాబాద్: గ్రూప్-1 నియామకాలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు గురువారం తీర్పు వాయిదా వేసింది. తీర్పు కాపీ సిద్ధం కాలేదని, ఫిబ్రవరి 5న వెల్లడించనున్నట్లు డివిజన్ బెంచ్ తెలిపింది. గ్రూప్-1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను సవాలు చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఎంపికైన పలువురు అభ్యర్థులు డివిజన్ బెంచ్ ను ఆశ్రయించారు. ఆ అప్పీళ్లపై హైకోర్టు గతంలోనే విచారణ పూర్తిచేసింది. దీనిపై నేడు తీర్పు వెలువరించాల్సి ఉండగా.. ఫిబ్రవరి 5కి వాయిదా పడింది.

# ట్రంప్ ఏడాది పాలన... ప్రపంచానికి పీడకల

డొనాల్డ్ రి ట్రంప్? 2.0 క్రమంగా ప్రపంచానికి మర్చిపోలేని పీడకలగా మారుతోంది. అమెరికా అధ్యక్షునిగా రెండో టర్మ్ లో ఆయన తొలి 12 నెలల పాలన అన్ని దేశాలనూ చెప్పలేనంత అనిశ్చితికి, అయోమయానికి, అంతకు మించిన అభద్రతా భావానికి గురి చేసింది. 2025 జనవరి 20న ప్రమాణస్వీకారం చేసింది మొదలు మితిమీరిన దూకుడు, మతిలేని నిర్ణయాలతో ప్రతి దేశాన్నీ ట్రంప్? హడలెత్తిస్తూ వస్తున్నారు. ఆ క్రమంలో అమెరికా గౌరవాన్ని, అగ్ర రాజ్యంగా దానికున్న పరువు ప్రతిష్టలను కూడా మంటగలుపుతున్నారు. నోటికొచ్చిన వ్యాఖ్యలు, చౌకబారు కామెంట్లకు ట్రంప్? మారుపేరుగా మారిపోయారు. ఆచితూచి మాట్లాడటం తన డిక్షనరీలోనే లేదని నిరూపిస్తున్నారు. కనీస దౌత్య మర్యాదలకు కూడా తిలోదకాలిస్తూ దేశాధినేతలనే మీడియా సాక్షిగా అవమానించి అప్రతిష్ట మూటగట్టుకున్నారు. ఇక ప్రతి దేశంపైనా ఎడాపెడా భారీ టారిఫ్?లు విధిస్తూ అంతర్జాతీయ వాణిజ్య వాతావరణాన్నే అతలాకుతలం చేసేశారు ట్రంప్?. మాట వినని దేశాలను బెదిరించేందుకు టారిఫ్?లను అస్త్రంగా ప్రయోగిస్తూ విపరీతమైన చెడ్డపేరు తెచ్చుకున్నారు. తన ఏడాది పాలన ఘనతలపై మంగళవారం మీడియాతో ట్రంప్? ఏకంగా గంటా నలభై నిమిషాల పాటు ప్రసంగించారు. 365 రోజుల్లో రోజుకొకటి చొప్పున ఏకంగా 365 విజయాలు సాధించానంటూ గొప్పలకు పోయారు. అమెరికాను ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించేయడంతో పాటు పలు అద్భుతాలు చేశానని చెప్పుకున్నారు. ఆ క్రమంలో మూడొంతులకు పైగా అర్ధసత్యాలు, అసత్యాలే చెప్పి విస్మయపరిచారు. పొరుగు దేశాలను అమెరికాలో కలిపేసుకోవాలన్న విస్తరణ కాంక్షను, గ్రీన్?లాండ్? విషయంలో యూరప్? మిత్ర దేశాలతో కూడా కయ్యానికి కాలు దువ్వడాన్నీ అడ్డంగా సమర్థించుకున్నారు. ఈ పెడ పోకడలపై మీడియా అడిగిన ప్రశ్నలకు తప్పించుకునే ధోరణిలోనే బదులిచ్చి సరిపెట్టారు. గడచిన ఏడాదికాలంలో అటు సొంత ప్రజలను, ఇటు ప్రపంచాన్ని ట్రంప్? హడలెత్తించిన తీరుపై ఫోకస్?...

### టారిఫ్ లే టారిఫ్ లు

టారిఫ్?లు. ఈ ఏడాది పొడవునా ట్రంప్?కు ఫేవరెట్ గా మారిన పదం ఇదేనంటే అతిశయోక్తి కాదు. మిత్రులు, ప్రత్యర్థులు, శత్రువులు అని తేడా లేకుండా ప్రతి దేశంపైనా ఎడాపెడా సుంకాల బాదుడుకు దిగారు ట్రంప్?. పిడుగుకూ, బియ్యానికీ ఒకే మంత్రం అన్నట్టుగా ప్రతిదానికీ టారిఫ్?లనే అస్త్రంగా ప్రయోగిస్తూ వచ్చారు. తద్వారా మొత్తంగా ప్రపంచ వాణిజ్య స్థితిగతులనే అతలాకుతలం చేసి వదిలారు. సగటున అమెరికాతో వాణిజ్యం నెరుపుతున్న ప్రతి దేశంపైనా కనీసం 10 శాతం అదనపు టారిఫ్?లు విధించారు. భారత్?పై అత్యధికంగా 50 శాతం మేరకు బాదారు. ఈ టారిఫ్?లు, పన్నులు, ఫీజుల ద్వారా 2025లో అమెరికా ఏకంగా 287 బిలియన్? డాలర్లు ఆర్జించినట్టు ఆ దేశ ట్రెజరీ విభాగం గణాంకాలే చెబుతున్నాయి. తద్వారా సగటు అమెరికన్లకు ఒరిగిన ప్రయోజనం కూడా ఏమీ లేదని యేల్? వర్సిటీ బడ్జెట్? ల్యాబ్? తేల్చింది. ట్రంప్? మతిలేని టారిఫ్?ల వల్ల పెరిగిన నిత్యావసరాల ధరల దెబ్బకు గత ఏడాది కాలంలో ఒక్కో అమెరికన్? కుటుంబంపై కనీసం 1,500 డాలర్ల మేరకు అదనపు భారం పడ్డట్టు అంచనా వేసింది!

### ఏడు దేశాలపై దాడులు!

యుద్ధాలకు తెర దించి ప్రపంచ శాంతిని సుస్థిరం చేస్తానని రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పెట్టుకున్న ఒట్టును ట్రంప్? సింపుల్?గా గట్టుమీద పెట్టేశారు. ఈ ఏడాది కాలంలో కనీసం ఏడు దేశాలపై దాడులకు తెగబడ్డారు! బాధిత దేశాల్లో ఇరాక్?తో మొదలుపెట్టి సోమాలియా, ఇరాన్, యెమన్, సిరియా, నైజీరియా, తాజాగా వెనెజువెలా దాకా ఉన్నాయి. ఈ జాబితాలో తర్వాతి పేరు గ్రీన్?లాండే అయ్యేలా కన్పిస్తోంది. ఆ దీవిని ఆక్రమించేందుకు యూరప్? దేశాలతో తగాదాలకు కూడా ట్రంప్? వెనకాడటం లేదు! 2024 జనవరి 20 నుంచి ఈ జనవరి దాకా అమెరికా తన మిత్ర దేశాలతో కలిసి కనీసం 658 వాయు, డ్రోన్? దాడులకు పాల్పడ్డట్టు ఆర్మ్ డ్ కాన్ ఫ్లిక్ట్ లొకేషన్? అండ్? ఈవెంట్? డేటా మానిటర్? పేర్కొంది!

### 6 లక్షల మంది గెంటివేత

ట్రంప్? ఏడాది పాలనలోనే అమెరికా నుంచి ఏకంగా 6.05 లక్షల మందిని గెంటేశారు! నిర్బంధం, అధికారుల బెదిరింపులు తదితరాలను తట్టుకోలేక ఏకంగా 19 లక్షల మందికి పైగా స్వచ్ఛందంగానే అమెరికాను వీడి వెళ్లిపోయారు. మొత్తమ్మీద ట్రంప్? యంత్రాంగం అడ్డగోలు నిబంధనల దెబ్బకు గత ఏడాది కాలంలో అమెరికాలో నివసిస్తున్న 16 లక్షల మంది వలసదారుల హోదాను కోల్పోయారు. అంతేగాక ఈ ఏడాది కాలంలో ట్రంప్? ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఏకంగా 66,866 మందిని ఇమిగ్రేషన్? అండ్? కస్టమ్స్? ఎన్?ఫోర్స్?మెంట్? విభాగం నిర్బంధించింది. అంటే సగటున రోజుకు 821 మంది ఊచలు లెక్కబెట్టారు! వీటికితోడు, ఏకంగా 75 దేశాలవారు అమెరికా ఇమిగ్రేషన్? వీసాలు పొందేందుకు వీల్లేకుండా ట్రంప్? నిషేధం విధించారు.

### బెదిరింపుల దౌత్యం

దౌత్య మర్యాదలకు, సాటి దేశాధినేతలకు ఇవ్వాల్సిన కనీస గౌరవాదరాలకు కనీవినీ ఎరగని రీతిలో పాతర వేశారు ట్రంప్?. ఉక్రెయిన్? అధ్యక్షుడు జెలెన్?స్కీని వైట్?హౌస్? ముఖాముఖిలో మీడియా సాక్షిగా దారుణంగా అవమానించి ప్రపంచమంతా ముక్కున వేలేసుకునేలా చేశారు. అంతటితో ఆగలేదు. పలువురు దేశాధినేతలను ఉద్దేశించి మీడియాముఖంగా బెదిరింపులకు దిగడం, వారితో తన ప్రైవేట్? సంభాషణలను బయటపెట్టడం పరిపాటిగా మార్చుకున్నారు. తద్వారా తనతో భేటీ అంటేనే వాళ్ల తీవ్ర విముఖత చూపేదాకా తెచ్చుకున్నారు.

### 228 ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు

2025 జనవరి 20న ప్ర మాణస్వీకారం చేసిన తొలి రోజే ట్రంప్? రికార్డు స్థాయి లో 26 ఎగ్జిక్యూటివ్? ఆర్డర్లు (ఈఓ) జారీ చేశా రు. అంతేకాదు, అత్యవసర పరిస్థితుల్లో ఆప ద్ధర్మంగా మాత్రమే ఈవో అస్త్రం వాడాలన్న మర్యాదను అటకెక్కించారు. తొలి టర్ములో నాలుగేళ్లలోనూ కలిపి 220 ఈఓలు ఇస్తే, రెండో టర్ములో తొలి ఏడాది కాలంలోనే ఏకంగా 228 ఈవోలు జారీ చేసి మరో రికార్డు సృష్టించారు! పైగా ఆ ఉత్తర్వులు ఫెడరల్? చట్టాలకు భిన్నంగా ఉండొద్దన్న రాజ్యాంగ నిర్దేశాన్ని కూడా తుంగలో తొక్కారు. దాంతో ట్రంప్? ఈవోలు చాలావరకు కోర్టు కేసులకు దారితీశాయి.

### పర్యావరణం గాలికి

అగ్రరాజ్యంగా అమెరికాను పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాల్లో ముందు నిలపాల్సింది పోయి, ఆ బాధ్యతలను క్రమంగా పూర్తిగా వదిలించుకుంటూ ట్రంప్? చేతులు దులుపుకుంటున్నారు. పారిస్? ఒప్పందంతో పాటు పలు కీలకమైన పర్యావరణ ఒప్పందాల నుంచి అమెరికా తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. అంతేకాదు, పర్యావరణ పరిరక్షణ దిశగా తాజా మాజీ అధ్యక్షుడు జో బైడెన్? ఇచ్చిన 30కి పైగా ఎగ్జిక్యూటివ్? ఆర్డర్లను రద్దు చేసి పారేశారు. పైగా సముద్రాల్లో ఏకంగా 25 లక్షల చదరపు కిలోమీటర్ల పరిధిలో ఆఫ్? షోర్? డ్రిల్లింగ్?కు పచ్చజెండా ఊపారు!!

### ఉద్యోగాలు హుష్ కాకి!

ప్రపంచ దేశాల మీదే కాదు, తన ను నమ్మి గద్దెనె క్కించిన అమె రికన్లపై కూడా ట్రంప్? ఏమాత్రం కనికరం చూపలేదు. కేవలం 10 నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఏకంగా 3.17 లక్షల ఉద్యోగాలను పీకిపారేశారు! అమెరికాను తిరిగి శక్తిమంతమైన దేశంగా మార్చేందుకంటూ ప్రపంచ కుబేరుడు ఎలాన్? మస్క్? సారథ్యంలో తెచ్చిన డిపార్ట్?మెంట్? ఆఫ్? గవర్నమెంట్? ఎఫిషియన్సీ (డోజ్?) వ్యయ నియంత్రణ పేరుతో ఇలా ఎడాపెడా ఉద్యోగాలను తీసేస్తూ పోయింది. డైవర్సిటీ, ఈక్విటీ, ఇంక్లూజన్? (డీఈఐ) కార్యాలయాలన్నింటకీ మూత వేసింది. అంతర్జాతీయ అభివృద్ధి విభాగాన్నే నామరూపాల్లేకుండా చేసేసింది!

# మళ్లీ గవర్నర్ల పంచాయతీ!

జవాబుదారీతనం కొరవడినచోట ఇష్టారాజ్యం నెలకొంటుంది. సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానమే చెప్పినా సమస్య ఎప్పటిలానే మిగులుతుంది. వార్తల్లో వ్యక్తులుగా ఉండా లనుకుంటారో, ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను తిప్పలు పెట్టాలనుకుంటారో... కొందరు గవర్నర్ల తీరు మాత్రం మారడం లేదు. తమిళనాడు గవర్నర్? ఆర్?ఎన్? రవి, కేరళ గవర్నర్? రాజేంద్ర అర్లేకర్? మంగళవారం కొత్త తగువులు తీసుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో చేయాల్సిన ప్రసంగాన్ని కాదని రవి వాకౌట్? చేస్తే, కేంద్రాన్ని విమర్శించే ప్రస్తావనలున్న భాగాలను అర్లేకర్? చదవకుండా వదిలిపెట్టారు. రవి వివాదాలకు కొత్తగాదు. ప్రభుత్వం పంపిన పది బిల్లుల్ని దీర్ఘకాలం సమ్మతి తెలపకుండా, అలాగని అభ్యంతరాలేమిటో చెప్పకుండా తన దగ్గరే ఉంచుకున్న ఘనుడాయన. అందులో 2020 నాటి బిల్లు కూడా ఉంది! అందుకే రవి తీరును నిరుడు సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు బట్టింది. బిల్లుపై నిర్ణీత వ్యవధిలో గవర్నర్? ఏ మాటా చెప్పని పక్షంలో దాన్ని ఆమోదించి నట్టుగా భావించాలని కూడా తీర్పునిచ్చింది. రాష్ట్రపతి పరిశీలనకు పంపదల్చుకున్న బిల్లుల్ని గరిష్ఠంగా మూడు నెలలు మించి తమవద్ద ఉంచుకోరాదని, పునఃపరిశీలన కొచ్చిన బిల్లునైతే వెంటనే లేదా గరిష్ఠంగా నెలరోజుల్లోపల సమ్మతి తెలపాలని ధర్మాసనం తెలిపింది. అటు తర్వాత రాష్ట్రపతికిచ్చిన సలహాపూర్వక అభిప్రాయంలో బిల్లును 'ఆమోదించినట్టుగానే పరిగణించాల'న్న భావన సరికాదని మరో ధర్మాసనం తెలిపింది. కానీ అందులో సైతం 'దీర్ఘకాలం బిల్లును పెండింగ్?లో ఉంచటం' సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయటమేనని స్పష్టం చేసింది. గవర్నర్ల వ్యవస్థ ఆది నుంచీ వివాదాస్పదమే. స్వర్గీయ ఎన్టీ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్? ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయంలో విపక్షాలను కూడగట్టి కేంద్రంపై రణభేరి మోగించారు. రాజకీయాలకు అతీతంగా ఆ వ్యవస్థ మనుగడ సాగించ లేకపోవటం ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపంగా పరిణమించింది. రాజ్యాంగ నిర్ణాయక సభలో గవర్నర్? వ్యవస్థకు సంబంధించిన అధికరణాలపై జరిగిన చర్చ సందర్భంగా పలువురు సభ్యులు కేంద్రం నామినేట్? చేస్తే వచ్చే గవర్నర్?కూ, రాష్ట్ర ప్రభుత్వానికీ అనవసర ఘర్షణలు ఏర్పడతాయని అభిప్రాయపడ్డారు. అయితే గవర్నర్?గా వచ్చేవారు రాజ్యాంగపరిధిలో తమంత తాము నిర్వర్తించే కర్తవ్యాలు ఏమీ ఉండబోవనీ, రాష్ట్ర కేబినెట్? సలహా మేరకే వారు పనిచేస్తారనీ రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్? డాక్టర్? బీఆర్? అంబేడ్కర్? వారికి నచ్చజెప్పారు. ఇన్ని దశాబ్దాలు గడిచాక ఇప్పుడు జరుగు తున్నదేమిటి? వాకౌట్? చేయటానికి రవి చెబుతున్న కారణాలు





సహేతుకమైనవి కాదు. సమా వేశాలను తమిళ రాష్ట్రగీతంతో మొదలుపెట్టి గవర్నర్? ప్రసంగం పూర్తయ్యాక చివరగా జాతీయగీతాలాపన ఉంటుందని ప్రభుత్వం చెప్పినా ఆయనకు రుచించలేదు. ఇతరేతర ఆరోపణలు రాజకీయ స్వభావం ఉన్నవి. వాటిని ఎటూ ప్రజాక్షేత్రంలో విపక్షాలు లేవనెత్తుతాయి. ఎన్నికల సమయంలో జనం తీర్పునిస్తారు. ఆ విషయంలో గవర్నర్?గా రవి ఆత్రపడాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం రాజ్యాంగ ధిక్కరణకు పాల్పడిందని ఆరోపించే ముందు గవర్నర్?గా తన నిర్వాకమేమిటో ఆయన సమీక్షించుకోవద్దా? బిల్లుల్ని దీర్ఘకాలం పెండింగ్?లో ఉంచటం రాజ్యాంగ ఉల్లంఘనేనని గతంలో సుప్రీంకోర్టు చెప్ప లేదా? కేరళ గవర్నర్? రాజేంద్ర తీరు సైతం అలాగే ఉంది.

రాష్ట్ర కేబినెట్? ఆమోదించిన ప్రసంగపాఠంలో తనకు నచ్చని భాగాలు వదిలేయటం ఆశ్చర్యకరం. ప్రజాస్వామ్యంలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వానిదే పైచేయి కావాలి. అది రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడి, ప్రజల భద్రతకు ముప్పుగా మారితే వేరే విషయం. అలాంటపుడు కేంద్రానికి నివేదిక పంపి చర్య తీసుకోవాలని కోరవచ్చు. కానీ తమకు నచ్చని పార్టీ ఏలుబడి ఉన్నచోట చీటికీ మాటికీ రచ్చ ఏం సబబు? ఇటువంటి కీచులాటల్లో గవర్నర్?దా... రాష్ట్ర ప్రభుత్వానిదా, ఎవరిది పైచేయి అని జనం చూడరు. మొత్తంగా వ్యవస్థ పట్లే అపనమ్మకం పెంచుకుంటారు. అందుకే హద్దులు గుర్తెరిగి ప్రవర్తించాలనీ, జవాబుదారీతనంతో వ్యవహరించాలనీ గవర్నర్లు తెలుసుకోవాలి.

# ఇదేం.. పంచాయితీ?

రెండేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత పంచాయతీలకు విడుదలైన నిధుల కోసం పంచాయితీ మొదలైంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు రెండు వందల డెబ్బయి ఏడు కోట్ల రూపాయలను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిధులు ఒకట్రెండు రోజుల్లో జీపీ ఖాతాల్లో జమ కానున్నట్టు తెలుస్తోంది. అయితే, ఈ మొత్తంపై ఇప్పుడు ఎదురవుతున్న ప్రశ్న ఒక్కటే. ఈ నిధులు ఎవరికి చెందాలి? ఓవైపు అభివృద్ధి పనులకు అప్పులు చేసిన మాజీ సర్పంచులకా? మరోవైపు పాలన ముగిసిన తర్వాత భారాన్ని మోసిన ప్రత్యేకాధిరులకా? లేదంటే ఇప్పుడు కొత్తగా కొలువుదీరిన సర్పంచులకా? ఇంకా సందిగ్ధంగానే ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి క్లారిటీ రాలేదు. కానీ, గమనించాల్సిన మౌలికమైన అంశం, అసలు రావాల్సిన నిధులెన్ని? వచ్చిన వెన్ని? ఇప్పుడున్న పరిస్థితిలో ఈ రెండింటినీ విడదీసి చూడలేం. ఎందుకంటే, ఇక్కడ ఎవరి కోణం నుంచి చూసినా అందరిదీ న్యాయమైన అభ్యర్థనే. కానీ, ప్రభుత్వాల తీరే అన్యాయంగా ఉంది. రాష్ట్ర సర్కార్? అరకొర నిధుల్ని విడుదల చేసి వివాదానికి కారణమవుతున్నది. అలాగే చేసిన పనులకు కూడా నిధులివ్వకుండా గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసింది. సకాలంలో ఎన్నికలు నిర్వహించలేదనే సాకుతో కేంద్రం ఏకంగా నిధులే నిలిపివేసింది.

## 'తిలా పాపం.. తలా పిడికెడు' అన్నట్టు ఇందులో అందరి పాత్ర దాగున్నది.

పంచాయతీలంటేనే గ్రామీణ ప్రాంతాల తొలిస్థాయి ప్రజాపాలన వ్యవస్థకు ప్రతిబింబాలు. ప్రతి గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్?, రోడ్లు, వీధిదీపాలు వంటి కనీస అవసరాలు ఉంటాయి. వీటిని పరిష్కరించాలంటే వేల కోట్ల రూపాయల స్థిర నిధులవసరం. కానీ, ప్రభుత్వాలు విసిరేసిన ఎంగిలి మెతుకుల్లాగా నిధులను విదులుస్తున్నాయి. వాస్తవంగా గ్రామపంచాయతీలు నడుస్తున్నది ప్రభుత్వాల నిధులతో కాదు. ప్రజల పన్నుల మీద, సర్పంచుల అప్పుల మీద, కార్మికుల శ్రమ మీద మాత్రమే. గత ప్రభుత్వం హయాంలో అప్పటి సర్పంచులు అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి పనులు చేశారు. పల్లెప్రగతిలో భాగంగా గ్రామాల్లో శ్మశానవాటికలు, విలేజ్? పార్కులు, రైతు వేదికలు, సెగ్రిగేషన్? షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. సుమారు రూ.ఐదు వందల కోట్ల దాకా ఆ బకాయిలే పెండింగ్?లో ఉన్నాయి. అప్పులు తెచ్చిన వారికేమో వడ్డీలు పెరిగి తడిసి మోపెడయ్యాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురై పలువురు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడినట్టు వార్తలొచ్చాయి. పరిస్థితులు కొంతమందిని పట్టణాల్లో వాచ్?మెన్?లుగా, కూలీలుగా మారాల్సిన దుస్థితికి చేర్చాయి. చేసిన పనులకు బిల్లులు పెండింగ్?లో పెట్టడం గత సర్కార్? తప్పిదం. తమకెందుకు ఈ భారమని కాలయాపన చేయడం ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం! చివరిసారి రెండేండ్ల కిందట ఆర్థిక సంఘం నిధులొచ్చాయి.




తర్వాత మల్టీపర్పస్? వర్కర్లకు జీతాల కోసం తప్ప అభివృద్ధి పనులకు ఎలాంటి నిధులు రాలేదు. ఇప్పుడు కొత్తగా విడుదల చేసిన నిధులు కూడా గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించినవే. అందుకే తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే ఈ నిధులు వెచ్చించే హక్కుందని పాత సర్పంచుల వాదన. పల్లెల్లో పంచాయతీల గడువు ముగిసిన వెంటనే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లలేదు. సర్పంచుల స్థానంలో ప్రత్యేకాధికారుల నియమించింది. మొన్న ఎన్నికలు పూర్తయ్యేవరకు కూడా జీపీల్లో కార్యదర్శులే తమ జేబుల్లోంచి డబ్బులు పెట్టారు. అప్పులు తెచ్చి మరీ పారిశుధ్య పనులు నిర్వహించారు. డీజిల్?కు, ట్రాక్టర్? ఈఎంఐలు పెద్ద మొత్తంలో కట్టారు.వారి జీతాలను సైతం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించారు. ఈ నిధులు తమకే చెందాలనేది వారి అభిప్రాయం. ఇదిలా ఉంటే, తాము గెలవడానికి అనేక హామీలు ఇచ్చామని, గ్రామాల్లో కొత్తరోడ్లు, డ్రెయినేజీలు, అభివృద్ధి పనులకు ఈ నిధుల్ని ఖర్చుచేయాలని కొత్త సర్పంచుల ఆశ. మూలాల్ని పరిశీలిస్తే ఈ సమస్య సర్పంచులు, మాజీ సర్పంచులు, కార్యదర్శులదే కాదు, ప్రజలందరిదీ. ఇక్కడ నిధులు ఎవరివని చర్చించడం కన్నా గ్రామాలకు రావాల్సిన నిధులు సకాలంలో ఎందుకు రావడం లేదు.చేసిన పనులకు బిల్లులు ఎందుకు చెల్లించడం లేదు. పంచాయతీలు అప్పుల పుట్టలుగా మారడానికి కారణమెవరు? పల్లెసీమలే దేశానికి పట్టుకొమ్మలని ఉపన్యాసాలిచ్చే పాలకులు, వాటిని విస్మరించిన ఫలితాలివి. ఇకపోతే, పదిహేనవ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం నిలిపివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. విడుదల చేస్తామన్న ప్రకటనలు ఊరిస్తున్నప్పటికీ, వీటిని ఇప్పటికే విడుదల చేసుంటే ఈ గొడవే ఉండేది కాదు. అందుకే, పంచాయతీలు పాలకుల దయతో నడిచే సంస్థలను కుంటే పొరపాటు. అవి ప్రజాస్వామ్యానికి పునాదులు. నిధులు లేకుండా, అధికారాలు లేకుండా, ఎన్నికలు లేకుండా పంచాయతీలను నడపమంటే గ్రామ స్వయంపాలనను ఖాళీ కాగితంగా మార్చడమే.

